ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 257 పేజీలు: 10+4 వెల: 6.50


బీహార్‌లో మళ్లీ గెలుస్తాం: అమిత్ షా 5లో

అమెరికాలో మిన్నంటిన దీపావళి వేడుకలు



సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలిచిన విద్యార్థులతో సీఎం చంద్రబాబు

## భవిష్యత్తుకు బాటలు

# సంస్కరణలే

**'సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్' పోటీల విజేతలకు బహుమతులు అందించిన సీఎం చంద్రబాబు**

**విజయవాడ అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీసంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా?అని వారిని సీఎం అడిగారు. నిత్యావ >>2



మీడియాతో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్

## వనం వీడి జనంలోకి..

### మావోయిస్టు అగ్రనేత ఆశన్న సహా

# 218 మంది లొంగుబాటు



శుక్రవారం లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత ఆశన్న

**లొంగిపోయినవారికి మూడేళ్లపాటు ఆర్థిక సాయం: ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్**

**జనజీవనంలోకి వచ్చిన వారికి సహకరిస్తాం: హోంమంత్రి విజయ్‌శర్మ**



శుక్రవారం జగ్దల్‌పూర్‌లో ఆయుధాలు వదిలి లొంగిపోయిన మావోయిస్టులు

**ఆయుధాలు వీడినా ఉద్యమ పంథా మారదు**

**లొంగిపోయే వారు నాకు ఫోన్ చేస్తే సహకరిస్తా: ఆశన్న**

**చర్ల, అక్టోబరు17, ప్రభాతవార్త:** వనం వీడి జనంలోకి వచ్చిన మావో యిస్టు అగ్రనేత తక్కెళ్లపల్లి వాసుదేవరావు (ఆశన్న) రూపేస్ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్, రనిత, బాస్కర్, మీనా ప్రసాద్‌తో సహ వివిధ కేడర్లకు చెందిన 218 మావోయిస్టులు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి అరుణ్ సావో, హోం మంత్రి విజయ్ శర్మ, డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయారు. బీజాపూర్ కాంకేర్‌లో ఆయుధాలతో లొంగిపోయిన వారందరినీమూడు ప్రత్యేక బస్సుల్లో జగ్దల్‌పూర్ తరలించారు. ఆశన్నకు ప్రత్యేక వాహనం సమకూర్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో >>2

# గనులపై రూ.3320కోట్ల ఆదాయార్జన లక్ష్యం

**వడ్డెర్లకు మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయండి: సీఎం చంద్రబాబు**

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో లభ్యమవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని గనులశాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని తేల్చిచెప్పారు. వడ్డెర్లకు 15 శాతం మేర మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయాలని సూచించారు. సచివాలయంలో గనులశాఖ, ఉచిత ఇసుక విధానంపై ఆ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 202526 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనులశాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని అధికారులు తెలపగా రాష్ట్రంలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని చంద్రబాబు సూచించారు.ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని రూ.50,000కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారుచేసి విలువ జోడిస్తే రూ.20 నుంచి రూ.30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించేఅవకాశం ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న 6500దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయా లని సీఎం ఆదేశించారు. గనులకు ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలని తేల్చిచెప్పారు.



హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేష్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ రమేష్ ప్రమాణం

**విజయవాడ,అక్టోబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు,హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాస్, అదనపు >>2

## రాష్ట్రంలో 1.58 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు మెరుగైన వైద్యసేవలు చేరువ చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎం-జేఏవై), ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్య భీమా పథకాలకు అర్హత పొందిన కుటుంబాలు ఆంధ్రప్రదేశ్‌లో 1.58 కోట్లు ఉన్నాయని జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) వెల్లడించింది. రాష్ట్రంలో ఏబీపీఎం-జెఏవై కింద 78,65,341 కుటుంబాలు ఉంటే, ఎన్టీఆర్ వైద్యసేవకింద 90,30,658 కుటుంబాలు ఉన్నట్లు పేర్కొంది. భోపాల్‌లో నిర్వహించిన పీఎం-జేఏవై,ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం)జాతీయ సమీక్షలో 2024-25వార్షిక నివేదికను గురువారం విడుదల చేశారు. ఈకీలక పథకాల ద్వారా దేశంలో ఆరోగ్యరంగం బలోపేతానికి >>2

# శనగ రైతును ఆదుకుంటాం

**వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**



**విజయవాడఅక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా శనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు అభ్యున్నతే మా లక్ష్యం. ప్రతి రైతు అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే జిల్లాల వారీగా అంచనా వేస్తోందని, ప్రతి రైతు అవసరాలకు సరిపడే విత్తనాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు కష్టపడి పండించే ప్రతి గింజ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమవుతుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. రైతు కోసం కొత్త ఆలోచనలు, సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం లాభదాయకంగా మారాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చారు. రైతు ఆదాయాన్ని పెంచే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి పేర్కొన్నారు.

# చేయి దాటిన పసిడి



**రూ. 1.35 లక్షలు పైనే**

**కిలో వెండి రూ. 2.03 లక్షలు**

## బులియన్ మార్కెట్‌పై ధన్‌తేరాస్ ఎఫెక్ట్

**ముంబయి, అక్టోబరు17:** దేశవ్యాప్తంగా బంగారం ధరల్లో ఎక్కడా తగ్గుముఖం కనిపించడంలేదు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 కేరట్ల బంగారం 1.35 లక్షలు దాటింది. శుక్రవారం పదిగ్రాముల మేలిమి బంగారంధర రూ.1,35,250కిచేరింది. 22 కార్యట్ల ఆభరణాల బంగారం పదిగ్రాములు 1,21,725కి పెరిగింది. కిలో వెండి రూ.1.81 లక్షలకు పెరిగింది.అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి యుఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, ఇండో అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం, భౌగోళిక ఉద్రిక్తతలు, వంటివాటికితోడు ధంతేరస్, పెళ్లిళ్ల సీజన్ >>2

## కౌలు రైతులకూ విశిష్ట గుర్తింపు

**భూములున్న రైతులతో సమానంగా ప్రయోజనాలు**

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కౌలురైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీని ద్వారా భూములున్న రైతులతో పాటే వీరు కూడా వివిధ రాయితీ పథకాలు,ప్రయోజనాలు పొందే వీలుంటుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం భూములున్న రైతులకే విశిష్టగుర్తింపు సంఖ్య ఇస్తోంది. వెబ్ లాండ్ ఆధారంగా రైతులభూముల వివరాలను అనుసంధానం చేస్తోంది. ముఖ్య మంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా వ్యవసాయశాఖ కౌలురైతుల గుర్తింపు సంఖ్య జారీపై దృష్టిపెట్టింది. ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించి విధి విధా >>2

## ఉప్పాడ మత్స్యకారుల కోసం



# 100 రోజుల ప్రణాళిక

**వారి జీవితాల్లో మార్పుతెస్తాం**

**చేపలవేట సామర్థ్యం పెంచుతాం:డి సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తలతో చర్చించారు. క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్ష నిర్వహించారు. మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు. కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని తెలిపారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఆయన సూచనలను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు. **100 రోజుల సమయం ఇవ్వాలి:** ఇటీవల ఉప్పాడలో పర్యటించిన పవన్ కల్యాణ్ ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్‌ను కచ్చితంగా నిర్మిస్తామని హామీఇచ్చారు. ఇందుకు కేంద్రం >>2

# ఎక్కడిది గొంగళి అక్కడే!

**విజయనగరం జిల్లాలో కార్యాచరణ అంతంతమాత్రమే!**

**గుణపాఠాలు నేర్చుకోని టిడిపి నేతలు!**

**తేలని పార్టీ అధ్యక్షుని ఎంపిక**

**విజయనగరం,అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పూర్వాశ్రమంలో ఎదురైన అనుభవాల నుంచి తెలుగుదేశం పార్టీ గుణపాఠాలు నేర్చుకోవడం లేదనిస్తుంది. పావలా పనికి ముప్పావలా ప్రచారం చేసుకుంటూ కాలక్షేపం చేస్తోంది గానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితికి అనుగుణంగా అడుగులు వేయలేకపోతోంది. ఇందుకు ఇప్పటికే అనేకానేక సంఘటనలు ఆవిష్కృతమయ్యాయి. 'ప్రజలే దేవుళ్ళు-కార్యకర్తలే పునాది' అనే నినాదం కేవలం సినిమా డైలాగ్ లాగానే మిగిలిపోయింది తప్పించి వాస్తవానికి ఎంతో దూరంగా ఉందనేది నిర్వివాదాంశం. ప్రస్తుత సో కాల్డ్ ఎమ్మెల్యేలు, మంత్రుల్లో చాలామంది 'తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతి' అనే టైపులో ఇటు పిలిస్తే అటు, అటుపిలిస్తే ఇటు చూస్తూ ప్రజలు, క్యాడర్‌తో డిస్టెన్స్ మెయింటెన్ చేస్తున్నారనేది కూడా నిత్యానుభవమే. తమ పరిస్థితి ఇలా తయారైందేంటి చెప్మా అని కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు నిర్వేదంతో బాధ పడుతూ ఓ పనీ లేక, ఓ పదవీ లేక, చేతికి చిల్లి గవ్వ కూడా వచ్చే అవకాశం రాక "ఎవడి గోల వాడిదే" అనే చందంగా ఉన్న ప్రస్తుత నేపథ్యంలో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ' డామిట్ మళ్ళీ కథ అడ్డం తిరిగింది' అని నసుక్కుంటూ అంత్మరథనానికి గురవుతున్నారు.

**పార్టీ ఆఫీసు ఊసే లేదు:** జిల్లా పార్టీ ఆఫీసు మార్చేస్తున్నామంటూ ఆ మధ్య పార్టీ నాయకులు నానా యాగీ చేశారు. పెళ్ళి ఊరేగింపుకెళ్ళినట్టు పదుల సంఖ్యలో నాయకులు దజనుకి పైగా కార్లు, బళ్ళేసుకుని ఊరి చివర జాగాలో ఫొటోలకి ఫోజులిచ్చి 'అదిగో పులి అంటే..ఇదిగో తోక' అనే చందంగా అంతా అయిపోయింది. ఇక రేపో మాపో కొబ్బరికాయ కొట్టేసి సాధ్యమైనంత త్వరలోనే బిల్డింగ్ కూడా లేపేస్తామని ఊదరగొట్టారు. కానీ వాస్తవానికి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారమూ ఉంది.అర్ధ బలం, అంగ బలం కూడా ఉంది. పైగా ఎమ్మెల్యేలు, సచివులు కూడా స్వంత >>2



## 51లక్షల మె.ట ధాన్యం కొనుగోలు లక్ష్యం

**మంత్రి నాదెండ్ల**

**విజయవాడ, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం >>2



శుక్రవారం గనులు శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

# చేయి దాటిన పసిడి

>> వంటివి పసిడికి మరింతగా ధరలు పెంచాయి. వచ్చే ఏడాదినాటికి పదిగ్రాముల బంగారంధరలు రూ.1.50 లక్షలవరకూ ఉంటుందని బులియన్‌నిపుణులు అంచనాలువేస్తున్నారు. రానున్న కాలంలో 30శాతంవరకూ పెరిగే ప్రమాదం లేకపోలేదు. సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనుగోళ్లు, అమెరికా ఫెడ్‌రిజర్వు రేట్‌కట్స్ అంచనాలు వంటివి బంగారం ధరలను అమాంతం పెంచేసాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్ పదిగ్రాములకు లక్ష దాటేసింది.
ఔన్స్ బంగారం అంతర్జాతీయ మార్కెట్‌లో 4180గా ఉంది. 2025లో సెంట్రల్ బ్యాంకులు సుమారు 1000కిపైగా టన్నులు బంగారంకొంటాయన్న అంచనాల నేపథ్యంలోబంగారం ధరలు మరింత పెరిగాయి. ఇటిఎఫ్‌ల్లో కూడా గోల్డ్ ఇటిఎఫ్‌లు రికార్డుస్థాయిలో ఉండటం ఇన్వెస్టర్ల ఆసక్తిని చూపిస్తోంది. గత ఏడాది లక్షలోపే ఉన్న పదిగ్రాముల బంగారం ఈఏడాది తొలినాళ్లనుంచి గణనీయంగాపెరుగుతూ వచ్చింది. 50శాతం వరకూ ధరలు పెరిగినట్లు బులియన్ నిపుణులుసైతం హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా వెండిధరలు కూడా హైదరాబాద్‌లో గణనీయంగాపెరిగాయి. కిలో వెండి మూడువేల రూపాయలు పెరిగి 2.03లక్షలకు చేరినట్లు అంచనా.

## ఇన్ఫోసిస్‌లో ఉన్నంతమాత్రాన సర్వజ్ఞులా..

### ఇన్ఫోమూర్తి వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య గరంగరం

**బెంగళూరు, అక్టోబరు 17:** కర్ణాటకలో జరుగుతున్న సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి, రచయిత్రి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి సిద్ధారామయ్య శుక్రవారంనాడు ఘాటుగా స్పందించారు. తాము చేపట్టినది వెనుకబడిన తరగతుల సర్వే కాదని, జనగణన అని చెప్పారు. అది వాళ్లకే వదిలిపెట్టాను. ఇది వెనుకబడిన తరగుతల సర్వే కాదు. వాళ్లకి అర్థం కాకపోతే నేను ఏం చేయగలను ఇన్ఫోసిస్‌లో ఉన్నంత మాత్రం వాళ్లు సర్వజ్ఞులా. ఇదెంత మాత్రం వెనుకబడి తరగతుల సర్వే కాదని 20 సార్లు చెప్పాం. ఇది మొత్తం జనాభాను లెక్కించే సర్వే అని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక వెనుకబడి తరగతుల కమిషన్ చేపట్టిన సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వేలో పాల్గొన రాదని నారాయణ మూర్తి దంపతులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్యూమరేషన్ కోసం ఆ దంపతుల ఇంటికి వెళ్లినప్పుడు తమకు సర్వే అక్కర్లేదని చెప్పినట్లు అధికారులు తెలిపారు. తాము వెనుకబడిన తరగతులకు చెందిన వారముకాదని, ఆ సామాజిక వర్గం కోసం నిర్వహిస్తున్న సర్వే కావడంతో తాను ఇందులో పాలుపంచుకోవడం లేదని నారాయణ మూర్తి దంపతులు తెలిపారు. తమ విషయంలో సర్వేకు ఎలాంటి ఔచిత్యం లేదని ప్రకటిస్తూ సర్వే ఫారంపై సుధామూర్తి సంతకం చేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్టు పేర్కొంటూ మూర్తి దంపతులు డిక్లరేషన్ కూడాఇ న్ఫోసిస్ నారాయణ మూర్తి దంపతులు సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని తీసుకున్న నిర్ణయంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ, సర్వేలో పాల్గొనమని తాము ఎవరినీ బలవవంత పెట్టడం లేదని, ఐచ్ఛికంగా సర్వేలో పాల్గొనవచ్చని చెప్పారు. ఇన్ఫోసిస్ మాజీ సీఈవో మోహన్‌దాస్ పాయ్ సైతం కులసమీకరణపై విమర్శలు గుప్పించారు. ఉద్యోగులకు లభిస్తున్న పెద్ద పేమెంట్లు, ప్రయోజనాలతో పోల్చుకుంటే ఇది చాలా చిన్నది. కర్ణాటకలో మంత్రలకు మంచి ఉద్యోగాలు, టక్నాలజీ, అభివృద్ధి కంటే కులం, కుల సర్వేలు, బుజ్జగింపులపైనే ఎక్కువ ఆసక్తి ఉందని అన్నారు. కర్ణాటక హైకోర్టు కూడా ఇటీవల తమ ఉత్తర్వుల్లో సోషియోఎకానమిక్, ఎడ్యుకేషన్ సర్వే తప్పనిసరి కాదని బహిరంగంగాప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివరాలపై సర్వేయర్లు పట్టుబట్ట రాదని, సేకరించిన సమాచారం మొత్తం బీసీ కమిషన్‌కు మినహా పూర్తి కాన్ఫిడెన్సియల్‌గా ఉంచాలని ఆదేశాలిచ్చింది. వెనుకబడిన తరగతుల వారికి ప్రయోజనాలు చేకూర్చేందుకు ఉద్దేశించిన సర్వేలోని సమాచారం పౌరుల హక్కులను ఉల్లంఘించేలా ఉండరాదని పేర్కొంది.

## అమెరికాతో రక్షణ ఒప్పందానికి సిద్ధమవుతున్న సౌదీ అరేబియా!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** పాకిస్థాన్–సౌదీ అరేబియాల మధ్య ఇటీవల వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌదీ అరేబియా అగ్రరాజ్యం అమెరికాతో రక్షణ ఒప్పందం చేసుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ మరికొన్ని రోజుల్లో వైట్‌హౌస్ సందర్శనకు వస్తున్నారు. ఆ సమయంలో ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. సౌదీ ప్రిన్స్ వచ్చినప్పుడు ఓ ఒప్పందంపై సంతకాల గురించి చర్చలు జరిగాయని, కానీ వాటి వివరాలు అస్పష్టంగా ఉన్నాయని ట్రంప్ పరిపాలనలోని సీనియర్ అధికారి తెలిపారు. హమాస్ నాయకులే లక్ష్యంగా ఖతార్‌పై ఇటీవల ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీని తర్వాత యుఎస్–ఖతార్‌ల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఖతార్‌పై ఏ సాయుధ దాడి జరిగినా అది అమెరికాకు ముప్పుగా పరిగణించే ఒప్పందం అది. అలాంటిదాన్నే ఇప్పుడు సౌదీతోనూ చేసుకునేందుకు అగ్రరాజ్యం సిద్ధమైనట్లు సమాచారం. ఇక, సౌదీతో చేసుకొనే ఈ రక్షణ సహకారం తమ ప్రాంతీయ వ్యూహానికి బలమైన పునాది అని అమెరికా విదేశాంగ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ రక్షణ ఒప్పందం కథనంపై అటు వైట్‌హౌస్ గాని.. ఇటు సౌదీ ప్రభుత్వం గానీ ఇప్పటివరకు ఏ ప్రకటనా చేయలేదు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌ల మధ్య ఇటీవల కీలక ఒప్పందం జరిగింది. రెండు దేశాల్లో దేనిపైనైనా జరిగిన దాడిగా భావిస్తామని, అప్పుడు ఇరువురూ ప్రత్యర్థితో పోరాడాలన్నది ఆ ఒప్పందం సారాంశం.



శ్రీలంక ప్రధాని అమరసూర్య శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

## 1.58 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

>> చేపట్టిన చర్యలు,క్లెయింల నిర్వహణ,లబ్ధిదారుల కవరేజీ,డైనమిక్ ఎంపానల్‌మెంట్,పోర్టబులిటీలో ప్రగతిని ఈ నివేదికలో వివరించారు. దేశవ్యాప్తంగా ఏడీపీఎం–జేఎవై పథకాన్ని రాష్ట్రాలు తమ సౌలభ్యం మేరకు అమలు చేసుకునే స్వేచ్చను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ పథకం అమల్లో రాష్ట్రాల సన్నద్ధత,సామర్థ్యం,దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఇన్సూరెన్స్,హైబ్రిడ్ మోడళ్ళలో ఎంచుకునే అవకాశం ఇచ్చింది. 2025 మార్చి 1 నాటికి 25 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ పద్దతులు అమలవుతుంటే అత్యధిక రాష్ట్రాలు ఎంచుకున్న ట్రస్ట్ మెడల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో పథకం అమ లవుతోందని నివేదికలో వివరించారు. ఏపీలో ఏబీపీఎం–జేఎవై లబ్ధిదారుల్లో 55 శాతం పురుషులు,45 శాతం మహిళలు ఉన్నట్లు పేర్కొందిద. రాష్ట్రంలో ప్రభుత్వం ఆస్పత్రుల్లో లక్ష జనాభాకు 2018–19లో 99 పడకలు అందుబాటులో ఉంటే...2024–25కి 433 పడకలకు పెరిగినట్లు నివేదిక పేర్కొంది. బీ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమల్లో ఏపీ ముందంజలో ఉన్నట్లు ఎన్‌హెచ్ఏ నివేదిక పేర్కొంది. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ కింద ఆరోగ్య వృత్తి నిపుణులు,ఆరోగ్య సదుపాయాలు డిజిటల్ నమోదుల్లో 92 శాతం ప్రగతి సాధించిందని వెల్లడించింది.

### 100 రోజుల ప్రణాళిక

>> సానుకూలంగా ఉందన్న పవన్ నిధుల విషయమై చర్చిస్తున్నట్లు తెలిపారు. సముద్రంలో మత్స్య సంపదకు విఘాతం కలిగిస్తున్న పరిశ్రమల వ్యర్థాలు, కాలుష్య నివారణకు ఓ ప్రణాళికతో వస్తానన్న ఆయన అందుకు తనకు 100రోజుల సమయం ఇవ్వాలని కోరారు. అదే సమయంలో పారిశ్రామి కవేత్తలపైకి ఎగదోసే రాజకీయ నేతల వలలో పడొద్దని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# భవిష్యత్తుకు బాటలు సంస్కరణలే

>> సరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడమని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పని చేస్తోందని వెల్లడించారు. 16 నెలల్లో రూ.1 లక్ష కోట్లకు మించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఖిదీపం 2.0ఖి పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని వెల్లడించారు. అలానే పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి ఖితల్లికి వందనంఖి కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తిఖి పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, అలానే రైతులకు ఖిఅన్నదాత సుఖీభవఖి పథకం కింద మొదటి విడతగా రూ.7,000 జమ చేసామని గుర్తు చేశారు. మత్స్యకారుల సేవలోఖి పథకం కింద రూ.246 కోట్లు, ఖిఆటో డ్రైవర్ సేవలోఖి కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే పీ4 జీరో పావర్టీ కార్యక్రమమని తెలిపారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదామని పిలుపునిస్తూ పీ4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా

# 51లక్షల మె.ట ధాన్యం కొనుగోలు లక్ష్యం

>> హోటల్ తాజ్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ తన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజున తన తండ్రి చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పదిమందికి ఉపాధి కల్పించాలని, గౌరవం కోసం రైస్ మిల్లులు ఏర్పాటు చేసి, పనిచేస్తున్న రైస్ మిల్లర్ల లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న అందర్నీ కలుపుకొని పనిచేస్తున్నారన్నారు.
గత ప్రభుత్వం చేసిన 1674 కోట్ల రూపాయల బకాయిలను తీర్చడంలోనూ, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మిల్లర్లకు చెల్లించవలసిన 763 కోట్ల రూపాయలు చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తుంది అన్నారు. గత ఏడాది 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది 202526 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 51లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంక్ గ్యారంటీలు 1:2 ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకుగాను 35 బ్యాంకు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. కొన్ని జిల్లాలలో రైస్ మిల్లుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రియల్ టైం గవర్నెన్స్ చేసి చూపిస్తామన్నారు. **సంస్కరణలలో భాగంగా వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్:** హాయ్ అని పంపగానే కొనుగోలు ప్రక్రియ ప్రారంభం. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు గుర్తు చేశారు. పేపర్ లెస్ ఆర్గనైజేషన్ మొదలగు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. మార్పు కోసం కలిసి పని చేద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. పిడిఎస్ బియ్యం స్మగ్లింగ్ అరికట్టడంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వం తోడుగా నిలవాలి. రైతు కోసం కలిసి పనిచేద్దాం, వ్యవస్థను గౌరవిద్దాం అన్నారు.
గత సంవత్సరం అనుభవంతో, తేమ శాతం కొలిచే యంత్రాలు, రవాణా సదుపాయాలు, క్వాలిటీ గన్నీ బ్యాగులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని, పని చేసే విధానం పారదర్శకంగా ఉండాలన్నారు. గత సంవత్సరం ధాన్యం కొనుగోలు అనుభవంతో అవసరమైనన్ని క్వాలిటీ కలిగిన గన్ని బ్యాగులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడ సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా తేమ శాతం నిర్ధారించే మిషన్ల విషయంలో మరియు ట్రాన్స్‌పోర్ట్ విషయములు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈనెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 3013 రైతు సేవా కేంద్రాలు, 2061 పీపీసీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు,మొత్తం 10,700 సిబ్బందితో ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ ప్రతినిధులకు ముందుగానే మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ వివరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండీ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈరోజు జాయిన్ అయినా నేను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. 2024–2025 సంవత్సరం ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ . గోవిందరావు,జి ఎం విజయ్ కుమార్ యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూరి ప్రకాష్ రావు, కోశాధికారి రంగయ్య నాయుడు, మరియు 26 జిల్లాల రైస్ మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 218 మంది లొంగుబాటు

>> మొదట లొంగిపోయిన మావోయిస్టులకు రాజ్యాంగ ప్రతిని గులాబి పువ్వును అందజేసారు. రాయ్‌పూర్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో జగదల్‌పూర్‌కి వచ్చిన ముఖ్యమంత్రి సాయి సభా ప్రాంగనానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా అక్కడ పండుగ వాతావరణం కన్పించింది. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను అప్పగించారు. అనంతరం జరిగిన సభలో సి.ఎం సాయి మాట్లడారు. లొంగిపోయిన నక్సల్స్‌కు ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థికసాయం అందిస్తుందని వీరందరూ పునరావాస పాలసీకి సంబంధించి పూర్తి ప్రయోజనాలు పొందుతారని అన్నారు. నివాసం ఉండటానికి ఇళ్లు భూమి ఇస్తామన్నారు. బస్తర్ ప్రాంతం ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తుందని కరెంట్, రేషన్ ప్రజలకు చేరుతుందని రహదారాలు సైతం నిర్మిస్తున్నామని అన్నారు. బస్తర్ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**నిర్ణిత సమయానికి లక్ష్యాన్ని సాధిస్తాం.హోం మంత్రి విజయ్ శర్మ**

మార్చి 31,2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా లక్ష్యంగా పెట్టుకున్నారని ఈ లక్ష్యాన్ని నిర్ణీత సమయంలోపు సాధిస్తామని విజయ్ శర్మ అన్నారు. మాడ్ డివిజన్ కమిటీ మొత్తం లొంగిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వానికి కంటే సమాజం చాలా గొప్పదని నక్సలైట్లు గ్రహించారని అందుకే వారందరూ సమాజంలోనే లొంగిపాయే మార్గాన్ని ఎంచుకున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు.

**అందరూ కలిసి సహరిస్తే బస్తర్ అభివృద్ధి : డిజిపి అరుణ్ గౌతమ్**

అటవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల కోసం పోరాడుతున్నారని నక్సల్స్ అనుకుంటున్నారని కాని వాస్తవానికి బస్తర్ ప్రజల కోసం పోరాటం లేదని నిజానికి వారికి హాని చేస్తున్నారని చత్తీస్ ఘడ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి కి నోచుకోని బస్తర్ ప్రాంతం జరగబోయే అభివృద్ధి కి వారందరూ కలిసి సహకరిస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాగా లొంగిపోయిన వారిలో 208 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 110 మహిళలు 98 మంది పురుషులు ఉన్నారు. వీరిలో 153 మంది ఆయుధాలతో లొంగిపోయారు. ప్రభుత్వానికి అప్పగించిన ఆయుధాలలో 18, ఏకే47 (18) యూజీబీఎల్23 ఐఎన్ఎస్ఏఎస్17 ఎస్ఎల్ఆర్ 4, 303 రైఫిల్స్ 36 మరికొన్ని హ్యాండ్ గన్లు ఉన్నాయి. మడ్ డివిజన్ నుండి 156 మంది లొంగిపోగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ దళ సభ్యులు 50 మంది ఉన్నారు.

**ఆయుధాలే వీడాం, ఉద్యమ పంథా మర్చుకోం : ఆశన్న**

అనవరసరంగా సహచరుల ప్రాణాలు పోతున్నాయనే ఆయుధాలు వీడి లొంగిపోతున్నామే తప్పా భయపడి కాదన్నారు. ఆయుధాలు వీడినంత మాత్రాన ఉద్యమ పంథాలో ఎటువంటి మార్పు ఉండదని మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న లొంగిపోయే ఉందు మీడియా తన సుదీర్ఘ సందేశం ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిలో లొంగిపోవడమే సరైన మార్గమని లొంగిపోయే వారు ఉంటే తన వంతు సహాయక సహకారాలు అందిస్తానని మిగిలిన సహచరులకు సూచించారు. ఈ మేరకు ఓ ఫోన్‌నంబర్‌ను సైతం తెలిపారు. ఉద్యమ బాట వీడి జనజీవనంలోకి వచ్చిన ఆశన్న కోసం కుటుంబ సభ్యులు ఎప్పుడు వస్తున్నాడో అన్న ఆశక్తితో ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. కాగా లొంగిపోయిన నక్సల్స్ ప్రభుత్వం తరుపున అందాల్సిన తక్షణ సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సావో బస్తర్ ఎంపి మహేష్ కశ్యప్ జగదల్ పూర్ ఎంఎల్ ఏ కిరణ్ దేవ్ చిత్రకూట్ ఎంఎల్ ఏ వినాయక్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని నాసిక్ ఎయిర్‌బేస్‌లో తేజస్ ఎంకె 1ఎ యుద్ధవిమానం

**ముంబయి, అక్టోబరు 17:** లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ ఎంకె 1ఎ యుద్ధవిమానం మహారాష్ట్రలోని నాసిక్ ఎయిర్‌బేస్‌లో ఎగిరింది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు చెందిన మూడవ ఉత్పత్తి కేంద్రం నుంచి ఆ విమానాన్ని తయారు చేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఈ విమానం తన విన్యాసాలు ప్రదర్శించింది. ఎల్‌సిఎ ఎంకె 1 ఎకు చెందిన మూడవ ప్రొడక్షన్ లైన్‌ను మంత్రి ప్రారంభించారు. దీంతో పాటు హిందూస్తాన్ టర్బో ట్రైనర్ 40కి చెందిన రెండో ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఆయన స్టార్ట్ చేశారు. హిందూస్తాన్ టర్బో ట్రైనర్ విమానాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో డిజైన్ చేసి డెవలప్‌చేశారు. భారతీయ వైమానిక దళంకోసం దీన్ని వినియో గించనున్నారు. ఎల్‌సిఎ తేజస్ ఎంకె 1ఎ యుద్ధ విమానానికి నాసిక్ ఎయిర్‌బేస్‌లో వాటర్ సెల్యూట్ చేశారు. తేజస్ ఫైటర్ విమానాలను ఇప్పటికే బెంగళూరులోని రెండు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ ప్రతి సంవత్సరం 16 విమానాలను తయారు చేస్తున్నారు. అయితే కొత్తగా నాసిక్‌లోనూ ప్రొడక్షన్ కేంద్రాన్ని మొదలుపెట్టారు. సుమారు 150 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని స్థాపించారు. ఇక్కడ నుంచి కూడా ప్రతి ఏడాది కొత్తగా 8తేజస్ యుద్ధ విమానాలు తయారీ అవుతాయి. దీంతో యుద్ధ విమానాల ఉత్పత్తి సామర్థ్యం24కు పెరగనుంది. ఎల్‌సిఎ ఎంకె 1ఎ అడ్వాన్స్‌డ్,మల్టీరోల్ ఫైటర్ విమానం. మిగ్ 21 స్థానంలో దీన్ని వినియోగించాలని భావిస్తున్నారు. తేజస్‌లో ఎంకె 1ఎ అడ్వాన్స్‌డ్ వేరియంట్. దీంట్లో కొత్తగా ఎయిర్ టు ఎయిర్ రీఫ్యుయలింగ్ సామర్థ్యం ఉన్నది.

# ఎక్కడి గొంగళి అక్కడే!

>> పార్టీ వాళ్ళే. వీటన్నింటికీ మించి పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ గజపతి కుటుంబం కూడా తమ వంతు ఆర్థిక సాయం చేస్తామని కూడా ప్రకటించింది. ఇంతటి నేప థ్యంలో కూడా పార్టీ నిర్మాణం అనేది ఆమడ దూరంలోనే ఉంది. కొత్త ఆఫీసు నిర్మాణానికి ఓ రాయి వేద్దామనే ప్రయత్నం కూడా మరి ఏ సైంథవుడు అడ్డుపడుతున్నాడో గానీ ఒక అడుగు ముందుకి– నాలుగడుగులు వెనక్కి అనే చందంగానే ఉంది. ఎందుకూ, ఏంటి అనడిగితే కనీసం చెప్పగలిగే పరిస్థితి కూడా లేదు.
నిన్న గాక మొన్న పార్టీకి చెందిన ఓ సీనియర్ ఎమ్మెల్యే ప్రస్తుతం పార్టీ కార్యాలయంగా ఉన్న అశోక్ గజపతి బంగ్లాలో కాకుండా అతిథిగృహంలో ప్రెస్‌మీట్ పెట్టారు. ఇది జనానికి, క్యాడర్‌కి ఎలాంటి సంకేతమిస్తుందనేది కూడా ఎవరూ ఆలోచించడం లేదు.. అవలోకించడం లేదు. మరి..ఎందుకో..ఏమో!?.
**అధ్యక్షుడి ఎంపికలో కూడా నాన్చుడు ధోరణే:** జిల్లా అధ్యక్షుడి ఎంపికలో కూడా అధిష్టానం ఏదీ తేల్చకుండా నాన్చుడి ధోరణినే అవలంభిస్తోంది. అధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చెయ్యాలనే దానిపై అధినేతలు ఇంకా ఓ నిర్ణయానికి రాకుండా మల్లగుల్లాలు పడుతున్నారు. మార్చే ఉద్దేశ్యం మాత్రం ఉన్నట్టు కనిపిస్తోంది.
కాబట్టే ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంటర్‌పోల్ తరహాలో ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తయింది.
ఊరూ వాడా అందర్నీ కెలికేసి, అందర్నీ అడిగేసిన తర్వాత కూడా ఏదీ చెప్పకుండా, ఏమీ తేల్చకుండా ఇంకా నానుస్తుండడం క్యాడర్‌తో పాటు ఆశావహుల్ని కూడా విసిగిస్తోంది. అయితే వారు ఈ విషయంలో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఎందుకూ అంటే మున్ముందు స్థానిక సమరం ఉంది కాబట్టి. స్థానిక ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కోగలిగిన సత్తాతో పాటు రూక ఉండడమే కాకుండా చేతి చమురు వదిలించుకునే తెగింపు కూడా ఉండడం, ఇద్దరు మాజీ మంత్రులు (కిమిడి కళా వెంకట్రావు, కోండ్రు మురళి), ప్రస్తుత మంత్రి (కొండపల్లి శ్రీనివాస్), ఇద్దరు రాజ వంశీయులు (విజయ నగరం అదితి గజపతి,బొబ్బిలి బేబీనాయన), తాజా ఎమ్మెల్యేలు,తాజా మాజీ ఎమ్మెల్యేలు, పార్టీలో కాళ్ళూ చేతులూ కొంకర్లు తిరిగిపోయిన సీనియర్ల తల్లో నాలుకలా ఉంటూ జిల్లాలో పార్టీల పట్లు, నేతల సిగపట్లు, రాజకీయ విన్యాసాలు తెలిసిన వ్యక్తి కోసం అధినేతలు అంజనం వేసి వెతుకుతున్నారట. ఈ నేపథ్యం లోనే డిలే అవుతోందని పార్టీలో డిబేట్ జరుగుతోంది.

**వినాయక వ్రత కల్పమా?**

పార్టీ అధ్యక్షుడి ఎంపిక వ్యవహారం వినాయక వృత కల్పం కథని గుర్తు చేస్తోంది. అధ్యక్ష పదవి రేస్‌లో ఉన్న వాళ్ళు ఎవరి స్టైల్లో వాళ్ళు లాబీయింగ్ చేసుకుం టున్నారట. ఓ కరణం పొంగూరు నారాయణ చుట్టూ కాళ్ళకి చెప్పుల రిగేలా తిరుగుతున్నాడని, మరో మునసబు పూర్వా శ్రమంలో ఉన్న పరిచయంతో అధినేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఆ ఇద్దరి చుట్టూ గింగిరాలు తిరుగుతున్నాడని పార్టీలో ప్రచారం జరుగుతోంది.
మరో ఆశావ హుడు అక్కడో ఎక్కడో ఇంకెక్కడో ఎందుకను కున్నాడో ఏమో గానీ వినాయక వ్రత కల్పం కథలోని కుమారస్వామి–వినాయకుడి ఎపిసోడ్‌ని మననం చేసుకుంటూ జిల్లా తెలుగుదేశం పార్టీకి కేంద్ర బిందువు, పార్టీలో అధికారానికి అసలు సిసలు నిర్వచనంగా చెప్పుకునే నిఖార్సయిన వ్యక్తి చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడని పార్టీ వర్గాలు బాహాటంగానే చెబుతున్నాయి.
కొసమె రుపు ఏంటంటే, ఇంత జరుగుతోందని తెలిసినా హై కమాండ్ నుంచి ఉలుకూ పలుకూ లేకపో వడం. హై కమాండ్ మొదటి నుంచి అనుసరిస్తున్నదే అయినా ఈ నాన్చుడి ధోరణి నేపథ్యంలో ఆశావహులతో పాటు క్యాడర్ కూడా 'అన్నా...ఎవరే అతగాడు' అని కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ నిరీక్షిస్తున్నారు.
పార్టీ ఆఫీసుని ఇప్పటికిప్పుడు మార్చాలని గానీ మారిస్తే అద్భుతాలేవో జరిగిపోతాయని గానీ ఎవరూ అనడం లేదు..అనరు కూడా.
అలాగే అధ్యక్షుడి ఎంపికలో కూడా సేమ్ డైలాగ్ రిపీట్. కానీ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే పెద్దల మాటను అనుసరిస్తూ ఎప్పుడు చెయ్యాల్సిన పని అప్పుడు చేస్తేనే బాగుంటుంది.

## వారం - వర్జ్యం

18-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ద్వాదశి మ.12.21
పూర్వఫల్గుణి మ.3.44
వర్జ్యం : రా.11.34–1.18
దు.ఉ.6.01–7.34
రాహుకాలం – ఉ.9.00–10.30

## వార్తాఫలం

**మేషం** :దూరప్రాంతాల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**వృషభం** : చర్చాగోష్టులలో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం**: స్త్రీతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి.

**కర్కాటకం** : ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**సింహం**: ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు పొందుతారు. వస్తు లాభం.

**కన్య** : జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల** : ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**వృశ్చికం**: దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

**ధనుస్సు**: మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలుగుతాయి. వాహన యోగం.

**మకరం**:మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. గృహం కొనుగోలుచేస్తారు.

**కుంభం**: పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేస్తారు.

**మీనం** : వ్యాపారాభివృద్ధి పట్ల దృష్టి సారిస్తారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జస్టిస్ రమేష్ ప్రమాణం

>> సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్,రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థసారధి,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు

>>నాలపై చర్చించింది. గురువారం సచివాలయంలో జరిగిన సమావేశంలో వీటిని ఖరారు చేశారు. సాంకేతికంగా పరీక్షించిన తర్వాత అమలు చేయనున్నారు. అగ్రిస్టాక్ కేంద్ర అధికారి రాజీవ్ చావ్లా,కేంద్ర సాంకేతిక సలహాదారు సమర్థరామ్,రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, వ్యవసాయ,ఉద్యానవన శాఖ డైరెక్టర్లు మనజీర్ జిలాని,కె.శ్రీనివాసులు తదితర అధికారులతో వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కౌలు రైతు రిజిస్ట్రీకి సంబంధించిన వివరాలను ఆయన తెలియచేశారు. దేశం లోనే మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లోనే దీనికి సంబంధించిన విధానాలు రూపొందించామని రాజశేఖర్ పేర్కొన్నారు. దీని ద్వారా కౌలు రైతులు కూడా భూములున్న వారితో సమానంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే వీలుంటుందని చెప్పారు. సీసీఆర్‌సీ కార్డులు కలిగిన రైతులు గడువు లోగా ఇ– పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సూచించారు.

# ప్రధాని సభ సక్సెస్

## మంత్రులు, అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు

**కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** కర్నూలులో నిర్వహించిన ప్రధానమంత్రి బహిరంగ సభ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు, ఉన్నతాధికారులు, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధికారులను ఆయన అభినందించారు. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కార్యాలయం నుండి మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు మరియు సంబంధిత విభాగాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలుగోసారి సందర్శించారని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, ముఖ్యంగా కర్నూలులో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ అత్యంత విజయవంతంగా జరిగిందని ఆయన తెలిపారు. సభ రాష్ట్రానికి మంచి సందేశాన్ని అందించిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసిన తీరు ప్రశంసనీయమని సీఎం అభినందించారు. ప్రధాని మోదీ పర్యటనను ఎంతో ఆస్వాదించారని, శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ఆయన ప్రత్యేక సంతోషాన్ని వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి వివరించారు. అదేవిధంగా, సూపర్ జీఎస్టీ కార్యక్రమాల అమలు పట్ల ప్రధానమంత్రి కూడా ప్రశంసలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. జీఎస్టీ నెల రోజుల కార్యక్రమాలపై సమగ్ర నివేదికగా ఒక పుస్తకాన్ని ప్రచురించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆర్డీవో సందీప్ కుమార్, కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ నీరజ, డీటీసీ శాంతకుమారి, సీపీఓ భారతి, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డీఆర్‌డీఏ మరియు డీడబ్ల్యూఎంఏ పీడీలు పాల్గొన్నారు.



## రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం

### - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయ వాడ, అక్టోబరు17, ప్రభాత వార్తప్రతినిధి:** రాజకీయ వ్యవస్థలో నవ తరం యువతను భాగస్వామ్యం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షి ఒచే అవకాశం ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా "సేనతో సేనాని మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమం జనసేన పార్టీ నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ యువకులు తమకు నచ్చిన అంశాలను ఎంచుకుని సేవలు అందించడానికి ఈ వేదిక కల్పించనుందన్నారు. మార్పు కోరుకుంటే రాదని, ప్రయత్నిస్తే మార్పు వస్తుందని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షి ఒచారు. కార్యక్రమంలో పాలు పంచు కునేం దుకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, లేదా ఈ లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్

## తిరుమల కొండపై జడివాన - చలిగాలులు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఈశాన్యరుతుపవనాలు సకాలంలో కరుణించడంతో వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా జోరువాన,బలమైన తుంపరజల్లులతో పలకరిస్తున్నాడు. శుక్రవారం ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ మధ్యాహ్నం ఉన్నఫళంగా తిరుమలలో వర్షం కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది.కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ దర్శనానికి చేరుకుంటున్నారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశి పర్వదినాలపై టిటిడి కీలక నిర్ణయం

### - ఉద్యోగాల భర్తీపై చర్చించే అవకాశం - 28న బోర్డు సమావేశం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచి దర్శనం కల్పించే అంశంపై ఈ సారి టిటిడి కీలక నిర్ణయం తీసుకోనుందనే తెలుస్తోంది. ఇప్పటికే ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. ఈ పదిరోజుల దర్శనాల్లో ఈ ఏడాది జనవరి 8వతేదీ తిరుపతిలో చోటుచేసుకున్న కొన్ని విషాద సంఘటనలతో టిటిడి అధికారులు పదిరోజులు కొనసాగించాలాలేకరెండురోజులు (వైకుంఠ ఏకాదశి,ద్వాదశి)మాత్రమేనా అనేది 28వతేదీ బోర్డు సమావేశంలో వెల్లడించనున్నారు. ఇదే విషయంపై ఇప్పటికే కీలకంగా సమావేశమైన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అధికారులు ఓ నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ఎలాంటి స్పష్టత బయటకు రాలేదు. ఇదే సమయంలో పరకామణిలో చోరీ చేస్తూ పట్టుబడిన కేసును హైకోర్టు తిరిగి సిఐడితో విచారణ చేయించనుందనేది హాట్‌టాపిక్‌గా మారింది. అదే జరిగితే అనుసరించాల్సిన వ్యూహంపై, అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. టిటిడిలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ, ఉద్యోగుల పదోన్నతి, డిప్యూటీ ఇఒల బదిలీలు, ఇతర అధికారుల బదిలీలు, అన్యమత ఉద్యోగులపై తీసుకోవాల్సిన చర్యలు, టిటిడి కళాశాలల్లో హాస్టల్ వసతి పెంపు తదితర అంశాలపై చర్చించనుంది. 28వతేదీ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరగనున్న బోర్డు సమావేశం ఇఒగా సింఘాల్‌కు రెండవ సమావేశంకానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించి ఆమోదించనున్నారు. ఇప్పటికే టిటిడిపై అసత్యప్రచారాలు, సామాజికమాధ్యమాల్లో ప్రచారాలు ఎక్కువవడంతో ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించేందుకు సైబర్‌క్రైమ్ విభాగాన్ని ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు వెల్లడించనున్నారు.

## శ్రీవారికి కొప్పెర హుండీ విరాళం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా కానుకల రూపంలోసమర్పించుకునేందుకు అవసరమైన కొప్పెరహుండీని ఓ దాత విరాళంగా శుక్రవారం ఉదయం అందజేశారు. తిరుపతి చంద్రగిరి సమీపంలోని కొప్పెరవాండ్లపల్లికి చెందిన కొప్పెర సాయిసురేష్ 70కిలోల బరువున్న హుండీని టిటిడికి అందించారు. 1821వ సంవత్సరం నుండి వంశపారంపర్యంగా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ కొప్పెర సాయిసురేశ్ 2.50లక్షలు రూపాయలు విలువైన రాగి ఇత్తడితో కలిపి తయారుచేసిన హుండీని ఉదయం ఆలయం వద్ద పోటు ఎఇఒ శ్రీనివాసులుకు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావుకు అందజేశారు. శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంక టేశ్వర స్వామిని శుక్ర వారం ఉదయం పలువురు ప్రోటో కాల్ బ్రేక్‌లో ప్రముఖులు దర్శించుకు న్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ సభ్యుడు డాక్టర్ ఆనంద్, సినీనటుడు నారారోహిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల పరకామణి కేసు 27కి వాయిదా

### - కౌంటర్ దాఖలు చేయకపోవడంతో టిటిడి ఇఒ హాజరుకావాలని ఆదేశం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో అమెరికన్ డాలర్లు చోరీ కేసుకు సంబంధించి సీజ్‌చేసిన వివరాలు సిఐడి అధికారులు సీల్డుకవర్‌లో అందించిన సమయానికి టిటిడి తరపున కౌంటర్ దాఖలుచేయకపోవడంతో హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వెలిబుచ్చింది. కౌంటర్ వేయకుండా జాప్యం చేసినందుకు 27వతేదీ టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ స్వయంగా హైకోర్టు ధర్మాసనం ముందు హాజరుకావాలని ఆదేశించింది. లేకుంటే ఏపిన్యాయవాదుల అసోసియేషన్‌కు 20వేల రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే గతనెల 19వతేదీనే కౌంటర్ దాఖలుకు టిటిడి గడువుకోరినా ఇప్పటి వరకు కౌంటర్ దాఖలు చేయపోవడంపై హైకోర్టు ఆగ్రహం చెందింది. టిటిడి అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. తదుపరి ఈ కేసు విచారణ ఈనెల 27కి న్యాయమూర్తి వాయిదావేశారు. మూడు సంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో విధులు నిర్వహించే కోయం బత్తూరు వెంకట రవిమకుమార్ అనే ఉద్యోగి చేతివాటం చూపించి 2023 మార్చినెలలో 920 అమెరికన్ డాలర్ల చోరీచేశాడు. దీనిపై తిరుమల వన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ తరువాత చట్టప్రకారం విచారణ,దర్యాప్తు చేయాల్సిన పోలీసు అధికారులు టిటిడి బోర్డు పెద్దలతో మధ్యవర్తిత్వం నడిపి లోక్‌అదాలత్‌ద్వారా రాజీకుదుర్చుకుని భారీ మొత్తంలా లాభపడ్డారనేది ప్రధాన ఆరోపణలు. దీనిపై శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేయడంతో విచారణకు ఆదేశించింది. ఈ కేసులో తొలినుండి టిటిడి జాప్యం, తప్పిదాలు చేస్తూనే ఉంది. నిందితుడుగా పట్టుబడిన సివి రవికుమార్ రెండు దశాబ్ధాల పాటు పరకామణి విధుల్లో ఉంటూ ఏకంగా 140కోట్లరూపాయలు మేరకు అక్రమాస్తులు కూడగట్టారనేది ప్రధాన ఆరోపణలు. ఈ ఆస్తుల్లో కేవలం 14కోట్ల రూపాయలు మాత్ర మే అతని పేరున, భార్యపేరున ఉన్న వాటిని వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి విరాళంగా ఇచ్చారనేది అప్పటి టిటిడి పాలకమండలి పెద్దలు బోర్డులు తీర్మానించిన విషయం. అయితే ఇటీవల హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఈ కేసుకు సంబంధించి 2023లో నమోదైన ఎఫ్ఐఆర్, సిడిఫైళ్ళు, దర్యాప్తు రికార్డులు, సిసిపుటేజీలు శుక్రవారం సిఐడి అధికారులు హైకోర్టు రిజిష్టర్‌కు అందజేశారు. రికార్డులు పరిశీలించిన తరువాత హైకోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందోనని టిటిడి, పోలీసు వర్గాల్లో ఉత్కంఠగా మారగా టిటిడి కౌంటం˘దాఖ లు చేయకపోవడంతో 27కి వాయిదాపడింది.

### పిహెచ్‌సి వైద్యులకు మరోసారి వైద్యశాఖ నోటీసులు

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్దరించాలని, ఇతర సమస్యల పరిష్కారానికి సమ్మెబాట పట్టిన పీహెచ్‌సీ వైద్యులకు వైద్యారోగ్యశాఖ గురువారం మరోసారి నోటీసులు జారీచేసింది. సమ్మె తక్షణం విరమించి,విధుల్లో చేరకపోతే చర్యలు తప్పవని హెచ్చరించింది.ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం పిలుపు మేరకు వైద్యులు విధులు బహిష్కరించి గత నెల 30 నుంచి ఆందోళన చేస్తున్నారు. సమస్యలపై స్పందించిన ఉన్నతాధికారులు సంఘం ప్రతినిధులతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ప్రభుత్వ ప్రతిపాదనలను వైద్యులు అంగీకరించకపోవడంతో సమస్య కొలిక్కిరాలేదు. సమ్మె కారణంగా రోగులు ఇబ్బందులు పడ కుండా ప్రభుత్వం అన్ని చోట్లా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. సమ్మె చేస్తే ఏపీ సివిల్ సర్వీసెస్ నియమావళి,అత్యవసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) ప్రకారం చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్యశాఖ కమీషనర్ వీరపాండియన్ కలెక్టర్లు,డీఎంహెచ్‌ఓల ద్వారా హెచ్చరించినా వైద్యులు లెక్కచేయలేదు. సమ్మె విరమించాలని ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినా పీహెచ్‌సీ వైద్యులు స్పం దించకపోవడంతో మరోమారు గురువారం డీఎంహెచ్ఓల ద్వారా నోటీసు-3 ప్రతులను పీహెచ్‌సీల వైద్యాధికారులు సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పంపారు.

## ఉగ్ర కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండండి

### జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదుల అరెస్ట్ : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**సత్యసాయి జిల్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఉగ్ర కార్యకలాపాలపై ప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలియజేశారు. పాకిస్తాన్ఐ ఎస్ ఐ ఆధారిత జైష్ఎమొహమ్మద్ కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉన్న ఉత్తర్ ప్రదేశ్ నివాసి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నివాసి తౌఫీక్అల్ శ్రీకం లను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, గతంలో ధర్మవరం పట్టణానికి చెందిన కోత్వాల్ నూర్ మొహమ్మద్ (42) పాకిస్తాన్ఐ. ఆధారిత జైష్ఎమొహమ్మద్ (జే ఈ ఎం) కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉంటూ, భారతీయ భూభాగం లో రాడికల్/జిహాది కార్యకలాపాలలో పని చేస్తుండడం తో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పాకిస్తాన్‌లోని జిహాది కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండి భారతదేశం వ్యతిరేక చర్యలు చేపట్టే యత్నాలు చేస్తారని గుర్తించడం జరిగిందన్నారు.మరింత దర్యాప్తులో, ఇంటెలిజెన్స్ సమాచారంపై ఆధారపడి, మరొక ఇద్దరు జిహాది సభ్యులను గుర్తించామని, ఉత్తర్ ప్రదేశ్ నుండి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నుండి తౌఫీక్ అలామ్ షేక్ లను 13.10.2025 న, ఏపీ పోలీస్ బృందాలు, ఉత్తర్ ప్రదేశ్ పోలీస్‌ల సహకారంతో అమ్రోహా లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సాజాద్ హుస్సైన్ (ఎ 2) ను అరెస్టు చేశారన్నారు. అతను జమా మదరాసలో అలిం కోర్సు చేస్తున్నాడని , అతని వద్ద నుండి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ మరియు జిహాది మెటీరియల్ స్వాధీనము చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా జంపర్వా లోని సజాద్ హుస్సైన్ నివాసం ఉంటున్న ఇంటి నుండి ఒక సింగిల్ బారెల్ రైఫిల్ కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇది అతని బంధువుది అని, సదరు ఆయుధంను జిహాదీ కార్యా క్రమాలను ఉపయోగించేవారని తెలిసిందన్నారు. అదే రోజు (13.10.2025) ఏపీ పోలీస్ మరియు మహారాష్ట్ర ఏటిఎస్ బృందాలు రైడ్‌లు నిర్వహించి తౌఫీక్ ఆలమ్ షేక్ (ఎ 3) ను నాసిక్, మలేగావుల్లో అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు సమయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు జిహాది మెటీరియల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ఉన్న జైష్ఎ ఆధారిత వాట్సాప్ గ్రూప్‌లు, చానల్స్‌లలో క్రియాశీలక సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. వీరు జే ఈ ఎం ఆపరేటర్లతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి తల్హా భాయ్ (మోలానా మసూద్ అజార్ సోదరుడుచీఫ్ ఆఫ్ జే ఈ ఎం అండ్ అదర్స్), యువతను జిహాది కోసం రాడికలైజ్ చేస్తూ, వారు పాకిస్తాన్‌లో మిలటరీ శిక్షణ తీసుకొని భారతదేశం పై యుద్ధం చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, స్థానిక న్యాయస్థానాల్లో హాజరు పరచిన అనంతరము ట్రాన్సిట్ వారంట్లపై వారిని ధర్మవరంకు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో సంబంధిత న్యాయస్థానాల్లో జడీషియల్ రిమాండ్ కోసం కు పంపడం జరుగుతుందన్నారు. భారత దేశం లో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పి ఎఫ్ ఐ) ఇంకా వీటి యొక్క ప్రతినిధులు ఇంకా ఇతర నిషేదిత సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, సామాజిక సేవ పేరుతో ఉగ్రవాద (జిహాది) కార్యాకలాపాలను సాగిస్తున్నారని, యువతను ఉగ్రవాదులుగా చేస్తున్నారన్నారు.

### తిరుమల రెండో ఘాట్‌లో చిరుత సంచారం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వచ్చేరెండోఘాట్‌లో శుక్రవారం వేకువజామున చిరుతపులి సంచారాన్ని వాహనదారులు గుర్తించారు. వేకువజామున 3గంటలకు ఘాట్‌లో వాహనాలను అనుమతినిస్తారు. ఈ సమయంలో అలిపిరికి సమీపంలో అడవిలోంచి చిరుతపులి ఘాట్‌దాటుతుండటాన్ని వాహనదారులు గమనించారు. వెంటనే సెల్‌ఫోన్‌లో వీడియోతీసి సామాజిక మాధ్యమంలో పోస్టుచేయడంతో సాయంత్రం వెలుగులోకి వచ్చింది. టిటిడి అధికారులు అప్రమత్తమై చిరుత కనిపించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. తిరుమల ఘాట్‌లో చిరుతల సంచారంపై నిఘా పెట్టాలని భక్తులు కోరుతున్నారు. ఘాట్‌లో ప్రయాణించే ద్విచక్రవాహనదారులు అప్రమత్తంగా ఉండాలని విజిలెన్స్, టిటిడి అటవీశాఖ హెచ్చరించింది.

## 2026 జనవరి నెల టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి రోజువారీ,వారాంతపు 2026 జనవరి నెలాకోటా టిక్కెట్లు ఆదివారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది.శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల దర్శన సమయం సాయంత్రం 4.30గంటలకు నిర్ణయించింది. అంగప్రదక్షిణ టోకెన్లు విడుదల సమాచారం తాత్కాలికంగా నిలుపుదలచేశారు. జనవరి నెలకు సంబంధించి రేపు ఆదివారం 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 21వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 23వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది. 23న ఆన్‌లైన్‌లో వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. శ్రీవాణి టిక్కెట్లు 24న ఉదయం 11గంటలకు, వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కెట్లను "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.



ప్రధాని మోడీకి కర్నూలులో స్వాగతం పలుకుతున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

### ప్రధాని సభ విజయవంతం కావడంపై మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి హర్షం

**సచివాలయం,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రధాని ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించిన సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా,రాయలసీమ నలుమూలల నుండి వ్యయ ప్రయాసలను ఓర్చుకొని వచి ్చన కూటమి పార్టీనేతలు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానికి తోడ్పాడు అందించిన పోలీసు అధికార యంత్రాంగానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బనగానపల్లె నియోజక వర్గం నుంచి సభకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

### - అప్పీల్‌ను కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** కడప టిడిపి ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో తీసుకున్న తీర్మానాలను రద్దు చేసే అధికారం కమిషనర్‌కు లేదన్న హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడిన ధర్మాసనం కడప మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారానికి సంబంధించి ఆమె దాఖలు చేసిన అప్పీల్ ను హైకోర్టు కొట్టివేసింది. మున్సిపల్ కార్పోరేషన్ సమావేశంలో తీసుకున్న తీర్మానాలను రద్దు చేసే అధికారం కమిషనర్‌కు లేదని, రాష్ట్ర ప్రభుత్వానికే ఆ అధికారం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 20న కార్పొరేషన్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి దాఖలు చేసిన అప్పీల్‌పై నిన్న హైకోర్టు విచారణ జరిపింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్. రఘునందన్‌రావులతో కూడిన ధర్మాసనం కేసు విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. తీర్మానాలను రద్దు చేస్తూ, కొత్త తేదీల్లో సమావేశం నిర్వహించాలని సూచిస్తూ కడప మున్సిపల్ కమిషనర్ జూన్ 30, జూలై 1 తేదీల్లో ఇచ్చిన నోటీసులను అప్పటి మేయర్ సురేశ్‌బాబు హైకోర్టులో సవాలు చేశారు. విచారణ అనంతరం సింగిల్ జడ్జి కమిషనర్‌కు తీర్మానాలను రద్దు చేసే అధికారం లేదని స్పష్టం చేస్తూ, జూన్ 20న చేసిన తీర్మానాలను అమలు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ మాధవిరెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్‌కి అప్పీల్ చేశారు. ఆమె తరఫు న్యాయవాది జవ్వాజి శరత్‌చంద్ర వాదనలు వినిపిస్తూ సమావేశానికి ఎక్స్అఫీషియో సభ్యురాలైన ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వ లేదని, ఆ కారణంగా తీర్మానాలు చెల్లవని వాదించారు. అయితే సురేశ్‌బాబు తరఫు న్యాయవాది వీఆర్‌రెడ్డి కొవ్వూరి వాదనలు వినిపిస్తూ సమావేశంలో ప్రజాహిత తీర్మానాలే చేసినట్లు తెలిపారు. తీర్మానాలు చేసి నెలలు గడుస్తున్నా కమిషనర్, కార్పొరేటర్ల నుంచి ప్రభుత్వానికి ఎటువంటి ఫిర్యాదులు రాలేదన్నారు.

## బిసి బిల్లు సాధనకై జెఎసి ఏర్పాటు




సమావేశంలో ప్లకార్డులను ప్రదర్శిస్తున్న దృశ్యం

**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో కుల సంఘాల సమావేశం నిర్వహించారు. జరిగింది. దాదాపు 40 సంఘాలనుద్దేశించి డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు గారు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో బీసీ బిల్లు పై చర్చించాలన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదిగే అవకాశం ప్రస్తుతం తరుణంలో ఉన్నదని ఓబీసీల గుండెల్లో చంద్రబాబు నాయుడు గారు చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. సమావేశంలో ఏకవాఖ్య తీర్మానంగా పార్లమెంటులో బీసీ బిల్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ నెల 26వ తేదీన విజయవాడ వేదికగా బిసి కుల సంఘాల సమావేశం నిర్వహించబోతున్నట్లు ఆ సమావేశంలో పార్లమెంటులో బీసీ బిల్లు సాధనకు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

### ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అదనంగా 250 ఎంబిబిఎస్ సీట్లు

**విజయవాడ,అక్టోబరు 17,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని పలు ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రస్తుత విద్యాసంవ్సరానికి అదనంగా 250 ఎంబీబీఎస్ సీట్లకు జాతీయ వైద్య కమీషన్ కొత్తగా అనుమతులు ఇచ్చింది. ఈ నెల 13న పుత్తూరు అన్నా గౌరి వైద్య కళాశాలలో 100 సీట్లను 150కు పెంచగా...కర్నూలు శాంతిరామ్ వైద్యకళాశాలలో 150 సీట్లను 200కి పెంచింది. తాజాగా గురువారం విశాఖపట్నం ఎన్నారై వైద్య కళాశాలలో ఉన్న 150 ఎంబీబీఎస్ సీట్లను 250కి పెంచుతూ అనుమతులు ఇచ్చింది. అలాగే కర్నూలు శాంతిరాం వైద్య కళాశాలలో ఇప్పటికే 200కి పెంచిన సీట్లను మళ్ళీ 250కి పెంచింది. పెరిగిన సీట్లకు లెటర్ ఆఫ్ పర్మిషన్(ఎల్ఓపీ)రావాల్సి ఉంది. మూడో విడత కౌన్సిలింగ్‌లో వీటిని భర్తీ చేయనున్నారు.



చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# చూసి పోయేవారే..చేయూతనిచ్చేవారేరి?

**మరో జీవ నాధారం లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో మాత్రమే వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి రైతులు కాడి కింద పెడితే అంతకంటే ప్రమాదకర పరిస్థితి మరొకటి ఉండదు. ఇలాంటి సమయంలో ప్రజాపాలకుల మని చెప్పుకునేవారు ఆపన్నహస్తం అందివ్వాలి. కానీ నేతలు వాగ్దానాలు, వాచావాత్సల్యాలతో సానుభూతి వర్షాలు కురిపిస్తున్నారు. ఇవి రైతుల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. అందుకే ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. కమిటీలు, సమీక్షలు, నివే దికలంటూ కాలయాపనకు ఇది తరుణంకాదు. అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమం కాదు. ఎద్దు విడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదనే విషయం పాలకులు విస్మరించరాదు.**

దామెర్ల సాయిబాబ

‘వానలో తలకడుకుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్టు’గా ఉంది తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి. ఒకప్పుడు చుక్కనీటి కోసం వెంపర్లాడిన అన్నదాతలు గత నాలుగైదు నెలలుగా విడవకుండా కురుస్తున్న వర్షాలతో విలవిల్లాడిపోతున్నారు. ఈ పంట, ఆపంట అని కాదు పండ్ల తోటలతోసహా దాదాపు అన్ని పంటలకు అపారనష్టం జరిగింది, జరుగుతున్నది. రైతులపై పగబట్టిందా? లేక పిచ్చి పట్టిందా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం పరిస్థితి ఇలానే ఉన్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరింతగా విపత్కర పరిస్థితులు అలుముకుంటున్నాయి. గత రబీ సీజన్‌లో అకాల వర్షాలు, వరదలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. చేతికి అంది వస్తుందనుకున్న సమయంలో విరుచుకుపడిన వరుణదేవుడి ప్రభావం రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిణమించింది. అక్కరకురాని సమయంలో కురిసిన ఆ వర్షాలతో రైతులకు అపారనష్టం జరిగింది. ఇక వానాకాలం పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. గత రెండు, మూడు నెలలుగా కురుస్తున్న వర్షాలు మెట్టపంటలకు తీవ్రనష్టం కలిగించాయి. ముఖ్యంగా వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. దిగుబడులు సగానికి సగం తగ్గిపోయాయి. మరొకపక్క మార్కెట్ దగాఉండనే ఉంది. గతంలో క్వింటాలుకు పది, పన్నెండు వేలకుపైగా అమ్మిన పత్తి నేడు ఆరేడు వేలకు మించడంలేదు. అది కూడా దళారుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇంకొకపక్క విడవని వర్షాలు భయపెడుతున్నాయి. ఒక్కపత్తి రైతులే కాదు,కూరగాయలు మొక్కజొన్న, వరి రైతుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. నష్టాలు అంచనాల్లో అధికారులు మునిగి తేలుతున్నారు. ఇప్పటికీ ఎంతమేరకు నష్టం జరిగిందో స్పష్టంగా తెలియడం లేదనే చెప్పొచ్చు. కేంద్ర బృందాలు కూడా పర్యటించి, పరిశీలించిపోయాయి. పరామర్శలకు, పర్యటనలకు విరామం లేదు కానీ సహాయం ఎప్పుడు చేస్తారో? ఎలా చేస్తారో? చెప్పేవారు లేకుండా పోతున్నారు. అందుకే చూసిపోయేవారి కానీ చేసేవారు కన్పించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పుడు మళ్లీ రబీ సాగు ముంచుకొస్తున్నది. నవంబరులో ఈ ఖరీఫ్ ముగిస్తే డిసెంబరు, జనవరి నాటికి రబీ సాగు నాట్లు, విత్తనాలు విత్తడం పూర్తి కావాల్సి ఉంటుంది. దీనికి మళ్లీ పెట్టుబడి కావాలి.రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మరొకపక్క ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. రైతులను ఆదుకొనేందుకు అంతో ఇంతో చేస్తున్నా వాగ్దానాల వర్షాలు కురిపిస్తున్నా హామీలకులకు నమ్మకం కుదరడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు పెట్టుబడిని రెట్టింపు చేశారు. కనీస మద్దతు ధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు సాగు ఖర్చులు కూడా పొంతన లేకుండాపోతున్నది.తాజాగా దేశంలో వందవెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయరంగంలో సమూల మార్పులు తీసుకవచ్చేందుకు ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని మొన్న శనివారం నరేంద్రమోడీ ప్రారంభించారు. దాదాపు 24వేల కోట్ల రూపాయలతో పదకొండు మంత్రిత్వ శాఖలకు చెందిన 36 పథకాలను కలగలిపి ఈ సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు, 11 వేల 440 కోట్ల రూపాయలతో మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్‌ను లాంచనంగా మోడీ ప్రారంభించారు. పశుపోషణ మత్స్య, ఆహారశుద్ధి రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. గతంలో కూడా రైతుల

## ఒక్క మాట

సంక్షేమం కోసమే లక్షలకోట్ల వ్యయంతో అనేక పథకాలు చేపట్టారు,ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. గత పది, పదిహేనేళ్లలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నోపథకాలు ప్రవేశపెట్టాయి. కోట్లాది రూపాయలు వ్యవసాయరంగానికి కేటాయించారు. కొన్ని రాష్ట్రాలు ఉచిత విద్యుత్ బకాయిలు రద్దు లాంటి కార్యక్రమాలు చేపట్టాయి. ఇక తెలంగాణలో (రైతుబంధు) రైతుభరోసా , రుణమాఫీ లాంటి కార్యక్రమాలు కొంత ఊరట ఇచ్చిన మాట వాస్తవమే. ఇన్ని రకాలుగా రైతులకు చేయూతనిస్తున్నా వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకు మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. అందుకు కారణాలేమిటో? కారకులెవరో పాలకులకు తెలియంది కాదు. ప్రకృతి సృష్టిస్తున్న విపత్తులను ఏదోరకంగా రైతులు భరిస్తున్నారు. కానీ తోటి మానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలిపోతున్నాడు. వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. క్రిమిసంహారక మందులు అనేది అందరికి తెలిసిందే. విత్తే దగ్గర నుండి విక్రయించే వరకు అన్ని స్థాయిల్లో తోటి మనుషులు దగాకు గురవుతున్నారు. రైతులను నిలువునా మోసం చేస్తున్న ఈ దళారుల నుండి రైతులను కాపాడడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్న రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరఫరాకాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టానికి మరింత పదును పెడతామని, గత రెండు,మూడు దశాబ్దాలుగా చెప్తూనే ఉన్నారు. కొన్నిరాష్ట్రాల్లో ఈ నకిలీ, నాసిరకం విత్తనాల వ్యాపారులను పట్టుకోవడానికి పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు.ఆ తనిఖీల్లో కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకం సరుకులు పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. కానీ ఆ కేసుఏమౌతున్నాయి?అదే నకిలీ వ్యాపారులు తమ కార్యక్రమాలను మళ్లీ ఎలా కొనసాగించగలుతున్నారు? అన్నీ ప్రశ్నలే. ఇక కొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీ కావు. మొన్న హన్మకొండ జిల్లా శాయం పేట ప్రాంతంలో కొనుగోళ్లలో జరిగిన భారీ మోసం పరాకాష్టగా చెప్పొచ్చు. రైతులనే కాదు ఏకంగా ప్రభుత్వానికి కూడా కుచ్చుటోపి పెట్టారు. బహుశా దేశంలోనే ఇలాంటి దగా ఎక్కడా జరిగి ఉండక పోవచ్చు. కొందరు ఉద్యోగులు తమ బినామీ పేర్లపై వడ్లు పండించినట్లు, మార్కెట్‌కు తీసుకువచ్చినట్లు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆ వడ్లను తూకం వేసి గోడౌన్‌కు తరలించినట్లు రికార్డులు సృష్టించారు. రవాణా, హమాలీ, తూకం ఖర్చులన్నీ లెక్కలు రాశారు. కోటిఎనభైఆరు లక్షల రూపాయలు పన్నెండు మంది రైతుల ఖాతాల్లో బ్యాంకుల్లో జమచేసుకొని భోంచేశారు. ఫిర్యాదు అందడంతో విజిలెన్స్ విభాగం చేపట్టిన దర్యాప్తులో విస్తుపోయే విషయాలు తెలిసింది. అసలు వడ్లు లేవు. మొత్తం అంతా బోగసే. అన్ని రికార్డులు సృష్టించి డబ్బు భోంచేశారు. కేసు నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నది. ఇలాగా రైతులనుమోసం చేసే దళారులు ఎందరో ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయరంగంపై వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో పదో వంతు నిజమైన రైతులకు చేరి ఉంటే భారతదేశంలో వ్యవసాయరంగం పరిస్థితి ఇలా ఉండేది కాదేమో. ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలు రైతుల వెన్నువిరిచేస్తున్నాయి. ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నా రాష్ట్రాలకు కేంద్రం అందిస్తున్న సహాయం కంటితుడుపుగానే ఉంటుంది. రైతు లేనిదే రాజ్యమేలేదు. రైతు సంక్షేమ ప్రభుత్వం రైతుశ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకుంటున్న పాలకులు అపారనష్టాలతో అప్పుడు ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలను ఆదుకోవాల్సి న అవసరం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రైతుల పరిస్థితి ఆవేదన భరితంగా ఉందని చెప్పొచ్చు. మరో జీవనాధారం లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో మాత్రమే వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి రైతులు కాడి కింద పెడితే అంతకంటే ప్రమాదకర పరిస్థితి మరొకటిఉండదు. ఇలాంటి సమయంలో ప్రజాపాలకుల మని చెప్పుకునేవారు ఆపన్న హస్తం అందివ్వాలి.కానీ నేతలు వాగ్దానాలు, వాచావాత్స ల్యాలతో సానుభూతి వర్షాలు కురిపిస్తున్నారు. ఇవి రైతుల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. అందుకే ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. కమిటీలు, సమీక్షలు, నివేదికలంటూ కాలయాపనకు ఇది తరుణంకాదు. అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమంకాదు. ఎద్దు విడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదనే విషయం పాలకులు విస్మరించరాదు. ●

# బీమారుకు కాయకల్ప చికిత్స


బీహార్ రాష్ట్రానికి ఎన్నికల జ్వరమొచ్చింది. రాజకీయాల్లో టక్కుటమార గోకర్ణ విద్యలన్నీ సహజంగా చూస్తుంటాము. ఈ రాష్ట్రంలో అలాంటి విద్యలు తెలిసిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సొంత పార్టీ ‘జనసురాజ్’ కూడా రంగంలో ఉంది. బీహార్‌లో అధికారం నుంచి ప్రస్తుత ఎన్డీఏను పదవీచ్యుతిని చేయాలని ఆయన ఆకాంక్ష. ఇతరత్రా పార్టీల వారు హేమాహేమీలు. రాజకీయాల్లో తన మాటే నెగ్గించుకోటానికి ఎంతకైనా వెనుకాడని నితీష్ కుమార్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం, పశుదాణా కుంభకోణంలో తనకు తానే సాటి అని కటకటాలను చూసొచ్చిన లాలూ ప్రసాద్ యాదవ్, ఇప్పుడాయన వారసులు కూడా ఎవరికి వారే అన్న చందాన బీహార్ ఎన్నికలలో ఎవరి పాత్రవారు నిజా యితీగా పోషిస్తున్నట్లే చెప్పాలి. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవని అందరికీ తెలిసిందే. ఇప్పుడదే జరిగింది. లాలూప్రసాద్ వారసులుగా చెలామణీ అవుతున్న తేజ్‌ప్రతాప్ యాదవ్, మరోపక్క లాలూ వారసత్వానికి తానే సరైన వారసుడనిపించుకున్న తేజస్వియాదవ్‌లు రాజకీయ వ్యూహ ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. ఎవరికి ఏ అంశం కలిసి వస్తుందో ఇప్పుడే చెప్పలేమని విశ్లేషకులు తమ కళ్లెదుట జరుగుతున్న రాజకీయాలను పరిశీలిస్తున్నారు. జెడియు నేత నితీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల ఖరారులో చాలా లుకలుకలు ఎదురు చూసాయి. కాని చిన్న చిన్న పార్టీలు తమ అసంతృప్తిని బాహాటంగానే వెళ్లగక్కారు. విపక్ష ఫ్రంట్‌గా చెప్పబడే ఆర్‌జెడి, కాంగ్రెస్‌ల మధ్య ఇంకా సర్దుబాట్లు పూర్తిస్థాయిలో జరుగలేదు. లాలూ తనయుడు జనశక్తి జనతాదళ్ స్థాపించాడు. ఆ పార్టీకి లాలూ తనయ రోహిణి ఆచార్య ఆశీస్సులున్నాయి.ఇలా లాలూ సామ్రాజ్యం చీలికలు పేలికలు అయినా, ఆయన మరో కుమారుడు తానే కాబోయే ముఖ్యమంత్రినని స్వయంగా ప్రకటించుకుని మహా కూటమిని నిర్దేశించే పనిలో పడ్డాడు.ఇంటిపోరు అలా ఉండగా కాంగ్రెస్‌తో చెలిమి చేయడంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోతున్నాడు.ఇవన్నీ అవకాశంగా తీసుకుని జనసురాజ్ అన్ని స్థానాల్లోనూ పోటీ చేసే స్థాయిలో ఉందని చెప్పుకుంటూ ప్రశాంత్ కిషోర్ తాను ప్రస్తుతానికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దిగడంలేదు.ఇది కూడా ఒక వ్యూహమే. ఆ పార్టీకి వ్యూహకర్త, ఆకర్షణీయ శక్తి ఆయనే కనుక జనం ఎలా స్వాగతిస్తారో చూడాలి. నితీష్‌కుమార్‌తో విభేదించి బయటపడినప్పటి నుంచి ప్రశాంత్ ఊరూరా ఇంటింటికీ తిరుగుతూ జనాన్ని ఆకట్టుకున్నాడు. ఇప్పుడు ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఎన్నికల కమిషన్ బీహార్‌లో అమలు చేస్తున్న ఓటర్ల సంస్కరణ ‘సర్’తో విభేదించి జనంలో బాగా గుర్తింపు వచ్చింది. అధికార పార్టీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ డ్రామాలాడుతోందని ప్రజలే భావించే పరిస్థితి ఏర్పడింది. రాహుల్ గాంధీతో తలపడి ఆనక సుప్రీంకోర్టు మొట్టికాయలు తిన్న ఎన్నికల కమిషన్ కాస్త పరపతి కూడా కోల్పోయింది. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే పనిలో ఆ ప్రభుత్వ సంస్థ బాగా తంటాలుపడుతోంది. అధికార పార్టీ ఎన్నికల ప్రచారంలో స్వయంగా దిగడమే కాకుండా నలుగురు ఎన్డీయే రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ప్రచారగోదాలోకి దింపింది.సర్దుబాట్లు జరిగినా జరుగకపోయినా దాదాపు ప్రధాన పార్టీలు ముందస్తు జాగ్రత్తలతో తమ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించేశారు. ఇలాంటి వ్యూహం బెడిసికొట్టి చివరాఖరుకు ‘రెబల్స్’ బెడదతో ఇబ్బంది పడే అవకాశం లేకపోలేదు. బీహార్‌లో తమకు 40 స్థానాల్లో ముస్లిం జనాభా ఉన్నందున అక్కడ తామెందుకు పోటీ చేయరాదని అనుకున్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలో థర్డ్ ఫ్రంట్ ఏర్పడి రంగంలోకి దిగింది. సర్దుబాట్లు, సమాలోచనలు ఒకపక్క జరుగుతుండగానే ఏయేపార్టీకి ఎవరెవరు స్టార్ కంపెయినర్లుగా ఉండాలో యోచన చేస్తున్నారు. ఈసారి ఆ రాష్ట్రంలో ఎన్నికలు అలాంటిలాంటి వ్యూహాలతో నడవవని అర్థమవుతోంది. ఎన్డీయేకు కూడా అంతర్గతంగా భాగస్వామ్య పక్షాలలో విభేదాలు పొడచూపాయి. చిరాగ్ పాశ్వాన్ (ఎన్‌జెపి) జితిన్ మాంఝీ, (హిందూస్థానీ అవామా మోర్చా) ఉపేంద్ర కుష్వాహ (రాష్ట్రీయ లోక్ మోర్చా) లు తమకు కేటాయించిన సీట్లు, స్థానాల విషయంలో ఏ మంత సంతోషంగా లేరు. కాగా భారత్‌లో ఎన్నడూ లేని విధంగా రాజకీయ వ్యూహాలు ఎన్నికల కమిషన్, పార్టీల ప్రాభవం, ఓటర్ల ప్రలోభాలు వంటి వాటికి ఈసారి జరుగుతున్న బీహార్ ఎన్నికలు నమూనాగా ఉండగలవన్న అంచనాలున్నాయి. బీహార్‌లో దాదాపు చిన్న చితకా పార్టీలు ఒంటరిగానో, పెద్ద పార్టీలతో కలిసో సీట్ల పంపకాలు చేసుకుని పోటీలోకిదిగాయి. మహాగఠ్‌బంధన్ నుంచి వికాస్ శీల్ ఇన్సాఫ్ పార్టీ బయటపడింది. ఏ పార్టీ మహిళలకు తగిన దామాషాతో సీట్లు కేటాయించలేదని తేలిపోయింది. ఎన్నికల నిర్వహణ విషయానికొస్తే తాము సజావుగానే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆపసోపాలు పడుతోంది. ఏమయితేనేం అన్ని అగ్ని పరీక్షలను తట్టుకుని నిలబడుతూ ఓటర్ల జాబితాను సిద్ధం చేసింది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలియచేసింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ సర్వే విశ్వసనీయతను దెబ్బతీసేందుకు కొన్ని రాజకీయ పార్టీలు, ఎన్‌జిఒలు సుప్రీంలో పిటిషన్లు వేసాయని ఇసి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నిబద్ధతతో ఎన్నికల నిర్వహణ ఒక్కటే ఎన్నికల కమిషన్ బాధ్యతగా మిగిలింది.

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండడం అదృష్టం. అసలు స్నేహితుల అవసరం రాకపోవడం ఇంకా అదృష్టం.



-ఆస్కార్‌వైల్డ్

ఎప్పుడు ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.



-రామకృష్ణ పరమహంస

# మహాసముద్రాలను ఛేదిస్తున్న సాంకేతికత

డి.మోహన్

భారతదేశ వైజ్ఞానిక ఆకాంక్షలు అంతరిక్షానికే పరిమితం కాకుండా ఇప్పుడు మహాసముద్రాల అట్టడుగున ఉన్న అగాధాలను కూడా ఛేదిస్తున్నాయి. ఇటీవల ఇండోఫ్రెంచ్ సహకారంలో భాగంగా ఇద్దరు భారతీయ శాస్త్రవేత్తలు అట్లాంటిక్ మహాసముద్రంలో 5,000 మీటర్ల లోతుకు విజయవంతంగా ప్రయాణించారు. ఈ చారిత్రక విజయం దేశ వ్యూహాత్మక, శాస్త్రీయ, ఆర్థిక భవిష్యత్తుకు కొత్త ద్వారాలు తెరిచింది. గతంలో ఇస్రో చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో అంతర్జాతీయ వేదికపై తన సత్తాను నిరూపించుకోగా ఇప్పుడు మన దేశం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ వంటి సంస్థల ద్వారా సముద్ర పరిశోధనలో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దశాబ్దాలుగా లోతైన సముద్ర అన్వేషణ అనేది అమెరికా,రష్యా, ఫ్రాన్స్, చైనా, జపాన్ వంటి కొన్ని అగ్రశ్రేణి దేశాల ఆధిపత్యంలో ఉంది. ఈ దేశాలు మాత్రమే సముద్రాల క్లిష్టమైన వాతావరణాన్ని తట్టుకోగల అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయి. లోతైన సముద్రంలో ఉండే అధిక పీడనం, శీతల ఉష్ణోగ్రతలు, పూర్తి చీకటి వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యాధునిక డిజైన్, బలమైన మెటీరియల్స్ అవసరం. ఈ నేపథ్యంలో, భారత శాస్త్రవేత్తలు సాధించిన విజయం ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ ఘనత మన దేశం ఈ అగ్రశ్రేణి దేశాల సరసన నిలవగలదని నిరూపించింది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమేకాకుండా, దేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక దార్శనికతకు ఒక సంకేతం. భూమి ఉపరితలంలో ఉన్నదాదాపు 70 శాతం సముద్రమే అయినా అందులో 5 శాతం కంటే తక్కువ భాగాన్ని మాత్రమే మనం పూర్తిగా అన్వేషించాం. ఈ లోతైన సముద్రాలు అపారమైన ఖనిజ వనరులకు నిలయాలు. వీటిలో ముఖ్యమైనవి చూస్తే మొదటివి పాలిమెటాలిక్ నోడ్యూల్స్. ఈ బంగాళాదుంప ఆకారపు ఖనిజాలు నికెల్, కోబాల్ట్, రాగి మాంగనీస్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి, పునరుత్పాదక ఇంధన సాంకేతికతకు అత్యంత అవసరం. రెండోది హైడ్రోథర్మల్ సల్ఫైడ్‌లు. ఇవి బంగారం, వెండి, రాగి, ఇతర లోహాలతో కూడిన ఖనిజాలు. ఇవి సముద్ర అడుగున ఉన్న అగ్నిపర్వతాల వద్ద ఏర్పడతాయి.చివరువి రేర్ ఎర్త్‌మెటల్స్. ఇవి స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, రక్షణ రంగ పరికరాల తయారీలో కీలకమైనవి. భవిష్యత్తులో ఈ ఖనిజాల కోసం దేశాల మధ్య పోటీ తీవ్రం కానుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఈ వనరుల ప్రాముఖ్యత పెరుగుతున్న దృష్ట్యా, వాటిపై స్వయంప్రతిపత్తిని సాధించడం మనదేశ జాతీయ భద్రతకు, ఆర్థికాభివృద్ధికి అత్యంత కీలకం. ఈలక్ష్యాలను సాధించడానికి ఈ అన్వేషణలు ఒక పునాది వేస్తాయి. భారతదేశం ఇప్పటికే ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ ద్వారా మధ్య హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మైనింగ్ సైట్‌ను కేటాయించుకుంది.ఈ సైట్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి,లోతైన సముద్ర అన్వేషణ, మైనింగ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఈ చారిత్రక ఘనత సాధించడంలో ఫ్రాన్స్‌తో ఉన్న భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. ఫ్రెంచ్ సబ్‌మెర్సిబుల్ సహకారంతో లోతుకు వెళ్లడం, భారతీయ శాస్త్రవేత్తలకు క్లిష్టమైన డీప్‌సీ ఆపరేషన్లలో విలువైన అనుభవాన్ని అందించింది. ఈ సహకారం మన శాస్త్రవేత్తలకు నైపుణ్యాన్ని అందించడమే కాకుండా మన స్వదేశీ ప్రాజెక్టు అయిన మత్స్యఆరువేల సబ్‌మెర్సిబుల్ అభివృద్ధికి కూడా ఉపయోగపడింది. ●

## ప్రజావాక్కు



### అడ్డగోలుగా ఓట్ల తొలగింపు

మనదేశంలో ప్రతీ ఎన్నికల సందర్భంలో ఓటర్ల జాబితాలో నుంచి పేర్ల తొలగింపు లేదా జాబితాలో అత్యధిక ఓట్లుచోటు చేసుకోవటం వివాదాస్పదమవుతోంది. అనేక మంది ఓటరుకార్డు ఉండీ ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవటంతో తిరిగి వెళ్ళిపోవటం పరిపాటి అవుతోంది. ఒక ఓటరుఓటు వేయకుండా తిరిగి వెళ్ళిపోవటం లేదా ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపు వంటివి ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ఈ ఓటర్ల జాబితా నిర్వహణలో దశాబ్దాలుగా విఫలమవుతున్నాయి.ఇప్పుడు వెల్లువెత్తుతున్న ‘ఓట్ చోరీ’ నినాదం ఎన్నికలసంఘం వైఫల్యమేనని చెప్పవచ్చు. ఓట్ల తొలగింపుకు శాస్త్ర పద్ధతి లేకుండా,అడ్డగోలుగా తొలగించటం గర్హనీయం.ఎన్నికల సంఘం ఎన్నికలను సజావుగా సాగించటంపై పెట్టే శ్రద్ధ, ఎన్నికల జాబితాలో అవకతవకలు లేకుండా చూడటంపై పెట్టాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### పర్యాటకరంగం ప్రాముఖ్యత

ఏపిలో ఇటీవల పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కొన్ని జిల్లాలోగల ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాముఖ్యత గల ప్రాంతాలను గుర్తించారు. వాటిలో ప్రత్యేకంగా తీరప్రాంతాల్లో గల చిత్తడి నేలలను కారిడార్ నిర్మాణం చేయాలనే సంకల్పం ఎంతో విలువైనది.దానిలో వెనుకబడిన జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి ఆస్కారం ఉంది. భౌగోళిక సానుకూలత ఉన్న వాటికి తదుపరి చర్యలు వివిధ శాఖల నివేదిక ప్రకారం అంచెలవారీగా జరగాలి. ఈబృహత్ పథకానికి స్థానిక ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించగలరు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### నియామకాలు జరపాలి

సర్కారు కళాశాలల్లో, పాఠశాలల్లో ప్రతి ఏడాది అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం అంటూ పత్రిక ప్రకటనలు చూస్తుంటే నవ్వేస్తుంది. టీచర్ల కొరత ఉన్నా కూడా మోడల్ పాఠశాలల్లో పది ఏండ్లు అయినా ఇంకా ఒక్క నియామకం జరగలేదు. అరకొర జీతాలకు అతిథి అధ్యాపకులను నియమించుకుని ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. ఇలాంటి విద్యతో ప్రపంచం గర్వించేలా తెలంగాణను చేస్తా అంటే నమ్మాలా.

- ప్రశాంత్ గురుడు, గోధుర్, జగిత్యాల

### కనీస పెన్షన్ పెంపు ఇప్పట్లో లేనట్లేనా?

ఇటీవల జరిగిన సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో కనీస పెన్షన్ పెంపు అంశం చర్చకు వచ్చి అధికారికంగా ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా వున్న ఈ.పి.యస్. పెన్షన్ దారులు ఎదురు చూసారు. కానీ కనీస పెన్షన్ పెంపుపై ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడం పైఅంతా నిరాశవ్యక్తం చేస్తున్నారు. ఈ.పి.యస్ 95 పథకానికి చెందిన ఎన్నో వేలమంది పెన్షన్ దారులు ఎప్పటినుంచో కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతంనెలకు రూ.1000గా ఉన్న కనీస పెన్షన్ను రూ. 7,500 పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. మొన్న జరిగిన సిబిటి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు కానీ కనీస పెన్షన్ పెంపుపై ప్రస్తావనే తీసుకురాలేదు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉన్న ‘ఇద్దరు పిల్లల నిబంధన’ను రద్దు చేయడం ఎంతో సముచితమైన నిర్ణయం. ఇప్పటి వరకు ఈ నిబంధన కారణంగా ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారు. దీనివల్ల అనేక మంది సామాన్య ప్రజలు, ప్రజాసేవ చేయాలనే ఆసక్తి ఉన్నవారు వెనుకబడిపోయారు.ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను మరింత విస్తరించింది. ఒక వ్యక్తి కుటుంబ పరిమాణం ఆధారంగా రాజకీయ హక్కులను పరిమితం చేయడం న్యాయబద్ధం కాదని స్పష్టంగా చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కొరతతో ఈ నిబంధన కారణంగా చాలామంది అర్హత కోల్పోయారు.ఇప్పుడు ఈ నిర్ణయంతో సాధారణ ప్రజలు కూడా స్థానిక పాలనలో భాగస్వామ్యం అవ్వగలరు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### కొత్త డ్యాములను నిర్మించాలి


భారత దేశంలో అతిపురాతన నదులు చెరువులు, కుంటలు, వాగుల చెక్ డ్యాములను పునరుద్ధరించి కొత్త డ్యాములను నిర్మించాలి.ఎప్పుడో బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన ఆనకట్టలు శిథిలావస్తకు చేరుకుంటున్నాయి. వర్షాకాలంలో ఈ ఆనకట్టలు తెగిపోవడం వల్ల ముంపు గ్రామాలు మునిగిపోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణం పాత డ్యాంల స్థానంలో కొత్తవి నిర్మించేలా చర్యలు చేపట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

# ట్రంప్ నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

వి.వి.కే.సురేష్

స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో ప్రపంచ దేశాలకు ఆర్థిక నీతి సూత్రాలు వల్లించిన అమెరికా ఆర్థికంగా తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీ సుంకాలతో ఏకపక్ష వాణిజ్య యుద్ధానికి (ట్రేడ్ వార్) తలపడ్డాడు. 2008లో ప్రారంభమైన అమెరికన్‌ఆర్థిక సంక్షోభం నేటికీ కొనసాగుతోంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక సంక్షోభాలు సహజ సిద్ధమని ఎన్నోసార్లు రుజువైంది. సంక్షోభాల ప్రభావానికి ప్రధానంగా గురయ్యేది సామాన్య ప్రజలే, సంపన్నులు కాదు. ఒక వైపు లాభాపేక్ష, దురాశ మరో వైపు తీవ్రస్థాయి యాంత్రీకరణ, ఉపాధి కొరత వంటి కోట్లాది మంది ప్రజల జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.తాజాగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్‌డౌన్‌కు గురైంది. ప్రభుత్వ నిధుల విడుదల ఆగిపోయింది. ఫలితంగా ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయి అక్కడి ఆర్థిక వ్యవస్థ చిక్కుల్లో పడింది. గత కొన్ని నెలలుగా ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ అనేక ప్రకటనలు చేశాడు. అమెరికా అగ్రవాదానికి, పెత్తనానికి సవాళ్లు ఎదురయ్యాయి. డాలర్ ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు ట్రంప్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చైనా, బ్రెజిల్, ఇరాన్ వంటి కొన్ని దేశాలు వెంటనే ధీటుగా స్పందించాయి. ఏకపక్షంగా సుంకాలు విధించడాన్ని అమెరికన్ ఫెడరల్ కోర్టు కూడా తప్పుపట్టింది. ట్రంప్ తీసుకున్న పలు ఏకపక్ష నిర్ణయాల పట్ల అమెరికా ప్రజల నుండి కూడా తీవ్రవ్యతిరేకత వ్యక్తమవుతోంది. భారత్ తమపై అత్యధిక శాతం టారిఫ్‌లు విధిస్తోందని, రష్యా నుండి చమురు దిగుమతులను వెంటనే నిలిపివేయాలని, లేకుంటే మరో 25 శాతం అదనపు సుంకాలు విధిస్తామని, అసలు రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి భారత్, చైనాలే కారణమని ఇలా అనేక ఆరోపణలు ట్రంప్ భారత్ పై వరుసగా చేస్తూనే ఉన్నాడు. వివిధ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు సవ్యంగా జరిగేలా చూసేందుకుగాను గాట్ స్థానంలో 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఒ) ఏర్పడిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఉనికి కూడా నేడు ప్రశ్నార్థకంగా మారిపోయింది. మన దేశంపై ట్రంప్ మొత్తం 50 శాతం దిగుమసుంకాలు విధించడంతో వాణిజ్యంలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది.మరోవైపు అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు. చర్చలు కొనసాగుతున్నాయి. అయితే భారత్‌కు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి వ్యవసాయోత్పత్తులు, పాలపొడి వంటి ఇతర ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి చేయాలని, 140 కోట్లకు పైగా జనాభా కల్గిన ఇండియాలోని భారీ మార్కెట్‌ను చేజిక్కించుకోవాలని అమెరికా తహతహలాడుతోంది. అందుకుగాను సరళమైన సుంకాలతో తమకు అనుమతి



ఇవ్వాలని కొన్ని దశాబ్దాలుగా అమెరికా మన దేశంపై ఒత్తిడి చేస్తోంది. మన ప్రభుత్వం తలొగ్గితే దేశీయ చిన్న,సన్నకారు రైతులు, పాడి రైతుల జీవితాలపై తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడానికి అమెరికా 50 శాతం సుంకాలు విధించడంతో జౌళివస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, వజ్రాలు, స్వర్ణాభరణాలు, పాదరక్షలు, సుగంధ ద్రవ్యాలు,రబ్బర్, రొయ్యలు, చేపలు, ఇతర మత్స్య సంపదతో సహా వీటన్నిటి ఉత్పత్తిలో భాగస్వాములైన కొన్నిలక్షల మందిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ట్రంప్ సుంకాల దెబ్బకు పెద్ద ఎత్తున ఎగుమతులు ఆగిపోతున్నాయి. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా అభివృద్ధి చేస్తానని, తయారీ రంగంలో దేశాన్ని మేటిగా నిలుపుతానని, అన్నింటా అమెరికాయే ఫస్ట్ అని నినదిస్తూ, శ్వేతజాతి దురహంకారాన్ని రెచ్చగొట్టిరెండో దఫా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ పెట్రేగిపోతున్నాడు. భారత్‌పైనే గాక బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో, కెనడా తదితర దేశాలపై భారీ సుంకాలు విధించి అమెరికా మళ్లీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని, ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి చేస్తున్న యత్నాలు అంతర్జాతీయ వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. అమెరికాలో విడుదలయ్యే మన సినిమాలపైన 100 శాతం, ఫార్మాకు సంబంధించి బ్రాండెడ్ ఔషధాలపై 100శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే మన దేశం ఎక్కువగా జనరిక్ మందులను ఎగుమతి చేస్తుండటంవల్ల ప్రస్తుతానికి పెద్ద ప్రమాదం తప్పింది. అలాగే మన కలపపై 10 శాతం, ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలు మోపుతామని చెప్పారు. అమెరికా జారీ చేసే హెచ్1బి వీసాలపై ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధించారు. అన్ని రంగాల సంస్థలు కృత్రిమ మేధ (ఏ.ఐ) సాంకేతికతను వినియోగించడంపైన దృష్టి సారించాయి. ఐ.టి రంగ నిపుణులకు ఇది పెద్ద పిడుగు లాంటి వార్త. హెచ్ 1బి వీసాల సహాయంతో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి పలు ఐ.టి కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేస్తాయి. సుమారు 70 శాతం మంది భారతీయులే ఉంటారు. ఇప్పుడు కొత్త ధరఖాస్తుదారులు లక్ష డాలర్ల రుసుం చెల్లించాల్సి ఉంటుంది. గత సంవత్సర కాలంలో హెచ్ 1బి వీసాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం గమనార్హం. ట్రంప్ నిలకడలేని నిర్ణయాలవల్ల అనేకమంది యువత భవిష్యత్ అగమ్యగోచరంగా వుంది. హెచ్1 బీ వీసా ధరఖాస్తుల ఫీజు పెంపుదలకు వ్యతిరేకంగా పలు సంస్థలు, యూనివర్శిటీ ప్రొఫెసర్లు అమెరికాలోని న్యాయస్థానంలో ఇటీవల దావాదాఖలు చేయడం జరిగింది. ఏ దేశంతోనైనా వాణిజ్యపరమైన సంబంధాలు, ఒప్పందాలు పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికగానే జరగాలి. ట్రంప్ నిర్ణయాలు అమెరికాకు నష్టం కలిగిస్తాయని ఆయుధ తదితర పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళనవ్యక్తం చేయటంతో పెంటగన్ సూచనపై కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను ఉద్యోగాలలోకి తీసుకోవచ్చునని మినహాయింపు ఇవ్వడం కొంత మేరకు ఊరట కలిగించేదే. భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారయితే, అది ఎంత వరకూ మన దేశ ప్రయోజనాలను కాపాడేలా ఉంటుందో చూడాలి. స్వతంత్రమైన విదేశాంగ, వాణిజ్య విధానాలను భారత్ గతంలో అనుసరించేది. కానీ గత పన్నెండు సంవత్సరాలుగా మనప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానాల్లో వచ్చిన పెనుమార్పులు మన స్వతంత్రతనుదెబ్బతీస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మన ప్రభుత్వ ఆలోచనలు,అనుసరిస్తున్న విధానాలు వెంటనే మార కపోతే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని గ్రహించాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికాలో మిన్నంటిన దీపావళి వేడుకలు



న్యూయార్క్, అక్టోబరు 17: అమెరికాలో దీపావళి సంబరాలు మిన్నంటాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈ వెలుగుల పండగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేయర్లు, రాష్ట్ర గవర్నర్లు వంటి ప్రముఖ అమెరికన్ రాజకీయ నేతలు పాల్గొని, ప్రవాస భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సమాజం అమెరికా అభివృద్ధికి అందిస్తున్న సేవలను వారు ప్రత్యేకంగా కొనియాడారు. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ తన అధికారిక నివాసమైన గ్రేసీ మాన్షన్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూయార్క్ నగర సాంస్కృతిక, ఆర్థిక ప్రగతిలో భారతీయ సమాజం పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని అన్నారు. భారత కాన్సులేట్ జనరల్ తరఫున ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ కాన్సుల్ జనరల్ విశాల్ జయేష్‌భాయ్ హర్ష్.. వెలుగు, ఆశ, ఆనందానికి ప్రతీకైన దీపావళి సందేశాన్ని అందరికీ తెలియజేశారు. మరోవైపు న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ ఫ్లషింగ్‌లోని శ్రీ స్వామినారాయణ మందిరంలో జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రవాస భారతీయులకు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు గవర్నర్‌కు కాన్సులేట్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఫ్లోరిడాలోని టల్లాహస్సీలో ఉన్న ఫ్లోరిడా క్యాపిటల్‌లో మొట్టమొదటిసారిగా దీపావళి సంబరాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర అధికారులు, ప్రవాస భారతీయ ప్రముఖులు పాల్గొన్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో కూడా దీపావళి శోభ వెల్లివిరిసింది. హ్యూస్టన్ సిటీ హాల్‌లో మేయర్ జాన్ విట్‌మిర్‌తో కలిసి భారత కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ వేడుకల్లో పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే ఈ పండగను సిటీ హాల్‌లో నిర్వహించినందుకు మేయర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన కథక్ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బీహార్‌లో మళ్లీ గెలుస్తాం

## - నితీశ్ నేతృత్వంలోనే ఎన్నికల బరిలోకి ఎన్డీయే

## - ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నాం: అమిత్‌షా



పాట్నా, అక్టోబరు 17: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా భారీ మెజారిటీతో గెలువబోతున్నాం, మళ్లీ ఎన్‌డియే ప్రభుత్వం ఏర్పడబోతుందని కేంద్ర హోంమంత్రి, బిజెపి అగ్రనేత అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారంనాడు శరణ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈసారి బీహార్ ప్రజలకు నాలుగు దీపావళి పండగలు జరుపుకొనే అవకాశం వచ్చింది. శ్రీరాముడు అయోధ్యకు తిరిగివచ్చినందుకు మొదట దీపావళి చేసుకుంటారు. ఆ తర్వాత ప్రభుత్వ పథకం కింద మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేసినప్పుడు రెండోది, జిఎస్‌టిపై 5శాతానికి తగ్గించినప్పుడు మూడో దీపావళి. ఇక నవంబర్ 14న ఓట్ల లెక్కింపు రోజు నాలుగో దీపావళిని జరుపుకొంటారు. ఎన్‌డియేకు మోడీ ప్రధాన ఆకర్షణ అయినా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోనే బిహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు షా వెల్లడించారు. లాలూ, రబ్రీదేవి జంగిల్‌రాజ్ పాలనకు వ్యతిరేకంగా నితీశ్ పోరాడాడని గుర్తు చేశారు. బీహార్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేశారని కొనియాడారు. ప్రధాని మోడీ గత 11 ఏళ్లుగా బీహార్ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని వివరించారు. ఎన్‌డియే ప్రభుత్వం ఏర్పాటు కాకముందు బీహార్‌లో వలసలు, దోపిడీలు, హత్యలు, కిడ్నాప్‌లు సాధారణంగా ఉండేవని గుర్తుచేశారు. మరోవైపు గ్యాంగ్ స్టర్ మహ్మద్ శాబుద్దీన్ కుమారుడు ఒసామాకు ఆర్‌జెడి టికెట్ కేటాయించడం పట్ల అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అభ్యర్థులను బరిలో దింపి బీహార్ ప్రజల భద్రతకు ఎలా హామీ ఇస్తారని ప్రశ్నించారు. అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, మహాఘట్ బంధన్ పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ పాలనను చూసిన బీహార్ ప్రజలు, మళ్లీ తమ రాష్ట్రంలో మహాఘట్ బంధన్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మిత్రపక్షాలను తక్కువగా చూస్తుందని దుయ్యబట్టారు. ఇతర పార్టీలను తక్కువ చేసి చూడడం వల్ల కాంగ్రెస్ కూడా చిన్నదిగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఉన్న ఈ అహంకారమే ఆ పార్టీని బీహార్ నుంచి బెంగాల్ వరకు అన్ని రాష్ట్రాలలో పట్టును కోల్పోయేలా చేసిందన్నారు. అంతకుముందు బీహార్‌లోని ఎన్‌డియేలో చీలికలు ఉన్నాయనే ఊహాగానాలను కేంద్ర హోంమంత్రి, అమిత్ షా తోసిపుచ్చారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డియే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాతే బిజెపి, దాని మిత్రదేశాలు సిఎం అభ్యర్థిని నిర్ణయిస్తాయని వెల్లడించారు. ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా కీలక విషయాలను వెల్లడించారు. 'ఎన్నికల ఫలితాల తర్వాతే సిఎం అభ్యర్థిని నిర్ణయిస్తాం... నితీశ్ కుమార్ మళ్లీ బీహార్ ముఖ్యమంత్రి అవుతారా? లేదా? అని నిర్ణయించేది నేను కాదు. ప్రస్తుతానికి, మేము నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల బరిలో దిగుతున్నాం. ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్‌డియే పక్షాలన్నీ కలిసి కూర్చుని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తాయి. 2020 ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోడీని నీతీశ్ కలిశారు. జెడియు కంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్న బిజెపికి చెందిన అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కానీ తాము ఎల్లప్పుడూ కూటమిని గౌరవించాం. నితీశ్ కుమార్ సంపాదించుకున్న గౌరవం, ఆయన సీనియారిటీ ఆధారంగా ఆయనకే బీహార్ పగ్గాలు అప్పగించాం' అని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాట్నా పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను కలిశారు. బీహార్‌లో తాజా రాజకీయ పరిస్థితులపై దాదాపు 15 నిముషాలపాటు చర్చించారు. ఈ భేటీలో జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, బిజెపి సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## 2,000 తోమహాక్ క్షిపణులతో

# పుతిన్‌పై గురి!

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్, అక్టోబరు 17: ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను నయానో, భయానో ఒప్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఉక్రెయిన్‌కు దీర్ఘశ్రేణి తోమహాక్ క్షిపణులు రెండు వేల వరకు అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పుతిన్‌తో ఫోన్‌కాల్ నేపథ్యంలో ఈ విషయంపై స్వయంగా ఆయనతో చర్చించినట్లు తెలిపారు. పుతిన్‌తో ఫోన్‌కాల్ విషయంపై విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు తోమహాక్‌లు అందించవద్దంటూ పుతిన్ మిమ్మల్ని కోరారా? అని ఓ రిపోర్టర్ ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ.. 'ఉక్రెయిన్‌కు దయచేసి తోమహాక్‌లు ఇవ్వండి. నేను దాన్ని అభినందిస్తున్నా' అని పుతిన్ అంటాడు అని మీరు అనుకుంటున్నారా? అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తర్వాత మీ ప్రత్యర్థికి 2 వేల తోమహాక్ క్షిపణులు ఇస్తే మీకు అభ్యంతరం ఉంటుందా? అని తాను పుతిన్‌ను ప్రశ్నించానని తెలిపారు. దీనిని పుతిన్ నుంచి బలమైన వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. 'నేను నిజంగా అలాగే అన్నాను. ఈ ఆలోచన పుతిన్‌కు నచ్చలేదు. తోమహాక్ అతి దారుణమైన, అతి విధ్వంసకర ఆయుధం. అలాంటి దీర్ఘశ్రేణి ఆయుధం తమపై కాల్పులు జరపాలని ఎవరూ కోరుకోరు' అని ట్రంప్ అన్నారు. ట్రంప్‌తో ఫోన్‌కాల్‌లో ఈ తోమహాక్ క్షిపణుల గురించి పుతిన్ మాట్లాడారని క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషాకోవ్ పేర్కొన్నారు. అవి ఉక్రెయిన్‌కు అందించడంతో.. అమెరికా-రష్యా సంబంధాలు దెబ్బ తింటాయని పుతిన్ ఉద్ఘాటించినట్లు తెలియజేశారు.

ఇక, పుతిన్‌తో అద్భుతమైన సంభాషణ జరిగిందంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా వివరించారు. మరికొన్ని రోజుల్లో హంగరీ రాజధాని బుడాపెస్ట్‌లో పుతిన్‌తో భేటీ కానున్నట్లు తెలిపారు. ఇక్కడి చర్చల్లోనైనా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగింపునకు అడుగులు పడాలని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

## డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పు: సుప్రీంకోర్టు ఆందోళన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17: డిజిటల్ అరెస్టులు ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎంచుకొన్న కొత్త పంథా ఇదే. దీని పేరు చెప్పి అవతలి వ్యక్తులను భయాందోళనకు గురిచేస్తూ పెద్ద మొత్తంలో సొమ్ములు కాజేస్తున్నారు. దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. తాజాగా ఈ మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సుమోటోగా తీసుకున్న ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సిబిఐలకు వారి స్పందన తెలపాలని న్యాయస్థానం ఆదేశించింది. హర్యానాలోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌కి ఫిర్యాదు పత్రం రాశారు. తనను డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారన్నారు. రూ.కోటి ఇస్తే అరెస్టు నుంచి బయటపడొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారని, కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు చూపించి సొమ్ములు కాజేయడాన్ని సిజెఐతో సహా సీనియర్ న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు.

# హెచ్ - 1 బి ఫీజు పెంపుపై యుఎస్ ఛాంబర్ సవాల్





## అధ్యక్షుడు ట్రంప్‌కు మరో సమస్య

## ఫీజు హెచ్చింపు పూర్తిగా చట్ట విరుద్ధం

వాషింగ్టన్, అక్టోబర్ 17: హెచ్1బీ వీసా విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. హెచ్ 1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడాన్ని సవాల్ చేస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం వాషింగ్టన్‌లోని జిల్లా కోర్టులో ట్రంప్ ప్రభుత్వంపై దావా వేసింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఫీజు పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇది అమలైతే అమెరికన్ కంపెనీలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తన పిటిషన్‌లో పేర్కొంది. "ఈ నిర్ణయం వల్ల కంపెనీలు తమ కార్మిక వ్యయాలను విపరీతంగా పెంచుకోవాల్సి వస్తుంది. లేదంటే దేశీయంగా ప్రత్యామ్నాయం లేని అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులను నియమించుకోవడం తగ్గించుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది అమెరికా ఆర్థిక ప్రత్యర్థులకు మేలు చేకూర్చే ప్రమాదకరమైన విధానమని అభిప్రాయపడింది. ఈ ఫీజు వల్ల అమెరికా కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను నియమించుకోవడం చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు ఈ నిర్ణయాన్ని ట్రంప్ ప్రభుత్వం గట్టిగా సమర్థిస్తోంది. అమెరికన్లకే ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ఫీజును తీసుకొచ్చినట్లు ట్రంప్ గతంలో తెలిపారు. ఈ విధానం వల్ల కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించు కోవడానికి వెనకాడుతాయని, బదులుగా అమెరికన్ గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటాయని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ వివరించారు. హెచ్1బీ నిబంధనలపై ట్రంప్ సర్కారుకు ఇది రెండో పెద్ద న్యాయ పరమైన సవాలు. ఈ నెల 3న కూడా కొన్ని యూనియన్లు, విద్యాసంస్థలు కలిసి కాలిఫోర్నియా కోర్టులో దావా వేశాయి. ఈ వివాదంపై గందరగోళం నెలకొనడంతో వైట్ హౌస్ గతంలోనే స్పష్టతనిచ్చింది. లక్షడాలర్ల ఫీజు వీసా కోసం దరఖాస్తు చేసుకునే కొత్తవారికి మాత్రమే.

## ఏకకాలంలో భారత్, అఫ్ఘాన్‌తో యుద్ధానికి సిద్ధం

### పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్



ఇస్లామాబాద్, అక్టోబరు 17: భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్ఘానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేసారు. తాలిబాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. ఖ్వాజా ఆసిఫ్ టివి ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్నకు ఎదురుకాగా.. 'అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను' అని చెప్పారు. అప్పుడే భారత్ గురించి నోరు పారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్ఘాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. 'వారి వల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారి ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలి' అని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లో ఇరు దేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే.

# ఆ అధికారుల ఇళ్లల్లో కరెన్సీ కట్టలు

### - సిబిఐ సోదాలు.. భారీగా నగదు సీజ్ - బంగారు ఆభరణాలు, కార్లు స్వాధీనం
### - పంజాబ్‌లో డిఐజి ఇంట్లో రూ.5 కోట్ల నగదు - ఎన్‌హెచ్ ఇఇ నివాసంలో రూ.2.62 కోట్లు లభ్యం



న్యూఢిల్లీ, అక్టోబరు 17: పంజాబ్‌లో లంచం తీసుకుంటూ పట్టుబడిన డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్, ఎన్‌హెచ్‌ఐడిసిఎల్ ఇఇ మైస్నం రితేన్ కుమార్ సింగ్ ఇళ్లలో సిబిఐ అధికారులు సోదాలు చేశారు. కళ్లు చెదిరేలా ఆ అధికారుల ఇళ్లలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. డిఐజికి సంబంధించి పంజాబ్, చండీగఢ్‌లలో భుల్లార్ నివాసాల్లో సుమారు 5 కోట్ల నగదు, కిలోన్నర బంగారు ఆభరణాలు, స్థిరాస్తుల డాక్యుమెంట్లు, రెండు లగ్జరీ వాహనాల తాళాలు, 22 లగ్జరీ గడియారాలు లభ్యమయ్యాయి. లాకర్ తాళాలు, 40 లీటర్ల దిగుమతి చేసిన మద్యం, డబుల్ బ్యారెల్ గన్, పిస్టల్, రివాల్వర్, ఎయిర్‌గన్‌తో సహా తుపాకులు, మందుగుండు సామగ్రిని సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అటు జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఐసిడిఎల్) ఎగ్జికూటివ్ డైరెక్టర్ మైస్నం రితేన్ కుమార్ సింగ్‌కు సంబంధించి గువహటి, ఘజియాబాద్, ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో సిబిఐ అధికారులు సోదాలు చేశారు. లెక్కల్లో చూపని రూ.2.62 కోట్ల నగదు, భూములు, 20 అపార్ట్‌మెంట్లకు సంబంధించిన దస్త్రాలు లభించాయి. నిందితుడు, అతని కుటుంబ సభ్యుల పేరు మీదు ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో తొమ్మిది ప్రీమియం అపార్ట్‌మెంట్ యూనిట్లు, ఒక ప్రీమియం ఆఫీస్ స్థలం, మూడు నివాస ప్లాట్లు, బెంగళూరులో లగ్జరీ అపార్ట్‌మెంట్, నివాస ప్లాట్, గువహటితో నాలుగు అపార్ట్‌మెంట్లు, రెండు నివాస ప్లాట్లు, ఇంఫాల్ వెస్ట్‌లో వ్యవసాయ భూమి, రెండు హోమ్‌స్టెడ్ ప్లాట్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఆరు హై-ఎండ్ లగ్జరీ కార్లు, లక్షల విలువైన రెండు ఖరీదైన గడియారాలను కూడా సిబిఐ అధికారులు సీజ్ చేశారు.

# సంక్షిప్తంగా..

## ముత్తాఖీ ప్రెస్‌మీట్‌కు మహిళా జర్నలిస్టులు



వాషింగ్టన్, అక్టోబరు 17: ఇటీవల భారత్‌కు వచ్చిన అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉద్దేశపూర్వకంగానే మహిళలు పాల్గొనకుండా నిషేధం విధించారంటూ విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. తర్వాత ఆయనే స్వయంగా తన ప్రెస్‌మీట్‌కు రావాల్సిందిగా మహిళా జర్నలిస్టులను ఆహ్వానించారు. దీనిపై తాజాగా అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు సిడ్నీ కామ్లేజర్ డోవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. మహిళల సమాన హక్కుల కోసం ఎదురొడ్డి నిలబడిన జర్నలిస్టులను చూస్తూ సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. కామ్లేజర్ డోవ్ భారత్‌లోని మహిళా జర్నలిస్టులను ప్రశంసిస్తూ.. భారత్‌కు చెందిన మహిళా జర్నలిస్టులు తమ సమాన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారన్నారు.

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఇంటికి బాంబు బెదరింపు

చెన్నై, అక్టోబరు 17: భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం శుక్రవారం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్ హెచ్చరికతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే, క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఈ బెదిరింపు కేవలం ఉత్తిదేనని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చెన్నైలోని ఎస్టేట్ పోలీస్ స్టేషన్‌కు ఈ రోజు ఒక ఈమెయిల్ వచ్చింది. నగరంలోని మైలాపూర్ ప్రాంతంలో ఉన్న ఉపరాష్ట్రపతి నివాసంలో బాంబు పెట్టినట్లు ఆ మెయిల్‌లో ఉంది. ఈ హెచ్చరికను ఉన్నతాధికారులు అత్యంత తీవ్రంగా పరిగణించారు. వెంటనే సీనియర్ పోలీసు అధికారులు, బాంబ్ డిటెక్షన్ నిపుణులు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే, విచారణలో ఒక ఆసక్తికర విషయం బయటపడింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఈ ఏడాది సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన బెదిరింపు వచ్చిన మైలాపూర్‌లోని ఇంటిని దాదాపు ఏడాది క్రితమే ఖాళీ చేసినట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం ఆయన చెన్నైలోని అత్యంత కీలకమైన పోయెస్ గార్డెన్ ప్రాంతంలో ఉంటున్నారు.

## ఏడువేల కిలోమీటర్ల వేగంతో 'ధ్వని' క్షిపణి

న్యూఢిల్లీ, అక్టోబరు 17: రక్షణ రంగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది. హైపర్ సోనిక్ క్షిపణులపై ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ (హెచ్‌జివి) 'ధ్వని ' పరీక్షలను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిఆర్‌డిఓ ప్రయత్నిస్తున్నది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై భారత రక్షణ రంగం దృష్టి సారిస్తోంది. 2025 డిసెంబర్ నాటికి హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్ ధ్వని పరీక్షలను పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. బ్రహ్మోస్ ఆపరేషన్ సింధూర్‌లో వినియోగించిన శక్తివంతమైన క్షిపణి బ్రహ్మోస్ భారతదేశం , రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఒక ఒక సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్. దీనిని భూమి, సముద్రం , గాలి నుండి ప్రయోగించవచ్చు. అంతే కాదు,ఇది అత్యంత వేగవంతమైన , శక్తివంతమైన క్షిపణి వ్యవస్థలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

ధ్వనివేగానికి మూడు రెట్లు వేగాన్ని కలిగి ఉంది, దాని పరిధి 300 కిలోమీటర్ల వరకు ఉంటుంది.

## సైనిక స్థావరంపై ఉగ్రవాదుల దాడి



గువాహతి, అక్టోబరు 17: ఈశాన్య రాష్ట్రం అసోంలో ఉద్రిక్తత నెలకొంది. భారత సైనిక స్థావరం లక్ష్యంగా ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. 24 గంటల వ్యవధిలోనే ఇది రెండో దాడి కావడం ఆందోళన కలిగిస్తోంది. టిన్‌సుకియా జిల్లాలోని కకోపథార్ పట్టణంలో ఉన్న 19 గ్రెనేడియర్స్ యూనిట్‌కు చెందిన ఆర్మీ క్యాంప్‌పై శుక్రవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగింది. గుర్తుతెలియని దుండగులు క్యాంప్‌పైకి గ్రెనేడ్లు విసిరి, కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. స్థానిక కథనాల ప్రకారం అర్ధరాత్రి 12:15 గంటల ప్రాంతంలో మొదలైన కాల్పులు దాదాపు అరగంట పాటు కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ దాడి వెనుక యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం ఇండిపెండెంట్ (ఉల్ఫాఐ) హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని మన్‌మావ్‌లో అస్సాం రైఫిల్స్ దళాలపై ఉల్ఫాఐ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినారు.

# గుజరాత్ కొత్త మంత్రివర్గం ప్రమాణం

## కొత్త కూర్పులో 26 మంది..

## క్రికెటర్ జడేజా భార్యకు కేబినెట్ బెర్త్

## ఉప ముఖ్యమంత్రిగా హర్ష్ రమేష్ భాయ్



అహ్మదాబాద్, అక్టోబరు 17: గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. 26 మంది సభ్యులతో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసింది. శుక్రవారం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కొత్త మంత్రులతో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గంలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా కు కూడా చోటు దక్కింది. ఆమె కూడా ఇవాళ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా తన కూతురుతో కలిసి హాజరయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మంత్రులంతా నిన్న మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వారి రాజీనా మాలను ఆమో దిం చారు. అనంతరం సీఎం భూపేంద్ర పటేల్ నిన్న రాత్రి గవర్నర్‌ను కలిశారు. మంత్రుల రాజీనామాలను అధికారికంగా గవర్నర్‌కు సమర్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. గుజరాత్ ఉప ముఖ్యమంత్రి గా బీజేపీ నేత హర్ష్ రమేష్‌భాయ్ సంఘవీ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. గుజరాత్ మంత్రివర్గం పునర్వవస్థీకరణలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా 16 మంది రాష్ట్ర మంత్రులు గురువారం రాజీనామా చేశారు. సంఘవితో పాటు బీజేపీ నేతలు స్వరూజ్‌జీ ఠాకోర్, ప్రవీణ కుమార్ మాలి, రుషీకేశ్ పటేల్, దర్శన్ వాఘేలా, కున్వర్‌జీ బవలియా, రివబ జడేజా, అర్జున్ మోద్వాడియా, పర్సోత్తమ్ సోలంకి, జితేంద్ర వాఘాని, ప్రఫుల్ పాన్‌షేరియా, కునుభాయ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్న ఆచార్య దేవ్‌వ్రత్, ముఖ్యమంత్రి పటేల్ సమక్షంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. గుజరాత్ 6వ ఉప ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన వ్యక్తి సంఘవి. కాంగ్రెస్ నేత చిమన్‌భాయ్ పటేల్ తొలి ఉప ముఖ్యమంత్రిగా 1972 నుంచి 73 వరకూ పనిచేశారు.

పటేల్‌తో పాటు కాంగ్రెస్ మరో నేత కాంతిలాల్ ఘాయ్ ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రిగా అప్పటి ముఖ్యమంత్రి ఘన్‌శ్యామ్ ఓజా మంత్రివర్గంలో పనిచేశారు. మూడో ఉప ముఖ్యమంత్రిగా బీజేపీ నేత కేశూభాయ్ పటేల్ 1990 మార్చి నుంచి అక్టోబర్ నుంచి వరకూ అప్పటి సీఎం చిమన్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో పనిచేశారు. పటేల్ సైతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1995 మార్చి నుంచి అక్టోబర్ వరకూ, తిరిగి 1998 మార్చి నుంచి 2001 వరకూ పనిచేశారు.

## ప్రైవేటు కొరియర్లకు దీటుగా ఇండియాపోస్ట్ సేవలు!

న్యూఢిల్లీ,అక్టోబరు 17: భారత తపాలా శాఖ తన సేవలను ఆధునికీకరించే దిశగా ఒక భారీ సంస్కరణలు తెస్తోంది. ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు దీటుగా, దేశంలో ఏ మూలకైనా కేవలం 24 గంటల్లో పార్శిళ్లను చేరవేసే కొత్త విధానాన్ని తీసుకురానుంది. 2026 జనవరి నాటికి ఈ సరికొత్త స్పీడ్ డెలివరీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం ఇండియా పోస్ట్ ద్వారా వేగంగా పంపినా, పార్శిల్ చేరడానికి మూడు నుంచి ఐదు రోజుల సమయం పడుతున్న సంగతి తెలిసిందే. మంత్రి సింధియా మరిన్ని వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని మెట్రో నగరాలు, రాష్ట్ర రాజధానుల్లో 48 గంటల్లో గ్యారెంటీ డెలివరీ సేవలను కూడా 2026 జనవరి నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాకుండా, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈకామర్స్ సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి ఈ సంస్థలకు చెందిన వస్తువులను వినియోగదారుల ఇళ్లకు చేర్చే లాస్ట్‌మైల్ డెలివరీ సేవలను కూడా ఇండియా పోస్ట్ అందిస్తుందని ఆయన వివరించారు. దాదాపు రెండు నెలల విరామం తర్వాత అమెరికాకు అన్ని రకాల అంతర్జాతీయ పోస్టల్ సేవలను అక్టోబర్ 15 నుంచి తపాలా శాఖ తిరిగి ప్రారంభించింది. దేశవ్యాప్తంగా సుమారు 1,64,999 పోస్టాఫీసులతో ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటి.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## పిడిఎఫ్ నిల్వలు అక్రమ రవాణా అడ్డుకట్టకు టెస్టింగ్ కిట్లు: జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం అక్టోబర్ 17(ప్రభాతవార్త** :జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా లను అరికట్టడానికి 45 ర్యాపిడ్ మొబైల్ టెస్టింగ్ కిట్టులను అందజేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా లను అరికట్టుటలో భాగంగా ప్రభుత్వం మన జిల్లాకి 45 ర్యాపిడ్ మొబైలు టెస్టింగ్ కిట్స్ ని అందించుట జరిగింది. వాటిని శుక్రవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అందరూ పౌర సరఫరాల ఉప తహశీల్దార్లకు ర్యాపిడ్ కిట్టులను అందజేయడం జరిగిందన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ / రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సంబందిత పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు ర్యాపిడ్ మొబైలు టెస్టింగ్ కిట్ లను వినియోగించి తనిఖీ చేయాలన్నారు. రాపిడ్ కిట్ లోని రసాయన ద్రావణాలను బియ్యం పైన చల్లితే బియ్యంలో ఫోర్టిఫీడ్ గుళికలు ఉన్న యెడల అవి ఎరుపు



రంగులో మారుతాయని, అలా మారితే పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ / రవాణా అని నిర్ధారణ చేసుకుని పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు కేసు నమోదు చేయాలన్నారు.

# నేడు ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం..

### హాజరుకానున్న మంత్రులు అచ్చెన్నాయుడు, శ్రీనివాస్ వర్మ, రామానాయుడు, సుభాష్ తదితరులు.

### ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు ప్రభాతవార్త** : పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఘనంగా జరగనుంది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్ , పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. కార్యక్రమానికి సంబంధించి భారీ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లు పనులను శుక్రవారం మంత్రి రామానాయుడు దగ్గరుండి స్వయంగా చూసుకున్నారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా ఉదయం 9 గంటలకు మంత్రిగారి కార్యాలయం నుంచి భారీ ఊరేగింపుగా పూలపల్లి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి ఏఎంసీ సభా ప్రాంగణానికి ఊరేగింపుగా చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. కమిటీ పాలకవర్గ చైర్మన్ గా కోడి విజయభాస్కర్, డైరెక్టర్లుగా దాసరి రత్నం రాజు, కలిదిండి రామచంద్ర రాజు, బిట్ట లక్ష్మీనారాయణ, జద్దు లక్ష్మీ తులసి అమ్మాజీ, సాన బోయిన శ్రీనివాసరావు, రాయి శ్రీనివాస్, నీలం నారాయణమూర్తి ( తాతాజీ), కొప్పిశెట్టి జ్వాలా, గుబ్బల లక్ష్మి, వాసా భ్రమరాంబ, కొక్కిరమెట్ల అమ్మాజీ, గరికపాటి రాజేశ్వరి, కారువల్లి వీర వెంకట లక్ష్మీ కనకదుర్గ, పెనుమత్స సత్యనారాయణ రాజు, నూటుకుర్తి విజయ కుమారి తదితరులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో పాటు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్, పాముల రజిని, మామిడి శెట్టి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరు-నౌడూరు ప్రధాన రహదారి మహర్దశ,ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర-ప్రభాతవార్త** :మండలంలోని పాలమూరు నుండి నౌడూరు వరకు ప్రధాన రహదారికి మహర్దశ పట్టణ అన్నట్లు, రహదారి అభివృద్ధి పనులు రూ.2.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు. శుక్రవారం మండలంలోని పాలమూరులో "పల్లె పల్లెకు పితాని" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నదని పితాని తెలిపారు. గ్రామంలోని త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.20 లక్షలతో ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు హరిజన స్మశాన వాటికకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు. డ్రైనేజీ, సీసీ రోడ్లను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల



సంఖ్య పెంచాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాణాసంచా వర్తకులు తగు జాగ్రత్తలు పాటించాలి, తాసిల్దార్ రాజ్ కిషోర్

**మొగల్తూరు అక్టోబర్17(ప్రభాతవార్త):** బాణాసంచా వర్తకులు తగు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ సూచించారు. దీపావళి పం డుగను పురస్కరించుకుని బాణా సంచా విక్రయదారులు ఏర్పాటు చేసే దుకాణ స్థలాలను శు క్రవారం ఆయన పరిశీలిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా విక్రయాలకు ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా వ్యాపారులు నిర్వహించాలన్నారు. జాతీయ రహదారిని అనుకుని ఉన్న కుళాయి చెరువు వద్ద ఖాళీ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని ప్రతీ దుకాణం వద్ద ఇసుక, నీరు సిద్ధంగా ఉం చుకోవాలన్నారు. అగ్ని



మాపక, రెవెన్యూ, పోలీస్ అధికారుల సూచనలు పాటించాలని తహసీల్దార్ సూచించారు. ఆయన వెంట ఫైర్ ఆఫీసర్ బాస్కర్, ఆర్ఎ రూజ్వెల్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి డాక్టర్ గీతాబాయి

**మొగల్తూరు అక్టోబర్ 17 ( ప్రభాతవార్త)** మొగల్తూరు శ్రీ పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ గీతాబాయి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చేరినల్ వ్యాధులు గురించి తీసుకుంటున్న జాగ్రత్త చర్యలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ స్ట్రైక్ లో ఉన్నందున మిగిలిన సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా ఆదేశించారు. ఆస్పత్రి డాక్టర్ హీనా, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు, బాలికలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు.

**ఏలూరు ప్రభాతవార్త :** స్థానిక గవరవరం సెంటెన్స్ మహిళా కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి జిల్లా కలెక్టరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో వివిధ రకాలు పోటీల్లో గెలుపొందిన 14 మంది బాలికలకు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు. లావూరి హిమబిందు తల్లితండ్రులు ఆక్వా చెరువుల్లో పనిచేయటం వలన చదువును మధ్యలో మానేశానని, అంగన్వాడి టీచర్ల ప్రోత్సాహంతో తిరిగి నేను పదవతరగతిలో చేరానని, నేను పోలీసు అధికారి గాని డాక్టరు కావాలి అనుకుంటున్నానని తన విజయగాథను తెలిపింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బాలికకు శాలువా కప్పి, ప్రశంశాపత్రం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఇటువంటి వారిని గుర్తిస్తే ఇదే రకంగా తిరిగి బడుల్లో చేర్పించడం జరుగుతుందని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టరు అన్నారు.



## ఇలపర్రులో మానవతా వెలుగు

### పితాని చేతుల మీదుగా 82,000 చెక్కు అందజేత:



**పెనుగొండ అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** ఇలపర్రు గ్రామంలో ఈ రోజు ఒక హృదయాన్ని తాకే సంఘటన జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా షేక్ లాల్బి వలి గారికి ?82,000 చెక్కును అందజేశారు. ఈ చెక్కును ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ స్వయంగా ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేయడం విశేషం.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు పాతపాటి సూరిబాబు, నూకల దుర్గాప్రసాద్, చికెలే కృష్ణబాబు, అలాగే ఇలపర్రు సహకార సంఘం చైర్మన్ కేతా సత్తిబాబు పాల్గొన్నారు. అందరూ కలిసి లాల్బి వలి గారికి మద్దతుగా నిలిచారు, ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంత ఊరటను కలిగించనుంది.ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, "ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించడం మా బాధ్యత," అని తెలిపారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే మద్యం అమ్మకాలు - ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య

**చాట్రాయి, అక్టోబర్ 17, ప్రభాతవార్త** : నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం షాపులలో ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేయించి, అమ్మకాలు పూర్తిగా స్కాన్ విధానంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య తెలిపారు. శుక్రవారం మండలంలో వైన్ షాపులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మద్యం యొక్క నాణ్యత, తయారీ వివరాలు, మరియు లైసెన్సు స్థితి గురించి వినియోగదారులు సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఇది నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడమే కాకుండా, పారదర్శకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఎక్సైజ్ సిబ్బందిని మద్యం షాపుల వద్ద యాప్ వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, అమలు చేయని షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి కొనుగోలు చేయడం ద్వారా నాణ్యమైన మద్యం పొందగలరని, వినియోగదారులకు ఈ యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, డెమో కార్యక్రమాలు, మరియు పబ్లిక్ అవగాహన ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మద్యం విక్రయ వ్యవస్థలో సాంకేతికతను వినియోగించడం ద్వారా అక్రమ రవాణా, నకిలీ సీసాలు, మరియు అక్రమ నిల్వలపై నియంత్రణ సాధ్యమవుతుందని ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు అన్ని మద్యం షాప్ లు మరియు విక్రేతలు యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, మరియు వినియోగదారులు కూడా నకిలీ మద్యం కనిపించినపుడు టోల్ ఫ్రీ నంబర్ 14405 లేదా 9440902462కు సమాచారం ఇవ్వాలని సూచించారు. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## బాలికలు గుర్తు తెలియని వ్యక్తుల స్పర్శను గుర్తించాలి

**మొగల్తూరు. అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మొగల్తూరు కుక్కల వారి తోటలో లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు భవిత కేంద్రంలోని విద్యార్థులకు శుక్రవారం బాడ్ టచ్, గుడ్ టచ్ అనే అంశంపై అవగాహన సదస్సు ను నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లల కోసం నల్సా న్యాయ సేవలు పథకం పై అవగహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ లాయర్ లు సి . హెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ బాలికలు గుర్తు తెలియని వ్యక్తులు యొక్క అసభ్యకరమైన స్పర్శ ను గుర్తించి తల్లిదండ్రులకు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలి అని వివరించారు. మరో ప్యానల్ లాయర్ కోప్పర్తి శిరీష మాట్లాడుతూ ముఖ్యంగా బాల బాలికలు ఎక్కువ గా ఫోన్ చూడడం వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. గుడ్ టచ్ బాడ్ టచ్ అనే అంశంపై క్షుణ్ణంగా తెలిపారు. 2024 లో ఏర్పడిన పిల్లల కోసం మరియు మానసిక చాలెంజ్డ్ పిల్లలకోసం నల్సా



న్యాయ సేవల పథకం , ఎక్కడైనా పిల్లలు ఒంటరిగా కనిపించిన వారిని గుర్తించి వారికి న్యాయ సహాయం అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. మానసిక ఆరోగ్యంతో బాధపడుచున్న వారిని కూడా గుర్తించి వారిని రీహాబిలిటేషన్ కేంద్రాలకు పంపవచ్చునని ఈ పథకాలు వివరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు ఎం. విజయ కుమార్, డి.వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ నర్సింహచార్యులు, వి టి శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

### పండుగలా జిల్లా స్థాయి యువజనోత్సవాలు



**తణుకు, అక్టోబర్ 17 ( ప్రభాత వార్త):** రాబోయే నాలుగేళ్లలో యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజనోత్సవాలు శుక్రవారం తణుకు ఎన్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఏర్పాటుతోపాటు టెక్నాలజీను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే విశాఖపట్టణంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. యువత ప్రతి అంశాన్నీ సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతస్థాయికి రావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. సెట్‌వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ యు.లక్ష్మిసుందరీబాయ్, నాయకులు వావిలాల సరళాదేవి, కొండేటి శివ, కొమ్మిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సంతకాల సేకరణ

**ప్రభాతవార్త నర్సాపురం** :పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రిలివైయస్ జగన్ మోహన్ రెడ్డిలి ఆదేశాల మేరకు లిప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నరసాపురం మండలం సారవ గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు.ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కల్తీ లేని ఆహారాన్ని అందించాలి- శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** కల్తీ లేని ఆహారాన్ని అందించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కల్తీలేని ఆహారం ఆరోగ్య పరిరక్షణ అవగాహన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కల్తీ లేని ఆహారాన్ని అందించాలన్న కృత నిశ్చయంతో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజా రోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడుతు న్నారని ఆయన అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నెలకొల్పేందుకు అనునిత్యం అధికారులు అడుగులు కలపాలని ఆయన కోరారు. ఎక్కడబడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయరా దని అటువంటి వారిపై రూ. 10 వేలు జరిమానా విధించాలని ఆయన సూచించారు. కల్తీ ఆహారంపై ఉక్కు పాదం మోపాలన్నారు. హోటల్స్ లో ఫుడ్ కలర్స్ ను, టేస్టింగ్ సాల్ట్



వినియోగించరాదని సూచించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ఎస్ వి నాగేశ్వరరావు, ఎస్సై నాగరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, రామిశెట్టి సురేష్, మట్టా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పరిశీలన



**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేను ఎం ఎల్ ఎస్ ఓ కె జాషువా శుక్రవారం పరిశీలించారు. తాడేపల్లిగూడెం తాసిల్దార్ సునీల్ కుమార్, తాడేపల్లిగూడెం డివిజన్ ఇన్చార్జి డి ఐ ఓ ఎస్ రౌతు రామకృష్ణ, మండల సర్వేయర్ ఎన్ చక్రవర్తి పరిశీలించారు. రీ సర్వేలో పాల్గొన్న 9 టీం లతో పాటు గ్రామ రైతులతో రీ సర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే జరుగుతున్న సమయంలో రైతులు అందరూ తమ భూమి హక్కులను నిరూపించు పత్రాలతో సర్వే టీం లకు సహకరించాలని కోరారు.

## హాజరుకానున్న మంత్రులు

**నరసాపురం ప్రభాతవార్త** : నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నేతృత్వంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వశిష్ఠా నది వలందరి నుండి పడవలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. జీఎస్టీ శాతం తగ్గించిన నేపద్యంలో మత్స్యకారులకు మత్స్య పరిశ్రమ ద్వారా లభించిన రాయితీలపై అవగాహన కల్పిస్తూ నావల ప్రదర్శిని ఏర్పాటు చేశారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జల వనరుల రాష్ట్ర శాఖ మంత్రి రామానాయుడు తదితర పార్టీ ప్రముఖులు పాల్గొంటారు.

## 25 లోగా ప్రతి రైతు ఈక్రాప్ చేయించుకోండి

**చాట్రాయి, అక్టోబరు17, ప్రభాతవార్త :** చాట్రాయి మండలంలో ప్రతి రైతు తాము వేసిన పంటను ఈనెల 25 లోగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. మండలంలో వివిధ గ్రామాలలో పంట నమోదు చేసిన పొలాలను శుక్రవారం ఆయన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వరి పంట 11360 ఎకరాలు నమోదు అయిందని ఇతర పంటలు వేసిన రైతులు కూడా పంట నమోదు చేసుకుంటే రైతులకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు.

## సి ఆర్ డి ఏ ఏడిగా సొంగా రవీంద్ర ప్రసాద్

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** సి ఆర్ డి ఏ ఏడిగా సొంగా రవీంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రవీంద్ర ప్రసాద్ ను పలువురు సర్వేయర్లు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రవీంద్ర ప్రసాద్ తాడేపల్లిగూడెం పట్నానికి చెందిన వ్యక్తి. ఇతను అంచలంచెలుగా ఎదిగి సిఆర్డిఏ ఏడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు ఉస్మాన్, దుర్గాప్రసాద్, మనోహర్, హబీబ్, మురళి, ఫరీద్ పాల్గొన్నారు.



# పేదలకు అండగా పితాని

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

పోడూరు, అక్టోబర్ 17, ప్రభాత వార్త: దారిద్ర్య రేఖ దిగువన ఉన్న పేదవర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఆచంట నియోజకవర్గానికి చెందిన పేద కుటుంబాలపై అనారోగ్య భారాన్ని తగ్గించే దిశగా ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ స్వయంగా ముందడుగు వేశారు. శుక్రవారం మండలంలోని కొమ్ముచిక్కాల కార్యాలయంలో మొత్తం రూ. 8,43,188 చెక్కులను 25 మంది బాధితులకు పితాని సత్యనారాయణ అందజేశారు. ఈ లబ్ధిదారులు తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతూ ఖరీదైన చికిత్స పొందిన పేదవర్గాలకు చెందినవారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే ఉంటుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎవరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స మానుకోకూడదు అనే ధ్యేయంతో సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మండల మరియు గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై దాడి

### దేశ ప్రజాస్వామ్యంపై దాడి: ఎమ్మార్పీఎస్



పోడూరు, అక్టోబర్ 17, ప్రభాత వార్త::సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా గౌరవాధ్యక్షుడు కనపాల పెద్దిరాజు మాదిగ నేతృత్వంలో బుధవారం పోడూరు మండలం కవిటం ప్రధాన కూడలిలో ఎంఆర్పిఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. కవిటం కూడలిలో నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరిన నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. దాడి చేసిన రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై దాడికనపాల పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి చేయడం అనాగరిక చర్య. ఇది కేవలం ఒక వ్యక్తిపై కాదు, భారత రాజ్యాంగంపై, ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దాడి. దేశంలోని ప్రతి పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు చదలవాడ మనోహర్ మాదిగ, ఆకుమర్తి పెద్దిరాజు మాదిగ, తానేటి శేఖర్ మాదిగ, కండెల్లి సునీల్ బాబు మాదిగ, ఆరుగొల్లు మాధవ మాదిగ, తానేటి దుర్గారావు మాదిగ, తదితర ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం.



అత్తిలి /గణపవరం- అక్టోబర్ 17 (ప్రభాతవార్త): గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపల్లి హెల్త్, వెల్నెస్ సెంటర్ పరిధిలోని వరదరాజపుర%శీ% గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద సిపిఆర్ అవేర్నెస్ వీక్, నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ పై మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఏ ఎన్ ఎం ఎస్, ఆశా కార్యకర్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరదరాజపురం గ్రామములో ప్రత్యేకంగాకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు పాల్గొని సిపిఆర్ పై ప్రశాంతి చేతి తో యే విధంగా చేయాలో చేసి చూపించా.రు సిపిఆర్ లక్ష్యము ఊపిరితిత్తుల లోపలకి, బయటకు ఆక్సిజన్ ప్రవహించేలా చేయడం, శరీరం గుండా ఆక్సిజన్ తో కూడిన రక్తము ప్రవహించేలా చేయడం ద్వారా ఇది కణజాల మరణాన్ని ఆలస్యము చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండుట మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్తేరు మేరీ, ఎం. నల్లయ్య, హెల్త్ అసిస్టెంట్ ఆశా కార్యకర్త ప్రభావతి పాల్గొన్నారు.

# విద్యార్థు లు విద్యావంతులుగా ఎదగాలి



అత్తిలి-అక్టోబర్ 17( ప్రభా త వార్త) :15 నుండి 20 సంవత్సరాలలోపు విద్యార్థుల ఆలోచన విధానాలలో మార్పులు ఉంటాయని వారు సక్రమ పందాలో పయనించి ఉన్నత విద్యావంతులు గా తయారు కావాలని అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు కోరారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పిల్లలకి సెల్ ఫోన్లు నుండి దూరం చేయాలని కోరారు. జడ్పిటిసి అడ్డాల జానకి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మండల ఉపాధ్యక్షురాలు కొనకళ్ళ విజయనిర్మల, బీజేపీ నాయకులు నాగబాబు, అయ్యప్ప మండల విద్యాధికారి ఎం. వి.ఎల్.కె.ప్రసాద్, ఐ సి డి ఎస్ పర్యవేక్షకులు ఎం శ్రీదేవి, విజయ కుమారి, కనకమహాలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీ. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ఉద్రిక్తత: సీటు కోసం జుట్టు పట్టుకుని లాక్కున్న మహిళలు



పెనుగొండ అక్టోబర్ 17 (ప్రభాత వార్త): పశ్చిమ గోదావరి జిల్లా లో ప్రజా రవాణా కోసం ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులో ఓ చిన్న సీటు వివాదం పెద్ద గొడవకు దారి తీసింది. సీటు కోసం మహిళలు పరస్పరం దాడికి దిగారు. ఈ సంఘటన పశ్చిమ గోదావరి జిల్లాలోని ఓ ప్రధాన రహదారిలో చోటుచేసుకుంది. బస్సు లోపల మహిళలు సీటు కోసం వాగ్వాదానికి దిగారు. మాటల తూటాలు%ొ% చేతుల దాడిగా మారాయి. ఒకరినొకరు జుట్టు పట్టుకుని లాక్కోవడం, తోపులాట, అరుపులు%ొ% ప్రయాణికులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. బస్సు డ్రైవర్, ఇతర ప్రయాణికులు మధ్యలో వచ్చి శాంతింపజేయాలనుకున్నా, గొడవ ఆపలేకపోయారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల సంఖ్య బస్సుల్లో పెరిగింది. సీటు కోసం పోటీ తీవ్రంగా మారుతోంది. సమాజంలో సహనానికి లోటు కూడా ఈ ఘటనకు కారణమని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు మహిళల గౌరవాన్ని తగ్గిస్తాయిఅని కొందరు విమర్శిస్తున్నారు."ప్రభుత్వం మరింత బస్సులు నడపాలి, లేకపోతే ఇలాంటి ఘర్షణలు మామూలవే అవుతాయి" అని మరికొందరు సూచిస్తున్నారు.

# ఆగిరిపల్లి విద్యార్థులు జిల్లాస్థాయిపోటీలకు ఎంపిక



ఆగిరిపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :తిరువూరు విభాగంలోని విసన్నపేట మండలం నరసాపురం హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 14 సంవత్సరాల లోపు బాల, బాలికల వాలీబాల్ పోటీలలో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో షేక్ షఫీ (8వ తరగతి), బాలికల విభాగంలో మహిమా రాణి (8వ తరగతి), వైష్ణవి (8వ తరగతి) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ అవుల నరేష్, స్కూల్ కొఆప్షన్ నెంబర్ జూలూరు కోటేశ్వరరావు ,గ్రామస్తులు అభినందించారు.

# చాట్రాయి సెల్ షాపులో చోరీ

చాట్రాయి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో సెల్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. చాట్రాయి సెంటర్ లో రోజెస్ సెల్ పాయింట్ ఉండగా ఎప్పటిలాగానే గురువారం రాత్రి 9 గంటల వరకు షాపులో ఉండి తాళాలు వేసి ఇంటికి వెళ్ళాడు. శుక్రవారం ఉదయం షాపు షటరు తీసి ఉండడాన్ని గమనించిన కొందరు షాపు యజమాని రొజేష్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా వెంటనే వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. చాట్రాయి ఏఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని చోరీ వివరాలలో అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. సెల్ షాప్ లో రిపేరు నిమిత్తం వచ్చిన సెల్ ఫోన్లు మరియు 10 వేల రూపాయలు నగదు అపోహరునకు గురి అయినట్లు రోజేష్ తెలియజేస్తున్నాడు.

## పోలవరం నిర్వాసితులకు ముందుగానే దీపావళి పండుగ

ఏలూరు, అక్టోబర్ 17: ప్రభతవార్త: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా గురువారం నాడు రూ: 1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. తమ ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎంపీ కార్యాలయానికి ఫోన్లు చేయగా, స్పందించిన ఎంపీ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు తమ ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు.

# గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పై అధికారులు దృష్టి

పోడూరు, అక్టోబర్ 17,ప్రభాత వార్త: మండలం లో ఐసీడీస్ పథకాల అమలుపై శుక్రవారం అధికారుల సమీక్షా సమావేశం మండల పరిషత్ కార్యాలయం నందు ఈ సమావేశానికి సీడీపీఓ ఎమ్. ఉమా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బాలింతలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం పంపిణీ, ఆహార నాణ్యత, అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్. ఉమా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థంగా చేరేలా కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది పిల్లలకు సమయానికి పౌష్టికాహారం అందించడంతో పాటు, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోడూరు గ్రామ మాజీ సర్పంచ్ రుద్రరాజు సుజాత, ఎమ్.ఇ.ఒ సత్యనారాయణ,ఎ సీడీపీఓ పి. నాగారత్న, పి. హెచ్ ఎన్ మీరా, ఎ ఎన్ ఎమ్ పి. శ్రీదేవి, పి. జయంతి, ఐసీడీస్ సూపెర్వైజర్లు కె. మోహన్ రాణి, జి. హేమతులసి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థు లు విద్యావంతులుగా ఎదగాలి

అత్తిలి-అక్టోబర్ 17( ప్రభా త వార్త) :15 నుండి 20 సంవత్సరాలలోపు విద్యార్థుల ఆలోచన విధానాలలో మార్పులు ఉంటాయని వారు సక్రమ పందాలో పయనించి ఉన్నత విద్యావంతులు గా తయారు కావాలని అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు కోరారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పిల్లలకి సెల్ ఫోన్లు నుండి దూరం చేయాలని కోరారు. జడ్పిటిసి అడ్డాల జానకి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మండల ఉపాధ్యక్షురాలు కొనకళ్ళ విజయనిర్మల,ఎంపిటిసి గీతా రత్నం బీజేపీ నాయకులు నాగబాబు, అయ్యప్ప మండల విద్యాధికారి ఎం. వి.ఎల్.కె.ప్రసాద్, ఐ సి డి ఎస్ పర్యవేక్షకులు ఎం శ్రీదేవి, విజయ కుమారి, కనకమహాలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీ. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి కేపి డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేళ

## పూర్వ విద్యార్థుల నమోదు కార్యక్రమం



పెనుమంట్ర, అక్టోబర్-17, ప్రభాతవార్త: పెనుగొండ ఎస్వికెపి డా. కె.ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల వేళ పూర్వ విద్యార్థుల నమోదు కార్యక్రమం మండలం లోని మార్టేరు వేదిక గా శుక్రవారం చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలో నాలుగు రోడ్ల సెంటర్లో పూర్వ విద్యార్థుల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి కాలేజీలో ఇంటర్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తిచేసిన అనేకమంది పూర్వ విద్యార్థులు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనవరిలో జరగనున్న స్వర్ణోత్సవాలలో పాల్గొని జయప్రదం చేసి కళాశాలను వందేళ్ళ ఉత్సవానికి సిద్ధం చేయాలని కోరారు.

# ఆధార్ నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు.

అత్తిలి- అక్టోబర్ 17( ప్రభాతవార్త) :అత్తిలి మండలంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు ఆధార్ నమోదు నిమిత్తం ఈనెల 23 నుండి 30 వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో. పి. శామ్యూల్ తెలిపారు. ఆధార్ నమోదు తో పాటు ఐదు నుండి ఏడు సంవత్సరాల లోపు పిల్లల కు మొదటి దశ మాండేటరీ అప్డేషన్ చేస్తారని తెలిపారు. 15 నుండి 17 సంవత్సరాల లోపు వారికి రెండవ దశ మ్యాన్ డేటరీ ఆప్డేషన్ చేస్తారని తెలిపారు. అత్తిలిలో 23 నుండి 30 వరకు శిబిరాలు జరుగుతాయని అన్నారు. ఆరవల్లి, మంచిలి, ఈడూరు గ్రామాల్లో 27 నుండి 28 వరకు శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. బల్లిపాడు, కొమ్మర, ఉ ర దా ళ్ల పాలెం, తిరుపతి పురం గ్రామాలలో 29 నుండి 30 వరకు శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. %జూ% ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామస్తుల మధ్యకే

## ఎమ్మెల్యే పితాని



పోడూరు, అక్టోబర్ 16, ప్రభాత వార్త: సంక్షేమం అభివృద్ధి పారదర్శకత ఈ మూడు సూత్రాలే కూటమి ప్రభుత్వానికి మార్గదర్శకాలని ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పల్లె పల్లెకు పితాని కార్యక్రమంలో భాగంగా గురువారం పోడూరు మండలం మినిమించిలిపాడు,జగన్నాధపురం గ్రామంలో ప్రజలతో సమావేశమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతోపాటు అధికారులు, నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై చర్చించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మాజీ సర్పంచి, టిడిపి సీనియర్ నాయకుడు కొండేటి చల్లారావు మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే పితాని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల అండతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే సంక్షేమం, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుందని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ, విద్యా రంగ అభివృద్ధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, రైతుల కోసం అన్నదాత సుఖీభవ ఆటో డ్రైవర్లకు వార్షిక సహాయం, పింఛన్ రెట్టింపు వంటి పథకాలు ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా అమలు చేస్తున్నామని చెప్పారు.

## ప్రతి బాటిల్ స్కాన్ తప్పనిసరి - సురక్ష యాప్ ద్వారా మద్యం విక్రయం



**పెనుగొండ అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు దూకుడు చూపిస్తున్నారు. ఎస్ మణికంఠ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రతి బ్రాందీ షాప్‌ను సందర్శించి, "ఎక్సైజ్ సురక్ష యాప్" వినియోగంపై గుమస్తులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌ను స్కాన్ చేసి మాత్రమే విక్రయించాలన్న నిబంధనను స్పష్టంగా తెలియజేశారు. స్కాన్ చేయకుండా అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని షాప్ యజమానులకు, గుమస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. యాప్ వినియోగ విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి, ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసి ఎలా అమ్మాలో వివరించారు. ఈ చర్యల ద్వారా నకిలీ మద్యం వల్ల ప్రజలు మోసపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం నివారించవచ్చని అధికారులు తెలిపారు. మద్యం దారులు నకిలీ మద్యం వల్ల మోసపోకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేలా ప్రభుత్వం ఈ విధమైన సాంకేతిక చర్యలను చేపట్టింది. ప్రజల సహకారం కోసం 9440902436 నంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా ఫిర్యాదులు, సమాచారం పంపించవచ్చు. మద్యం విక్రయాల్లో పారదర్శకత, భద్రత, మరియు న్యాయబద్ధతను తీసుకురావడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

## పెనుగొండలో మానవత సేవా సంస్థ సేవా సంకల్పం

## విద్యార్థులకు ఉచిత డెంటల్ క్యాంపు



పెనుగొండ, అక్టోబర్ 17 (ప్రభాత వార్త): సమాజానికి సేవే ధ్యేయంగా మానవత సేవా సంస్థ, విష్ణు డెంటల్ కాలేజీ సహకారంతో ఈరోజు ఎస్.వి.కే.పి. %డ% పితాని వెంకన్న జూనియర్ కాలేజీలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. విద్యార్థులు మరియు సిబ్బందికి ఉచితంగా పళ్ళ పరీక్షలు, చికిత్సా సలహాలు అందించడంతో ఆరోగ్య పరిరక్షణకు ఒక గొప్ప అవకాశంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ కె. రామలక్ష్మి (ఎండీఎస్), కాలేజీ ప్రిన్సిపాల్ కె. సూర్యనారాయణలను డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు ఘనంగా సత్కరించారు. మానవత సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ముల రామకృష్ణ మాట్లాడుతూ %-% "ఆరోగ్య అవగాహన పెంపొందించడమే మా సంస్థ ప్రధాన లక్ష్యం. వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు సహాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలు మేము నిరంతరం నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో దొరబాబు, కర్రి నరేంద్ర రెడ్డి, షేక్ మస్తాన్, నలిమిల్లి విజయరాజు, పలివెల శ్రీను, యలమర్తి నరసింహారావు తదితరులు పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం అక్టోబర్ 17 ప్రభాతవార్త : జిల్లా పోలీసు శాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోలీసు అమరవీరుల వారోత్సవాల బ్రోచర్ ను అడిషనల్ ఎస్పీ వి భీమారావు గురువారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజారక్షణలో ప్రాణాలు సైతం కోల్పోతారు అనడానికి ఈ పోలీసుల అమర వీరుల వారోత్సవాలే నిదర్శనమన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, చింతలపూడి, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్.

అత్తిలి- అక్టోబర్ 17 (ప్రభాత వార్త): అత్తిలి రామన్నపేట వద్ద వేరువేరుగా పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు అత్తిలి ఎస్ఐ పి.ప్రేమరాజు తెలిపారు. వనం నాగరాజు మరో ఆరుగురు పేకాట ఆడుతుండగా పట్టుకుని వారి నుండి 2350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తాడి శివరాజు మరో ఇద్దరు రామన్నపేటలో పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు. ఇరువురు నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. నిందితుల నుండి 10,450 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు కేసులలో 9 మందిని అరెస్టు చేశామని తెలిపారు.

## పారిశుధ్యం ప్లాస్టిక్ పై సమావేశం.




అత్తిలి -అక్టోబర్ 17( ప్రభాత వార్త): తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సూచనలు మేరకు ఎంపీడీఓ పి. శ్యామ్యూల్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి లకు పారిశుద్యం నిర్వహణ,ప్లాస్టిక్ నిషేధించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జరగబోవు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సూచనలు ఇచ్చారు.

# డాక్టర్ల సమ్మెకు ఆరోగ్య సిబ్బంది మద్దతు.



అత్తిలి- అక్టోబర్ 17( ప్రభాత వార్త ): గ్రామీణ , గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ న్యాయబద్ధ డిమెండ్స్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అత్తిలి ఆరోగ్య కేంద్రం సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యుల పీజీ కోటా పునరుద్ధరించాలని,నమయానుకూల ప్రమోషన్స్ ఇవ్వాలని,నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని,ట్రైబల్ అలవెన్సు తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వం స్పందించి డాక్టర్స్ డిమెండ్స్ కు పరిష్కారం చూపాలని కోరారు.

# నరసింహా స్వామి కి ఏకాదశి అర్చనలు



అత్తిలి - అక్టోబర్ 17:( ప్రభాత వార్త ):అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం లో స్వామి వారి కి ఏకాదశి పర్వదినం సందర్భంగా సందర్భంగా విశేషం అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పులవర్తి రవీంద్ర ఫణి గోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ అద్వర్యం లో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం , తులసి దళాల అర్చన , తదితర పూజాకార్యక్రమాలు జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ , పూర్ణిమ , మలకపాటి విశ్వభారతి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసారు. వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# సిపిఆర్ అవగాహనపై చైతన్య సదస్సు

ఆగిరిపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :మండల పరిధిలోనినెక్కలం గొల్లగూడెం చుక్కపల్లి ఐటీఐ కళాశాలలో శుక్రవారం సిపిఆర్ (హృదయ శ్వాస పునరుద్ధరణ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ ు అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు తక్షణం సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, శారీరక శ్రమ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. రోజువారీ జీవనంలో పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. యువత తమ శారీరక శ్రమను అలవాటుగా చేసుకోవాలని, ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పిఆదిలక్ష్మి, ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, సూపర్‌వైజర్లు విద్యార్థులుపాల్గొన్నారు..

# ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తారని గ్యారెంటీ ఇస్తున్నాం

## హీరో కిరణ్ అబ్బవరం



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా కె- ర్యాంప్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కె- ర్యాంప్ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ యూనిట్ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ కిరణ్ అబ్బవరంను కొత్తగా చూపించాలనే ప్రయత్నంతో టీమ్ లోని ప్రతి ఒక్కరం వర్క్ చేశాం. అన్నీ అనుకున్నట్లుగా, చాలా ఫాస్ట్ గా 'కె- ర్యాంప్' మూవీ కంప్లీట్ చేశాం. ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో కిరణ్‌ని చూడబోతున్నాం. ఈ దీపావళి బాక్సాఫీస్ కు టాపర్ మా సినిమా కావాలని కోరుకుంటున్నా. మంచి ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. ఫ్యామిలీ అందరికీ నచ్చుతుంది. డైరెక్టర్ నాని తను అనుకున్న స్టోరీ కన్విక్షన్ తో రూపొందించారు. కిరణ్‌కి ఈ సినిమా మంచి హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ కామ్నా జెఠ్మలానీ మాట్లాడుతూ, ఈ సినిమాతో నాకు ఎమోషనల్ బాండింగ్ ఉంది. నేను చాలా గ్యాప్ తర్వాత కమ్ బ్యాక్ ఇస్తున్న సినిమా ఇది. మీ కోసం ఈ దీపావళికి పవర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ లోడ్ అవుతోంది. కిరణ్ ఒక పవర్ హౌస్ పర్ ఫార్మర్. ఆయనకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ ఫస్ట్ మూవీ చేసే అవకాశం కల్పించిన హాస్య మూవీస్ ను లైఫ్ లో మర్చిపోలేను. మమ్మల్ని రోజు ఫాలో చేసి చాలా ఫాస్ట్ గా షూటింగ్ చేసేలా మోటివేట్ చేశారు ప్రొడ్యూసర్ రాజేశ్. మా డీవోపీ సతీష్, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ వీళ్లందరి సపోర్ట్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. మీ అందరి సపోర్ట్ తప్పకుండా ఇస్తారని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీ చూశాక ప్రేక్షకులు నన్ను మరింతగా ఇష్టపడతారు.ఇలాంటి మంచి రోల్ నేను చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ నానికి థ్యాంక్స్. అమా టీమ్ అంతా ఎంతో ప్యాషనేట్‌గా వర్క్ చేశారు. నాపై మీరంతా చూపిస్తున్న లవ్‌కు థ్యాంక్స్. ఈ నెల 18న కె ర్యాంప్ మూవీని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, కె- ర్యాంప్ మూవీకి మొదటి నుంచీ సపోర్ట్ అందిస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మేమంతా ఒక మంచి సినిమా చేశామనే నమ్మకం ఉంది. మంచి సినిమా చేసినప్పుడే మిమ్మల్ని థియేటర్స్ రమ్మని కాన్ఫిడెంట్ గా పిలుస్తాం. ఈ సినిమా అనుకున్నప్పుడే దీపావళి రిలీజ్ అని ఫిక్స్ అయ్యాం. ఖచ్చితంగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకునే సినిమా అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే మూవీ ఇంకా బాగా వచ్చింది. మాకు వీలైనంత ప్రమోషన్ చేశాం. సాధ్యమైనంతగా మూవీని మీకు రీచ్ చేసేందుకు ప్రయత్నించాం. కె ర్యాంప్ మీ ఫ్యామిలీ అందరితో కలిసి కూర్చుని నవ్వుకునే మూవీ. నన్ను మా టీమ్ అందరినీ నమ్మండి సినిమా బాగా వచ్చింది. ఈ దీపావళి పండుగ కె ర్యాంప్ మూవీతో మరింత సరదాగా ఉంటుంది. నా ఫ్యాన్స్ అన్నా పిలిస్తే కరిగిపోతాను. అన్న మంచి సినిమా చేశాడని మీరు చెప్పుకునేలా ప్రతి సినిమాకు బెటర్ మెంట్ చేసుకుంటూ వస్తున్నా. మీరు గర్వపడేలా మూవీస్ చేస్తాను. ఈ నెల 18న థియేటర్స్ లో కె ర్యాంప్ ర్యాంపేజ్ చూస్తారు.. థియేటర్స్‌లోకి వెళ్లేముందు ఇది కంప్లీట్ ఎంటర్ టైనర్ అని గుర్తుపెట్టుకోండి. మీ టికెట్ డబ్బులు వృథా కావు. టికెట్ బుక్ చేయాలా వద్దా అనుకునేవారు కాన్ఫిడెంట్‌గా బుక్ చేసుకోండి మిమ్మల్ని గ్యారెంటీగా నవ్విస్తాం. ఈ సినిమాకు తప్పకుండా సక్సెస్ మీట్ ఉంటుంది. ఆ సక్సెస్ మీట్ లో నా టీమ్ అందరి గురించి మాట్లాడుతా అన్నారు.




**క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న అదితి..** తాజాగా బ్యూటీ అవార్డ్స్ 2025 ఈవెంట్ లో బేబీ డాల్ లా మెరిసింది. తెలుగు హీరోయిన్ అదితి రావు హైదరి తాజాగా బ్యూటీ అవార్డ్స్ 2025 ఈవెంట్ లో బేబీ డాల్ లా మెరిసింది. తాజాగా ముంబై జూహులోని జె డబ్ల్యూ మారియట్ బ్యూటీ అవార్డ్స్ తన 19వ ఎడిషన్ నిర్వహించింది. ఇక బ్యూటీ ప్రేన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ అందుకుంది.. అయితే ఈ అవార్డ్స్ వేడుకలో అదితి రావు హైదరి తన లుక్ తో అందరినీ ఆశ్చర్యపరచింది. బేబీ డాల్ లాంటి డ్రెస్సులో అద్భుతంగా కనిపించింది. గ్లామర్ అందాలు హైలైట్ అయ్యేలా టాప్ తో పాటు ఓ బెలూన్ లాంటి స్కర్ట్ తో స్టైల్ చేసింది. ఈ డ్రెస్ లో అదితీ రావు హైదరి అచ్చం బేబి డాల్ లాగే కనిపిస్తోంది. ఈ డ్రెస్ కి తగ్గట్టుగానే తన హెయిర్ కట్ కూడా మార్చుకుంది. డ్రెస్ కు తగ్గట్టుగా హెయిర్ కట్ చేయించుకొని తన కళ్ళతో హైలెట్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలను అదితి రావు హైదరి తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసుకోగా..ఈ ఫోటోలు చూసిన చాలా మంది జనాలు ఇదేంటి అదితి రావు హైదరి లుక్ ని ఇలా చేంజ్ చేసేసింది అని షాక్ అవుతున్నారు.

# 'తెలుసుకదా' దీపావళికి హ్యాపీ మెమొరీ అవుతుంది




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ తెలుసు కదా. మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుసు కదా సినిమా నేను చేయాలని డిసైడ్ అయినప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. యాక్టర్‌గా కాదు రైటర్ గా భయం ఉండేది. ప్రతి సీన్లో పంచులు లేకపోతే థియేటర్ని హోల్డ్ చేయగలమా లేదా అనే భయం ఉండేది. . ఈ సినిమాని ఫ్రెండ్స్, పేరెంట్స్, ఫ్యామిలీ ఎవరితో కలిసి వెళ్లిన సరే ఎంజాయ్ చేస్తారు. వరుణ్ మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తాడు. శ్రీనిధి రాశి హర్ష ఈ పాత్రలన్నీ మీకు కనెక్ట్ అవుతాయి. దీపావళిని సేఫ్ గా సెలబ్రేట్ చేసుకోండి. తప్పకుండా ఈ దివాళికి సినిమాకి వెళ్ళండి. తెలుసు కదా సినిమా ఈ దీపావళికి మీకు హ్యాపీ మెమోరీ అవుతుంది.డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ ఫిలిమ్. సినిమాకు వస్తున్నా రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్ గా ఉంది. అందరి నుంచి అద్భుతమైన సపోర్టు వచ్చింది. ఆడియన్స్ సినిమాకు చానా అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్‌కి థాంక్స్. మా నిర్మాతలు విశ్వ, కృతి, హీరో సిద్దు, హీరోయిన్స్‌రాశి శ్రీనిధికి మా టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ వెరీ మచ్. టిల్లు మీ అందరిని నవ్విస్తే వరుణ్ అందరికీ కనెక్ట్ అవుతాడు. అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్

# 'ప్రభుత్వ సారాయి దుకాణం' పై మహిళా సమాఖ్య ప్రతినిధి ప్రెసిడెంట్స్ కంప్లైంట్

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది రచనా దర్శకత్వంలో ఎస్వీఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్ పై దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రారన్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. ఇటీవల ఈ చిత్ర టీసర్ విడుదల కావడం జరిగింది. అయితే ఆ టీజర్ లోని డైలాగులు కొంత అసభ్యకరంగా ఉన్నాయంటూ చర్చలు వినిపించాయి. అలాగే ఈ చిత్ర టీచర్‌లో తెలంగాణ యాసను దుర్వినియోగం చేస్తూ ఆడవారిని అవమానిస్తూ డైలాగులు ఉన్నాయంటూ నేడు కొంతమంది మహిళలు స్పందించడం జరిగింది.

తెలుగు ఫిలిమ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్‌ని కలిసి మహిళా సమాక్య ప్రతినిధులు కంప్లైంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా సమైక్య ప్రతినిధి దీపా దేవి మాట్లాడుతూ, "ప్రభుత్వ సారాయి దుకాణం అనే చిత్రం టీజర్‌లో మహిళలను కించపరుస్తూ డైలాగులు ఉన్నాయి. తెలంగాణలోని మహిళలు ఎంత నీచంగా మాట్లాడుతారా? అంతేకాక ఆడవారితో కూడా అటువంటి బూతులతో కూడిన డైలాగులు చెప్పించారు. భవిష్యత్తును ఎటు తీసుకువెళ్దాం అనుకుంటున్నారు? తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని ఏం చేద్దాం అనుకుంటున్నారు? ఈ చిత్రం విడుదలయితే మేము ఊరుకోము, ఖబర్దార్. దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత ఇటువంటి చిత్రాలు తీయడం అనేది చాలా తప్పు. మహిళలు మీకు అలా కనిపిస్తున్నారా? రాజకీయాలలోని మహిళల గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈ సినిమాను విడుదల కానివ్వము. అవసరమైతే సంసార్ బోర్డును ముట్టడిస్తాం అన్నారు.మరొక మహిళ సమైక్య ప్రతినిధి నీరజ మాట్లాడుతూ రోజురోజుకు సినిమాలు తీసే విధానం దిగజారిపోతుంది. కేవలం డబ్బులు సంపాదించుకోవడం కోసం ఎలా పడితే అలా సినిమా తీస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సారాయి దుకాణం అనే టైటిల్ తో వస్తున్న చిత్రంలో తెలంగాణ యాసను అవమానిస్తున్నారు. ప్రపంచమంతా మన తెలంగాణ అభివృద్ధిని చూస్తుంటే ఇటువంటి నిజమైన భాషతో ఆడవారిని దూషిస్తూ ఇటువంటి సినిమాలు తీయడం, యువతను తప్పుదారి పట్టించేలా ఇటువంటి సినిమాలు తీయడం మంచిది కాదు. జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఇటువంటి చిత్రాలు చేయడం అనేది సరైనది కాదు. మీ ఇంట్లో ఆడవారు ఇటువంటి బూతులతో కూడిన భాషను ఉపయోగిస్తే మీరు ఊరుకుంటారా? ఈ సినిమాను నిలిపివేయకపోతే దర్శకుడు ఇంటిని ముట్టడిస్తాం. డబ్బు కోసం ఇటువంటి సినిమాలను చేయకండిఅని అన్నారు.ధనమ్మమాట్లాడుతూ,ఎంతో గౌరవంగా ఎన్నో పండుగలు వ్యవహరించే తెలంగాణ మహిళలను కించపరుస్తూ ఇటువంటి సినిమాలు చేయకండి. ప్రభుత్వ సారాయి దుకాణం సినిమాలో ఎన్నో బూతులు ఉన్నాయి. ఈ సినిమాను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాము. లేదంటే చాంబర్‌ను, సెన్సార్ బోర్డును ముట్టడిస్తాము.. అని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్ ముఖ్య కార్యదర్శి మాత్ర ప్రసాద్‌కి ఈ చిత్రాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మహిళా సమస్యల ప్రతినిధులు దీపా దేవి, పద్మ, నీరజ, ధనమ్మ, చంద్రమ్మ, నసీమా తదితరులు వినతిపత్రం అందజేశారు.




# పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్‌గా శివాజీ ఫస్ట్ లుక్ రిలీజ్



శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పై రెండవ ప్రాజెక్టుగా సుధీర్ శ్రీరామ్ రచన దర్శకత్వంలో వింటేజ్ బ్లాక్ బస్టర్ కపుల్ నటుడు శివాజీ, లయ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మరోసారి ఈటీవీ విన్ తో కలిసి శివాజీ పనిచేస్తున్నారు. 90ఖ్బి వెబ్ సిరీస్ లో శివాజీతో కలిసి నటించిన బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్ గా కనిపించనున్న శివాజీ ఎంతో నిజాయితీపరుడైన వ్యక్తి. తప్పుని సమర్థించని మనస్తత్వం, అన్యాయాన్ని సహించలేని క్యారెక్టర్. తన వల్ల మాత్రమే కాదు, ఏ ఒక్కరి వల్ల కూడా జనం ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే మనిషి. భార్య బిడ్డలే ఇతని ప్రపంచం. వాళ్ళని ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తాడు. వాళ్ళ దాకా వస్తే ప్రాణం ఇవ్వడానికైనా వెనుకాడని మనిషి.

దీపావళి పండుగ సందర్భంగా ఈ చిత్రం నుండి పోస్టర్ విడుదలైంది. ఆ పాస్టర్ చూస్తుంటే గ్రామీణ వాతావరణంలో శ్రీరామ్ తన కుటుంబంతో కలిసి దీపావళి పండుగ చేసుకునేందుకుగాను దీపావళి పటాసులు తీసుకుని వెళుతున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ చిత్ర టైటిల్, చిత్రానికి సంబంధించిన ఇతర విశేషాలు చిత్ర బృందం వెల్లడించాల్సి ఉంది.

# రెడ్ డ్రెస్‌లో బుట్ట బొమ్మ.. ఫిదా అవుతున్న అభిమానులు



రెడ్ డ్రెస్‌లోబుట్ట బొమ్మలా కనిపిస్తున్న పూజహెగ్దేని అలా చూస్తూఉండిపోతున్నారు ఫాలోవర్స్. అంతేకాకుండా తన రొమాంటిక్ లుక్ తో స్మైలింగ్ ఫేస్ తో చూసే వాళ్లందర్నీ తన చూపుతోనే కట్టిపడేస్తుంది. ఈ డ్రెస్సు లో పూజ హెగ్డే ఫ్యాషన్ తో పాటు ట్రెడిషన్ ని కూడా ఎంత ఫాలో అవుతుందో అర్థం చేసుకోవచ్చు.గ్లామర్ గా కనిపించడంతోపాటు ట్రెడిషన్ ని ఫాలో అవుతూ పూజ హెగ్డే వేసుకున్న డ్రెస్సుపై చాలా మంది కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. అలా ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా ఉండే పూజ హెగ్డే తాజా స్టైలిష్ ఫోటోలకి మాత్రం చాలా మంది అభిమానులు ఫిదా అయిపోతున్నారు .

# సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేసిన 'జటాధర' ట్రైలర్

నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ జటాధార నవంబర్ 7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది.

పురాతన కాలంలో సంపదను దాచడానికి 'పిశాచ బంధనం" అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇది ఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం. భూతాలు లేవని నిరూపించాలనుకునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో"ధన పిశాచ" అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒక చిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరుతాడు. ఈ అల్లకల్లోలానికి అర్థం కాని దశలో ప్రారంభమవుతుంది శివుడు, సృష్టి .. వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి. ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళు తిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది.



పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు.వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్ గా వుంది. రాజీవ్ రాజ్ సంగీతం ప్రతి రీచువల్ సీన్‌లోనూ టెన్షన్, థ్రిల్‌ని పెంచింది. జీ స్టూడియోస్ ,ప్రేరణ అరోరా ) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్ ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపై బజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది .

# రామాయణ ట్రైలర్‌పై క్రేజీ రూమర్స్



బాలీవుడ్ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే 'రామాయణ'. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా సాయి పల్లవి హీరోయిన్‌గా దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ భారీ విజువల్ వండర్ పై మంచి అంచనాలు ఉన్నాయి. ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ తోనే సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమా గ్లోబల్‌గా కూడా ఆకట్టుకుంటుంది అని అంతా నమ్ముతున్నారు.అయితే ఓ క్రేజీ బజ్ ఈ సినిమాపై ఇప్పుడు వినిపిస్తుంది. దీని ప్రకారం రామాయణ ట్రైలర్ కి ఆల్రెడీ ముహూర్తం ఫిక్స్ చేసినట్టు తెలుస్తుంది. అందుకోసం మేకర్స్ గ్లోబల్ వేదిక ఎంచుకున్నారట. ప్రముఖ హాలీవుడ్ ఈవెంట్ కామిక్ కాన్ ఈవెంట్ లో వచ్చే ఏడాది జూలై లో ఈ ట్రైలర్‌ని లాంచ్ చేయనున్నట్టుగా ఇపుడు వినిపిస్తుంది. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది. అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో యష్, సన్నీ డియోల్, కాజల్ అగర్వాల్‌లు కూడా నటిస్తున్నారు .

# భక్తి శ్రద్ధలతో ధన త్రయోదశి

దీపావళి వస్తోంది అంటేనే ఒక వారం నుండి హడావిడి మొదలవు తుంది. ఇది వరకు దీపావళి ఐదు రోజులు ,తర్వాత కాలంలో మూడు రోజులు జరుపుకునేవారు. ఈ పట్టణవాస జీవితాలతో ఒక్క రోజుకే పరిమితమైన దీపావళితిరిగి ధన త్రయోదసి పేరుతో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కొరకు బంగారం,వెండి వంటివి కొంటె మంచిది అని ప్రచారం ప్రారంభించడంతో మళ్ళీ మూడు రోజుల శోభ మొదలైంది. త్రయోదశి నాడు భక్తి శ్రద్ధలతో లక్ష్మీ దేవిని పూజిస్తే చాలు, వస్తువు కొంటె మంచిది అంటూ అప్పులు చేసి కొనాల్సిన అవసరం లేదు. ధన త్రయోదశి జరుపుకోవడానికి ఒక కథ ఉంది.



పురాణాల ప్రకారం దీపావళికి ముందు వచ్చే త్రయోదశిని ధన త్రయోదశి ,లేదా చోటి దీపావళి అని అంటారు . ధన త్రయోదశి అంటే సంపద అని అర్థం. హిందూ పురాణాల్లో చాంద్రమానాన్ని అనుసరించి ఆశ్వయుజ మాసంలో శుక్లపక్ష త్రయోదశిని ధన త్రయోదశి అని పేరు. ఈ రోజు సాయంత్రం దీపాలు వెలిగించి లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతారు. భక్తి గీతాలు పాడుతూ, నైవేద్యం సమర్పించి, మంగళ హారతి ఇస్తారు .ఇలా చేయడం వల్ల ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉండి సిరి సంపదలతో తుల తూగుతారని నమ్మకం. దేవతలు, దానవులు అమృతం కోసం క్షీరసాగరము చిలుకుతున్న సమయంలో ఆ పాల సముద్రము నుంచి శ్రీ మహాలక్ష్మి జన్మించింది. అంతే కాదు సంపదలను ప్రసాదించే కల్ప వృక్షము, కామ ధేనువు, దేవ వైద్యుడు ధన్వంతరి కూడా శ్రీ మహా లక్ష్మితో పాటె జన్మించారు. ఆ రోజే ఆస్వేయుజ కృష్ణ త్రయోదశి, ఎంత చదువు చదివినా ఎన్ని తెలివి తేటలు ఉన్నా, శ్రీమహాలక్ష్మి అనుగ్రహం లేకపోతే జీవితం శూన్యం. శ్రీ మహాలక్ష్మి ధనానికి ప్రతి రూపం, అందుకే ఆమె జన్మదినమైన ఆస్వేయుజ కృష్ణ త్రయోదశిని ధన త్రయోదశి అంటారు. ఈ రోజున సంపద దేవత అయిన లక్ష్మీదేవితో పాటు కుబేరుడిని కూడా పూజిస్తారు. ధన త్రయోదశి రోజు పవిత్ర మైన రోజుగా భావిస్తారు. అయితే లక్ష్మీ పూజ అమావాస్య రోజున , మరియు ధన త్రయోదశి రోజు, ఈ రెండు రోజుల్లోనూ మరి ముఖ్యమైనదిగా భావిస్తారు. ఈరోజు నరకాసురుని చెర నుండి మహాలక్ష్మిని విడుదల చేసి ఆమెను సిరి సంపదల దేవతగా మహావిష్ణువు ఐశ్వర్యానికి పట్టాభిషేకం చేసింది ఈ రోజే అని చెబుతారు. అలాగే వామనుడు త్రివిక్రమ అవతారాన్ని ధరించి బలిచక్రవర్తిని మూడడుగుల నేలను దానంగా స్వీకరించాడు. భూలోక మొత్తాన్ని ఒక పాదంతో ధన త్రయోదశినాడు ఆక్రమించాడు అంటారు. ధన త్రయోదశి నాడు ప్రదోష కాలంలో అంటే సూర్యాస్తమయం నుంచి దాదాపు రెండున్నర గంటల సేపు లక్ష్మీదేవి పూజ చేస్తారు. ప్రదోషకాలంలో లక్ష్మి పూజచేస్తే అమ్మ మన ఇంటికి వచ్చి స్థిరంగా ఉంటుందని పెద్దల నమ్మకం.పురాణ గాధలు అనేకం ఉన్నప్పటికీ,సిరులను చేకూర్చే లక్ష్మీదేవిని ధన త్రయోదశి నాడు పూజించడం ఆనవాయితీగా మారింది. కనుక 18వ తారీకు, శనివారం వచ్చే ధనత్రయోదశి నాడు అమ్మవారిని శ్రద్ధ భక్తులతో పూజించి అందరికి ఆయురారోగ్యాలని ప్రసాదించమని అదే అన్నింటికంటే పెద్ద సిరి, సంపద అని అమ్మవారిని వేడుకుంటూ..

- పాలపర్తి సంధ్యారాణి

# శాంతి భద్రతలకు వీళ్లే కాపలా !

ఒకరేమో ఐఎఫ్ఎస్ సాధించిన ప్రయత్నం ఆపలేదు! మరొకరేమో జీఎస్టీ కమిషనర్‌గా ఎంపికైనా సరిపెట్టు కోలేదు! ఇంకొకరు ఐఐటీలో ఉంటూ సి రిపెట్టారు. ఫలితం... ముగ్గురూ శాంతిభద్రతలను పరిరక్షి ంచే ఐపీఎస్‌కు హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ ప్రాథమిక శిక్షణ పాసింగ్ అవుట్ పరేడ్‌కు సిద్ధమైంది. వారి గూర్చి తెలుసుకుందాం.

**అయిదో ప్రయత్నంలో.. ఎస్. అశ్విని**



మాది తమిళనాడులోని కన్యాకుమారి. నాన్న ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేసేవారు. మేం ఇద్దరం అమ్మాయిలమే అయినా చదువు విషయంలో ప్రోత్స హించారు. చిన్నప్పటి నుంచే సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్నా. సమాజ సేవకు ఇది ఉత్తమ మార్గమనేదే నా ఆలోచన. చెన్నైలో యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో బీఈ చేశాను. సివిల్స్‌కు సన్నద్ధమవుతూనే, గ్రూప్స్ కోసం ప్రయత్నించాను. మొదట స్టేట్ జీఎస్టీ డిపార్ట్‌మెంట్‌లో లా కమిషనర్‌గా ఉద్యోగం దక్కింది. అందులో పనిచేస్తూనే సివిల్స్ సన్నద్ధత కొనసాగుతుంది. ఒక ప్రయత్నంలో యూపీఎస్సీలో 449వ ర్యాంకు సాధించా. సొంత రాష్ట్రం తమిళనాడు కేడర్ పనిచేయబోతున్నా. అమ్మాయిలు పోలీస్‌లో రాణించలేరనే వాదనకు నేను పూర్తి వ్యతిరేకం. మా బ్యాచ్‌లో 62 మంది అమ్మాయిలు ఐపీఎస్‌లుగా ఎంపికయ్యారు. మేమంతా శిక్షణలో ఎంతో ఉత్సాహంగా ఉండేవాళ్లం. ఇప్పుడున్న పరిస్థితుల్లో సామర్థ్యాల ఆధారంగా ఎవరైనా రాణించగలుగు తారనేది నా నమ్మకం.



**ఐఎస్‌తో ఆగకుండా... కీర్తియాదవ్**

నాన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. మాది హరియాణా, ప్రాథమిక విద్యాభ్యాసం హరియాణాతోపాటు గుజరాత్‌లో సాగింది. డిగ్రీ కోల్‌కతాలోని సెయింట్ జేవియర్స్‌లో పూర్తిచేశాను. తర్వాత సివిల్స్ సన్నద్ధతపై దృష్టి సారించా. పత్రికా పఠనం నాకెన్నో మెలకువలు నేర్పింది. తొలి ప్రయత్నంలో ప్రిలిమ్స్‌లోనే ఆగిపోయా. రెండో ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకూ వెళ్లా. మూడో ప్రయత్నంలో ఆందోళనకు అయినా, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) పరీక్ష కూడా రాసి అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపిక కావడంతో కొంత స్థిమితపడ్డాడు. అంతటితో సరిపెట్టుకో లేదు. మళ్లీ ప్రయత్నించి... ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికయ్యా. అక్కడ శిక్షణ పొందుతూనే మళ్లీ సివిల్ రాశా. నాలుగో ప్రయత్నంలో 510వ ర్యాంకు సాధించి అగ్ముట్ (అరుణాచల ప్రదేశ్, గోవా, మిజోరాం కేంద్రపాలిత ప్రాంతాలు) కేడర్‌కు ఎంపికయ్యా. అకాడమీలో ప్రాథమిక శిక్షణ అనంతరం స్వార్డ్ ఆఫ్ ఆన్నర్ ఫర్ ది బెస్ట్ ఔట్‌డోర్ ప్రొబేషనర్, డైరెక్టర్ ఎస్‌విపి ఎన్పీఏ ట్రోఫీ ఫర్ బెస్ట్ లేడీ ప్రొబేషనర్ ఇన్ ఔట్‌డోర్ ట్రైనింగ్ గా ఎంపిక కావడం ఆనందాన్నిచ్చింది. ఈసారి ఎక్కువ మంది మహిళలు ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశిస్తున్నా.

**అమ్మ ప్రోత్సాహమే స్ఫూర్తి .. జయశర్మ**



మాది హరియాణా, హిస్సార్‌లో విద్యాభ్యాసం పూర్తిచేశా. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ మ్యాథ్స్, ఐఐటీఢిల్లీ నుంచి ఎమ్మెస్సీ పూర్తి చేశాక సివిల్స్‌పై దృష్టి సారించా. నా వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడంలో ఈ విద్యాసంస్థల పాత్ర మరువలేనిది. చిన్నప్పటినుంచే సివిల్స్ సాధించాలంటే తపన ఉండేది. ఈ ప్రయాణంలో తల్లిదండ్రుల సహకార మెంతో. నాన్న ప్రమోద్‌కుమార్ శర్మ ఫుడ్ సప్లై కంట్రోలర్, అమ్మ గృహిణి ముఖ్యంగా ఆశావహదృక్పథంతో ఉండే అమ్మ ప్రోత్సాహమే నాకు స్ఫూర్తి. నమ్మకం సన్నగిల్లిన ప్రతిసారీ అండగా నిలిచింది. నాలుగో ప్రయత్నంలో 248వ ర్యాంకు సాధించి, ఐపీఎస్‌కు ఎంపి కయ్యా. పోలీస్ అకాడమీలో శిక్షణతో నేనెంతో నేర్చుకున్నా. మానసికంగా దృఢంగా ఉండాలంటే శారీరక సామర్థ్యం అవసరమే. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకోవడం నేర్చుకున్నా. ఈ విషయంలో అకాడమీలో శారీరక శిక్షణ నాకు ఎంతగానో ఉపకరించింది. పోలీస్ కార్యకలాపాల్లో క్షేత్రస్థాయిలో ఎలా మెలగాలో సమగ్రమైన అవగాహన ఏర్పడింది. మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తా. □

# అందమైన కోట్ క్రాప్ టాప్ !

ఫ్యాషన్ ఫ్యాషన్



ఈ తరం అమ్మాయిలు.. ఫ్యాషన్‌కి ఐకాన్‌లు, పండగైనా, పెళ్లైనా, పెళ్లైనా స్టైల్ స్టేట్‌మెంట్ కనిపించాలని కోరుకుంటున్నారు. వారికి మెప్పించేందుకు డిజైనర్లూ ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. అలా ఈ దీపావళి పండక్కి వారిని మెప్పిస్తోన్న ట్రెండ్ ఏంటో తెలుసా? క్రాప్‌టాప్.. దానికి జతగా లాంగ్ కోట్. అవునండీ! లంగా ఓణీకి ప్రత్యామ్నాయంగా.. ఇటు సంప్రదాయాన్నీ, అటు ఆధునిక శైలినీ కలగలిపిన చేసిన డ్రెస్ ఇది. డైమండ్ సిల్క్, రాసిల్క్, జార్జెట్, టిష్యూ.. వంటి జాలువారే వస్త్రాలతో శుభకార్యాల్లో తళుక్కుమనేలా తీర్చిదిద్దన ఈ యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. చీర, హాఫ్‌శారీ కట్టుకోవడానికి ఇబ్బంది పడేవారికి ఇవీ మరీ నచ్చేస్తున్నాయి. అందుకే, సందర్భానికో రకం అన్నట్లుగా.. కట్‌వర్క్, జర్దోసీ, ప్రింట్లూ, పెయింట్లు.. వంటి హంగులెన్నో చేరి అదరహో అనిపిస్తున్నాయి. మన అభిరుచిని బట్టి ప్రత్యేకంగా కుట్టించుకోవచ్చు. లేదంటే రెడీమేడ్‌గానూ కొనుక్కోవచ్చు. కట్టుకంటే క్లాసీ లుక్‌తో మెరిసిపోవడం ఖాయం.

# బరువు ఎన్నిసార్లు చూసుకోవాలి?



బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉండేవాళ్లు..మంచి ఫలితం రావాలంటే, ఎంత తరచు గా బరువుని గమనించు కోవాలనే అంశంపైన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా ఉమ్మడిగా ఓ అధ్యయనం చేశాయి. అధిక బరువు లేదా ఊబకాయం సమస్యతో బాధ పడుతున్న 74 మందిపైన ఈ అంశాన్ని పరిశీలించారు. ఒక వెయిట్‌లాస్ ప్లాన్‌ను మూడు నెలలపాటు పాటించిన సమయంలో, ఆపైన తొమ్మిది నెలలపాటు ఆ బరువుని కొనసాగించే ప్రయత్నంలో ఉన్నప్పుడు వీరిని పర్యవేక్షించారు. ఆహార నియమాల్ని పాటిస్తూ, వ్యాయామాల్ని చేస్తూ.. వారంలో మూడు రోజులైనా కచ్చితంగా బరువు చూసుకునేవాళ్లు పెరగకుండా ఉన్నారట. వారంలో అయిదే రోజులు చూసుకున్నవాళ్లు కాస్త బరువు తగ్గారట. వారంలో ఒకట్రెండు రోజులే చూసుకున్నవాళ్లు మాత్రం తిరిగి బరువు పెరిగారట. □

# కరివేపాకు ప్రయోజనం -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**కంటి సమస్యలు :** కరివేపాకులోని అధిక విటమిన్ 'ఎ' కెరోటినాయిడ్స్ వల్ల కంటి కింది నల్లని వలయాలు, కంటిచూపుకి దృష్టి లోపాలు రాకుండా, కంటినరాల బలహీనతను తగ్గించే అంధత్వం చేస్తుంది. ఇది కార్నియా రాకుండా రెటీనా ఆరోగ్యానికి చాలా మంచిది. కరివేపకుని రెగ్యులర్‌గా వాడేవాళ్లకి కంటి అద్దాలు వాడనవసరం లేదంటే అతిశయోక్తి లేదు. ఇది కంటి ఆరోగ్యానికి, కాంతికి చాలా ముఖ్యమైన ఆకు ఇది కంప్యూటర్, సెల్ ఎక్కువగా చూడడం వల్ల వచ్చే రేచీకటి, కంటి ఒత్తిడి (ఐ స్ట్రెయిన్)ని తగ్గిస్తుంది. కేటరాక్ట్‌ని దంచేరనీయదు.

**కిడ్నీ ఆరోగ్యానికి :** కరివేపాకులోని ఆంటీఆక్సిడెంట్స్ యూరిన్, బ్లాడర్ సమస్యల్ని నివారిస్తుంది. కిడ్నీ ప్రక్షాళనకు, మూత్రపిండ సమస్యల కిడ్నీస్టోన్స్ నివారణకు కరివేపాకు చాలా మంచిది. **శ్వాసకోశ వ్యాధులకి:** జలుబు, దగ్గు, ఉబ్బసం, న్యూమోనియా, ఫ్లూ వైరల్ జ్వరాల్ని తగ్గిస్తుంది.

**డయాబెటిస్:** ఇది పాంక్రియాజ్‌ని స్టిములేట్‌చేసి బీటా కణాల్ని ప్రేరేపించి ఇన్సులిన్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. కరివేపాకులోని ఫైబర్ వల్ల కార్బోహైడ్రేట్స్ గ్లూకోజ్‌గా విచ్ఛిన్నం కావడాన్ని తగ్గించడం వల్ల హైపోగ్లైసీమియా ఏర్పడుతుంది.

**ఎముకలు :** కరివేపాకులోని అధిక కాల్షియం వల్ల, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వల్ల ఆంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలవల్ల కీళ్ళ నొప్పులు ఆస్టియోఫోరోసిస్ వ్యాధిని, ఎముకల బలహీనతని తగ్గిస్తుంది. ఎముకల్ని ధృఢంగా ఉంచుతుంది. పంటి చిగుళ్ళ వ్యాధులు, దంతసమస్యలు, పిప్ప పండ్లని నివారిస్తుంది. **ఇన్ఫెక్షన్స్:** ఇది సాల్మోనెల్లా టైఫీ, ఈ కోలై కాండిడా వంటి ఇన్ఫెక్షన్‌ని తగ్గిస్తాయి. కరివేపాకులో ఆంటిబాక్టీరియల్, ఆంటిఫంగల్ గుణాల వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్స్‌ని తగ్గిస్తుంది. **రక్తహీనత:** కరివేపాకులోని ఐరన్, ఫోలిక్ ఆసిడ్ వల్ల రక్తహీనత దరిచేరనీయదు. రక్త ప్రసరణని మెరుగుపరుస్తుంది. ఇది రక్త శుద్ధికి మంచిది, నీరసం అలసటని తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** కరివేపాకులోని తక్కువ సోడియం, ఎక్కువ పొటాసియం వల్ల గుండెకి మంచిది. హై బిపిని తగ్గిస్తుంది. అథిరోస్లీరోసిస్, గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు వ్యాధుల్ని రానీయకుండా గుండె ఆరోగ్యానికి మంచిది. అంతేగాకుండా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డిఎల్)ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ని పెంచే మంచి మూలిక అని చెప్పవచ్చు. అంతేగాకుండా శరీరంలో ఫ్రీరాడికల్స్‌ని తగ్గించి, శరీరంలోని అధిక క్రొవ్వుని తగ్గించడం వల్ల స్థూలకాయం తగ్గుతుంది. **మానసిక ప్రశాంతతని ..** కల్గించడంలో కరివేపాకు దివ్య ఔషధం లాంటిదని చెప్పవచ్చు. మెదడుకి కాల్షియం, రక్తసరఫరా జరిగి హాయిగా ఉంటుంది. డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, నిరాశ, క్రుంగుపాటు, స్ట్రెస్‌కి మంచిది. ఆల్జీమర్స్ డిసీజ్, డిమెన్షియా, మతిమరుపు రాకుండా చేసి జ్ఞాపకశక్తిని పెంచుతుంది. అంతేగాకుండా నరాల బలహీనత వున్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులకి నరాల్ని గట్టి పరుస్తుంది. **లివర్:** ఇది లివర్‌కి బలాన్నిచ్చే శక్తి ప్రదాయిని అని చెప్పవచ్చు. కరివేపాకులోని విటమిన్ ఎ,సి, ఆంటి ఆక్సిడేటివ్స్ వల్ల లివర్ ఆరోగ్యానికి మంచిది. విషవాయువుల దోషాల్ని, క్రిమికీటకాల ఎఫెక్ట్‌ని తగ్గిస్తుంది. అంతేగాకుండా విష పదార్థాల్ని, వాటి ఎఫెక్ట్స్‌ని నివారించడానికి సూక్ష్మక్రిమి నివారణిగా, పాముకాటుకి విరుగుడుగా, సిగరెట్స్, మందులు ఎక్కుగా వాడేవారిలో కీటాక్సి ఫైడ్‌గా, కీమోథెరపీ, రేడియోథెరపీ ప్రభావాల్ని తగ్గించి, క్రోమ్‌జోమ్ నష్టాల్ని తగ్గించి, వంశపారంపర్య వ్యాధుల్ని రాకుండా ఎముక మజ్జని రక్షిస్తుంది. **కేన్సర్ నివారణి:** బ్లడ్ కేన్సర్, ప్రొస్టేట్, కోలోరెక్టల్‌కేన్సర్ నివారణకు పనిచేస్తుంది. ప్రేగులకి, కడుపుకి, లివర్‌కి బలాన్ని చేకూరుస్తుంది. రొమ్ము కేన్సర్, పెద్దప్రేగు కేన్సర్, గర్భాశయ కేన్సర్స్ నుండి కూడా కరివేపాకులోని ఆంటి కార్సినోజెనిక్ గుణాలతో శరీరాన్ని రక్షిస్తుంది. అలాగే కణాల ఆక్సీకరణ వల్ల వచ్చే వ్యాధుల్ని తగ్గిస్తుంది. □

పండగనగానే కొంచెం ప్రత్యేకంగా కనిపించడం సహజం. రోజూ కంటే మరింత అందంగా మెరిసి పోవాలనుకుంటాం. అందులోనూ దసరా అంటే పూజ, ఫ్రెండ్స్, బంధువులతో ఒక్కటే హడావిడి. మరి, ఈ పండగ వేళ ప్రత్యేకంగా కనిపించడానికి నిపుణులు సూచించే కొన్ని చిట్కాలు.. మీ కోసం!

# పండగవేళ ప్రత్యేకంగా..

ముచ్చటైన మోము కోసం.. అందం విషయంలో తొలి ప్రాధాన్యత ముఖానిదే! ఈ కోరికనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి!



✦ చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి, మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. సహజసిద్ధంగా కనిపించే అవకాశం నిపుణులు.

✦ ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా కనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్ వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకేసారి రెండు పనులు పూర్తవుతాయి.

✦ సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకూడదంటున్నారు నిపుణులు. ✦ పెదాలను చక్కెరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ✦ హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి.

✦ మెనిక్యూర్‌చ పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతకి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి. □

# పూజ వస్తువులు తళతళ



పండగల సమయం... ఇంట్లోని వెండి వస్తువులన్నీ పూజగదిలోనే కనిపిస్తుంటాయి. వీటిని శుభ్రం చేసుకోక పోయినా, సరిగా భద్రపరచక పోయినా నల్లగా మారిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి. వెండి సామగ్రిని శుభ్రం చేయడానికి కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లు వాడొద్దు. బదులుగా కుంకుడుకాయ రసంలో కాస్త చింతపండు కలిపి తోమితే కొత్తవాటిల తళతళలాడతాయి. వేడి నీళ్లలో 3 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా, కాస్త వినెగర్ కలిపి అందులో వెండి పూజ వస్తువులు వేసి పది నిమిషాలు ఉంచండి. ఆపై సాఫ్ట్ బ్రష్తో రుద్ది కడిగితే సరి. ఒక గిన్నెలో అల్యూమి నియం ఫాయిల్ వేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి నీళ్లు మరగనివ్వాలి. ఆపై వెండి వస్తువుల్ని అందులో ముంచి తీయాలి. మరోసారి కొబ్బరి పీచుతో మృదువుగా రుద్దితే మెరుస్తాయి. శుభ్రం చేసిన వెండి వస్తువులను గాలికి వదిలేయొద్దు. వాటిని తడి లేకుండా తుడిచి మస్లిన్ లేదా కాటన్ వస్త్రంలో చుట్టి భద్రపరిస్తే సరి. ఎప్పుడు కావాలంటే అప్పుడు కొత్తవాటిలా వాడుకోవచ్చు. □

# ఇవి తింటే కంటికి మంచిది !


ఒకప్పుడు వయసు పైబడినవారికి చూపు మందగించేది. ఇప్పుడలా కాదు. పిల్లలకి కూడా కళ్లజోడు వచ్చేస్తోంది. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే. ఆ సమస్యకు కొంతవరకూ చెక్ పెట్టొచ్చు. ఎ,సి, ఇ-విటమిన్లు, ఒమేగా-3 అధికంగా ఉన్న పదార్థాలు తరచుగా తింటుంటే కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. ఏయే పదార్థాల్లో ఈ విటమిన్లు లభిస్తాయంటే..

**ఎ-విటమిన్:** కోడిగుడ్డు,క్యారెట్, గుమ్మడికాయ, లివర్,పాలు.. మొదలైనవాటిల్లోఎ-విటమిన్ విస్తారంగా ఉంటుంది. సి-విటమిన్: క్యాబేజీ, క్యాలీఫ్లవర్, నిమ్మకాయలు, నారింజపండ్లలో సి-విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇ-విటమిన్: బాదంపప్పు, పొద్దుతిరుగుడు గింజలు, బఠాణీలలో ఇ-విటమిన్ అధికంగా ఉంటుంది.

**ఒమేగా-3:** చేపల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. □



# క్రికెట్‌లో మరో కొత్త ఫార్మాట్




ఆట

## ఇక టెస్ట్-ట్వంటీ

### రెండు సార్లు బ్యాటింగ్, బౌలింగ్

### భారత్‌లో తొలి ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్‌లు అధికారికంగా అభిమానులను అలరిస్తుంటే, హండ్రెడ్ బాల్, టీ10, బ్యాక్‌యార్డ్/ స్ట్రీట్ క్రికెట్, డబుల్ వికెట్ ఫార్మాట్‌లు అనధికారికంగా చలామణి అవుతున్నాయి. తాజాగా మరో క్రికెట్ ఫార్మాట్ సిద్ధమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు మరింత ఆదరణ పెంచే యోచనలో భాగంగా ఈ సరికొత్త ఫార్మాట్‌ను రూపొందించారు. టెస్ట్ మ్యాచ్‌ను టి20 తరహాలో ఆడిస్తేఎలా అనేఆలోచనలో నుంచి పుట్టిందే ఈ సరికొత్త ఫార్మాట్. సాధారణంగా రెడ్ బాల్ క్రికెట్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లను ఐదో రోజుల పాటు ఆడుతారు. అయితే ఈ సరికొత్త ఫార్మాట్‌లో 80 ఓవర్లను నాలుగు ఇన్నింగ్స్‌లుగా విభజించి టి20 ఫార్మాట్ తరహాలో ఆడించనున్నారు. ఇరు జట్లు రెండు సార్లు బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్‌కు టెస్ట్ ట్వంటీ అని నామకరణం చేశారు. ఈ నయా ఫార్మాట్‌ను ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్, భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్‌తో పాటు, దిగ్గజ క్రికెటర్ సర్ క్లైవ్ లాయిడ్ ఆవిష్కరించారు. ఈ ఫార్మాట్ సరికొత్తగా ఉంటుందని, ఈ ఛాంపియన్‌షిప్ తొలి రెండు ఎడిషన్స్ భారత్‌లోనే జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. తొలి ఎడిషన్ జనవరి 2026లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

కాగా క్రికెట్‌ను మతంలా భావించే భారత్‌లోనే ఈ సరికొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టడం సరైందిగా తాము భావించామని ఈ ఛాంపియన్‌షిప్ నిర్వాహకుడు గౌరవ్ బహీర్వాణి తెలిపారు. ఈ ఫార్మాట్‌ను సక్సెస్ చేసిన తర్వాత విదేశాలకు విస్తరిస్తామని చెప్పారు. క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతోనే ఈ ఫార్మాట్‌ను రూపొందించామని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఫార్మాట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు బాగుందంటుంటే, మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. ఇది టెస్ట్ క్రికెట్‌ను చంపడమే నని, ఈ ఫార్మాట్‌రాకతో టెస్ట్ క్రికెట్ పూర్తి చచ్చిపోతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఫార్మాట్‌కు సగం రెడ్, సగం వైట్ బాల్ ఉపయోగిస్తారా? అని సెటైర్లు పేల్చుతున్నారు. అయితే ఈ ఫార్మాట్‌కు ఐసిసి, క్రికెట్ దేశాల బోర్డుల ఆమోదం కానీ లేదు. సక్సెస్ అయితే భవిష్యత్తులో ఈ ఫార్మాట్‌కు ఐసిసి గ్రీన్ సిగ్నల్ ఇవ్వచ్చు.



# జోహోర్ కప్ ఫైనల్‌కు భారత్

## మలేసియాపై 1-2 తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025లో మలేషియాపై విజయంతో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. జోహోర్ బహ్రులో శుక్రవారం జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు ఆతిథ్య మలేషియాతో తలపడింది. ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్‌లో, రెండవ క్వార్టర్‌లో గుర్జోత్ సింగ్ గోల్స్‌తో, ఆ తర్వాత రోషన్ కుజుర్ చివరిలో గెలిచిన గోల్స్‌తో భారత్ మలేషియాను 2-1తో ఓడించింది. దీనితో భారతదేశం 5 ఆటలలో 10 పాయింట్లతో పూల్ దశను ముగించింది. ఫలితంగా సెప్టెంబర్ 18న ఆస్ట్రేలియాతో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు భారత్ జట్టు అర్హత సాధించింది. భారత్ అర్ధభాగంలో తొమ్మిది పెనాల్టీ కార్నర్‌లను పొందింది, కానీ ఒకదాన్ని మాత్రమే గోల్‌గా మార్చగలిగింది. రెండో క్వార్టర్‌ను దూకుడుగా ప్రారంభించిన భారత్ వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. కానీ మొదట మలేషియా గోల్ కీపర్, ఆ తర్వాత అరైజీత్ హుండాల్ డిఫ్లెక్షన్ షాట్‌ను క్రాస్ బార్ తిరస్కరించారు. 22వ నిముషంలో గుర్జోత్ పెనాల్టీ కార్నర్ సేవ్ నుండి రీబౌండ్ ద్వారా భారత స్కోరింగ్‌ను ప్రారంభించి గోల్ చేయడంతో భారత్ 1-0 తో ఆధిక్యం సంపాదించింది. భారత డిఫెండర్లు తమ సర్కిల్‌ను క్లియర్ చేయలేకపోవడంతో మలేషియా వింగర్‌కు ప్రయోజనం చేకూర్చింది. 43వ నిముషంలో అతను అద్భుతమైన బేస్‌లైన్ పరుగుతో ఆపై గోల్ చేయడంతో 1-1తో స్కోరు సమం అయింది. 48వ నిముషంలో రోసన్ కుజుర్ గోల్ తో భారత్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

### 2008 తర్వాత పతకం సాధించిన

# తొలి అమ్మాయి తన్వి



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో తన్వి శర్మ సంచలనం సృష్టించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన సాకి మట్సు మోటోను ఓడించి, 2008 తర్వాత ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ పతకం గెలుచుకున్న తొలి భారతీయ అమ్మాయిగా పదహారేళ్ల తన్వి శర్మ నిలిచింది. 46 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో మొదటి సీడ్ అయిన తన్వి 13-15, 15-9, 15-10 తేడాతో జపనీస్ క్రీడాకారిణిని ఓడించింది. ఇప్పుడు కాంస్య పతకం ఖాయమైన తన్వి, గౌహతిలో జరుగుతున్న 2025 ఎడిషన్‌లో భారతదేశం యొక్క మొదటి పతకాన్ని కూడా నిర్ధారించింది. 2008లో పూణేలో జరిగిన ఎడిషన్‌లో సైనా నెహ్వాల్ స్వర్ణం సాధించిన తర్వాత ఇది భారతదేశానికి తొలి సింగిల్స్ పతకం కావడం విశేషం. కాగా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ పతకం గెలుచుకున్న భారతీయ అమ్మాయిల జాబితాలో అపర్ణ పోపట్ (వెండి, 1996, సిల్క్‌బోర్గ్), సైనా నెహ్వాల్ (రజతం, 2006, ఇంచియాన్), సైనా నెహ్వాల్ (స్వర్ణం, 2008, పూణే), తన్వీ శర్మ (కాంస్యం, 2025, గౌహతి).

## రంజీ ట్రోఫీలో కర్ణాటకపై

# సౌరాష్ట్ర ఆధిక్యం



**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ 2025-26లో సకారియా రియర్‌గార్డ్ వీరోచిత ప్రదర్శనతో కర్ణాటకపై సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఉంది. చేతన్ సకారియా, యువరాజ్‌సిన్హ్ దోడియా చివరి వికెట్‌కు 34 పరుగులు జోడించడంతో సౌరాష్ట్ర స్వల్ప ఆధిక్యంతో ముగిసింది. శుక్రవారం నిరంజన్ షా స్టేడియంలో జరిగిన గ్రూప్ బి రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో చివరి రోజు సౌరాష్ట్ర కర్ణాటకపై కీలకమైన నాలుగు పరుగుల తొలి ప్రారంభ ఆధిక్యాన్ని సంపాదించింది. సకారియా, యువరాజ్ సిన్హ్ దోడియా 14.3 ఓవర్లు ఉత్కంఠభరితంగా బ్యాటింగ్ చేశారు. కర్ణాటక బౌలర్లను ఈ జంట దృఢంగా ఎదుర్కొని క్రీజులో స్థిరంగా నిలబడ్డ మొదటి దశలో 36 పరుగులకు చేరుకుని జట్టు స్కోరును పెంచింది. అంతకుముందు, ఓవర్‌నైట్ బ్యాటర్లు అర్పిత్ వాసవాడ, ప్రేరక్ మన్కడ్ స్కోరును తగ్గించారు.

అయితే, శ్రేయస్ మన్కడ్ ముందుండి 66 పరుగుల ఐదవ వికెట్ భాగస్వామ్యాన్ని ముగించాడు. ఆ తర్వాత సమ్మర్ గజ్జర్ వాసవాడతో జత కలిసి స్కోరు బోర్డును ముందుకు తెచ్చాడు. కానీ శ్రేయస్ మళ్ళీ వాసవాడను అవుట్ చేసి 54 పరుగుల ఆరో వికెట్ భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశాడు. శ్రేయాస్ చేతిలో ధర్మేంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కట్ ఎడమచేతి వాటం స్పిన్నర్ శిఖర్ శెట్టి చేతిలో ఔటయ్యారు. దీనితో సౌరాష్ట్ర ఎనిమిది వికెట్లకు 318 పరుగులు చేయడంతో ఇంకా 54 పరుగులు వెనుకబడి ఉంది. దీనికి ప్రతిస్పందనగా, కర్ణాటక తన రెండవ ఆటలో ఒక వికెట్ నష్టానికి 89 పరుగులతో రోజును ముగించి ఆధిక్యాన్ని 85కి పెంచింది.

# జపాన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్ నుంచి ఒసాకా ఔట్



**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్‌లో టాప్ సీడ్ నవోమి ఒసాకా ఎడమ కాలు గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి వైదొలిగింది. జపాన్ ఓపెన్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన సుజాన్ లామెన్స్‌తో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన నవోమి ఒసాకా వైద్య నిమిత్తం విరామం కోరే ముందు నొప్పితో బాధప డింది. మొదటి రెండు సెట్లను లామెన్స్ తో విభజించిన తర్వాత, ఒసాకా మూడవ సెట్ లో 5-0 ఆధిక్యంలో నిలి చింది. కానీ లామెన్స్ 0-5 మరియు 30-15తో సర్వ్ చేస్తున్న ర్యాలీలో, ఒసాకా తన ఎడమ కాలులో స్పష్టమైన సమస్య ముందుకు వచ్చింది. లామెన్స్ బ్యాక్ హ్యాండ్ వైడ్ పంపినప్పటికీ, తదుపరి పాయింట్ తర్వాత మెడికల్ టైమ్ అవుట్ కోసం అభ్యర్థించడంతో ఆమె పాయింట్ గెలుచుకుంది. నాలుగుసార్లు మేజర్ విజేత అయిన ఒసాకా, పరిమితులతో కోర్టుకు తిరిగి వచ్చింది కానీ తన మూడవ మ్యాచ్ పాయింట్‌ను ముగించగలిగింది. మ్యాచ్ కు ముందు ఆమె వైదొలగడం వల్ల జాక్వెలిన్ క్రిస్టియన్ వాకోవర్ పై సెమీఫైనల్ కు చేరుకుందని వరల్డ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది. ఇక సెప్టెంబర్ చివరలో జరిగిన చైనా ఓపెన్‌లో ఒసాకా రెండో రౌండ్‌లోను, గత వారం వుహాన్ ఓపెన్‌లో కూడా రెండో రౌండ్‌లో ఓడిపోయింది. కాగా జపాన్ ఓపెన్‌లో శుక్రవారం జరిగిన మరో క్వార్టర్ ఫైనల్‌లో, 2021 యుఎస్ ఓపెన్ ఫైనలిస్ట్ లేలా ఫెర్నాండెజ్ 7-6 (2), 6-3 తేడాతో రెబెక్కా ప్రామ్‌కోవాను ఓడించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.